RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:158 THURSDAY,NOVEMBER 19,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :158 గురువారం, నవంబర్ 19, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



కేటీఆర్ సహాయంతోనే కోటి రూపాయల టర్నోవర్ స్థాయికి ఎదిగాను చంద్రకాంత్..

తాను ఎదగడమే కాదు.. తోటి వికలాంగులకు ఉపాధి కల్పించడం అభినందనీయమన్న కేటీఆర్

90 శాతం వైకల్యాన్ని సంకల్ప బలంతో జయించిన యువకుడి ప్రస్థానం ఎందరో యువతకు ఆదర్శమని ప్రశంస

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందిన ప్రోత్సాహంతో పారిశ్రామికవేత్తగా నిలదొక్కుకున్నానని చంద్రకాంత్ వెల్లడి.

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

తెలంగాణ భవన్‌లో ఆత్మీయ భేటీ, కలిసి భోజనం.. 'స్వయంకృషి ఫౌండేషన్' లోగో ఆవిష్కరణ శారీరక వైకల్యం లక్ష్యసాధనకు అడ్డంకి కాదని నిరూపిస్తూ, 90 శాతం అంగవైకల్యాన్ని అధిగమించి కోటి రూపాయల టర్నోవర్ స్థాయి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ప్రణవ్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత చంద్రకాంత్ సాగర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసల జల్లు కురిపించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను చంద్రకాంత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ - మిగతా2లో

సిద్దిపేట అభివృద్ధికి వరాల జల్లు.. రేవంత్ రెడ్డి చారిత్రాత్మక పర్యటన

రూ.544.11 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న ముఖ్యమంత్రి..



- పేద కుటుంబాలకు కొండంత అండగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ప్రారంభం
- విద్యా వికాసమే లక్ష్యంగా రూ.400 కోట్లతో రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపన.
- ప్రజాపాలనకు నిదర్శనంగా నిలుస్తున్న సీఎం నిర్ణయాలపై సర్వత్రా ప్రశంసల జల్లు

తెలంగాణ పత్రిక ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 19న సిద్దిపేట జిల్లాలో చారిత్రాత్మక పర్యటన చేపడుతున్నారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ పర్యటనలో సిద్దిపేట జిల్లా ప్రజలపై ముఖ్యమంత్రి వరాల జల్లు కురిపించనున్నారు. మొత్తం రూ.544.11 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు - మిగతా2లో

ఎమ్మెల్సీ సమరానికి సై.. 3.పార్టీల వ్యూహప్రతివ్యూహాలు

గెలుపే లక్ష్యంగా రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ..!

తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మకమైన రాజకీయ స్పెషల్ స్టోరీ

పట్టభద్రుల ఓట్ల నమోదు, అభ్యర్థుల ఎంపికపై ప్రధాన పార్టీల కసరత్తు

క్షేత్రస్థాయిలో వేడెక్కిన తెలంగాణ రాజకీయ వాతావరణం 2లో





సారంగం పనులను ఆపేయాలని కేంద్రానికి చెప్పినం మంత్రి ఉత్తమ్

- సారంగం పనులను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన నీటిపారుదల శాఖ మంత్రిలి
- రాష్ట్ర నీటి హక్కుల పరిరక్షణలో ఎలాంటి రాజీపడే ప్రసక్తే లేదన్న స్పష్టీకరణ
- తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే చర్యలను తీవ్రంగా అడ్డుకుంటామని వెల్లడి 2లో

ఓటర్లకు శుభవార్త ఓటు నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో బంపర్ అవకాశం.!



తెలంగాణ పత్రిక ప్రతినిధి డిసెంబర్ 22 వరకు ఎస్ఐఆర్ (SIR) గడువు పొడిగింపు.. ముసాయిదాలో పేరు లేని వారికి కీలక సూచన హైదరాబాద్: రాష్ట్రంలోని అర్హులైన ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి శుభవార్త అందించింది. ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును డిసెంబర్ 22 వరకు పొడిగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే పలుమార్లు పొడిగించిన ఈ గడువు ను, ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశంతో మరోసారి - మిగతా2లో

మునుగోడుకు నిధులు ఆపితే మరో కురుక్షేత్రమే..!

సొంత ప్రభుత్వానికే ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హెచ్చరిక కొడంగల్‌కు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

అభివృద్ధికి నిధులు ఆపితే మరో కురుక్షేత్రం సృష్టిస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నియోజకవర్గంలో బుధవారం జరిగిన పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, నిధుల కేటాయింపులో వివక్ష జరుగుతోందంటూ సొంత పార్టీ ప్రభుత్వం మిగతా12లో

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు రంగం సిద్ధం

ఈ నెల 23, 24, 25 తేదీల్లో భేటీ అయ్యే అవకాశం

డీలిమిటేషన్ మహిళా రిజర్వేషన్ బిల్లులపై కీలక నిర్ణయం..?

తెలంగాణ పత్రిక :విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ డీలిమిటేషన్ నియోజకవర్గాల పునర్విభజన మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించే యోచనలో ఉంది. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉందని సమాచారం. ఈ సమావేశాల్లోనే ఈ బిల్లులపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. -మిగతా12లో



వర్షాలు లేక ఎండిపోతున్న పత్తి పంట.. నష్టపరిహారం అందక ఆదిలాబాద్ రైతుల కన్నీరు..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆదిలాబాద్

కరవు మండలాలుగా ప్రకటించినా సాయం శూన్యం.. గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు ఆదిలాబాద్ జిల్లాలో రైతులు తీవ్రమైన పత్తి నష్టాలను ఎదుర్కొంటున్నారు. 2లో

రూ.30 లక్షలతో మొదలై 13 లక్షలకు డీల్..

చివరికి రూ.2 లక్షల లంచంతో ఏసీబీకి దొరికిపోయాడు



Press Note No. 177 Dated: 18.11.2026

SRI DHARAVATH VEERU, SARPANCH, MODHUGADDA THANDA, MAHABUBABAD DISTRICT, CAUGHT IN ACB TRAP.

On 18.11.2026, the Accused Officer (AO), Sri Dharavath Veeru, Sarpanch, Modhugadda Thanda Village, Seeriole Mandal, Mahabubabad District, was caught by the Warangal ACB Team at the complainant's office in Thimmam while accepting an amount of Rs.2,00,000/- as the first instalment towards the total demanded illegal gratification of Rs.13,00,000/-.

The AO initially demanded Rs.30,00,000/- and subsequently reduced the demand to Rs.13,00,000/- for showing official favour, i.e., ensuring that the quarry operations of M/s. Sharada Stones, M/s. Premier Granites and M/s. Tasi Granites were not disturbed and facilitating the smooth functioning of their granite business.

The tainted bribe amount of Rs.2,00,000/- was recovered during the trap proceedings. Thus, the AO abused his official position and performed his public duty improperly and dishonestly to obtain undue advantage.

The AO is being arrested and will be produced before the Hon'ble Special Court for SPE & ACB Cases, Warangal, for judicial remand. The case is under investigation. The details of the complainant are withheld for security reasons.

TOLL FREE NUMBER -1064 (TOLL FREE NUMBER):

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms WhatsApp (9440446106), Facebook (Telangana ACB), X(formerly twitter) (Telangana_ACB). The QR Code of ACB is displayed in all Government offices and prominent public to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-Corruption Bureau,
TG., Hyderabad.

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం అధికార పదవిని అడ్డుపెట్టుకుని అక్రమ సంపాదనకు తెరలేపిన ఓ సర్పంచ్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు చిక్కాడు. మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం మోదుగడ్డ తండా -మిగతా2లో

గ్రానైట్ క్వారీల నిర్వాహకుల నుంచి భారీగా లంచం డిమాండ్.. వరంగల్ ఏసీబీ వలలో మోదుగడ్డ తండా సర్పంచ్

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

కేటీఆర్ సహాయంతోనే కోటి రూపాయల టర్నోవర్ స్థాయికి ఎదిగాను చంద్రకాంత్..

తాను ఎదగడమే కాదు.. తోటి వికలాంగులకు ఉపాధి కల్పించడం అభినందనీయమన్న కేటీఆర్

తెలంగాణ భవన్‌లో ఆత్మీయ భేటీ, కలిసి భోజనం.. 'స్వయంకృషి ఫౌండేషన్' లోగో ఆవిష్కరణ

శారీరక వైకల్యం లక్ష్యసాధనకు అడ్డంకి కాదని నిరూపిస్తూ, 90 శాతం అంగవైకల్యాన్ని అధిగమించి కోటి రూపాయల టర్నోవర్ స్థాయి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ప్రణవ్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత చంద్రకాంత్ సాగర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసల జల్లు కురిపించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను చంద్రకాంత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనకు అందిన సహకారాన్ని చంద్రకాంత్ సాగర్ గుర్తుచేసుకున్నారు.

యువతకు ఆదర్శం.. తోటి దివ్యాంగులకు అండ:

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, వైకల్యాన్ని లెక్కచేయకుండా పట్టుదలతో పారిశ్రామికవేత్తగా ఎదిగిన చంద్రకాంత్ సాగర్ ఎందరో యువతకు ఆదర్శమని కొనియాడారు. "తాను ఎదగడమే కాకుండా తోటి వికలాంగులకు ఉపాధి కల్పిస్తూ, 'స్వయంకృషి ఫౌండేషన్' ద్వారా సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఎంతో అభినందనీయం" అని కేటీఆర్ ప్రశంసించారు. పారిశ్రామిక రంగంలో ఆయన మరిన్ని శిఖరాలను అధిరోహించాలని



ఆకాంక్షించారు.

సంకల్ప బలమే పెట్టుబడిగా..

సాధారణంగా 90 శాతం అంగవైకల్యం ఉన్న వ్యక్తులు దైనందిన జీవితంలోనే ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటారు. అలాంటి పరిస్థితుల్లో ఇతరులపై ఆధారపడకుండా, స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని చంద్రకాంత్ సాగర్ సంకల్పించారు. ఆ సమయంలో అప్పటి పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ అందించిన ప్రోత్సాహం తన జీవితాన్ని మలుపు తిప్పిందని ఆయన తెలిపారు.

"మీ మాటలే నాకు స్ఫూర్తి"

కేటీఆర్‌తో జరిగిన భేటీలో చంద్రకాంత్ సాగర్ తన అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. "ఉద్యోగం చేయడం కాదు, పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని నాడు మీరు చెప్పిన మాటలు, చేసిన సాయమే నాకు స్ఫూర్తి. మీరే నాకు బ్యాక్ బోన్‌గా నిలిచారు. 90 శాతం అంగవైకల్యంతో ఉన్న నేను నేడు కోటి రూపాయల టర్నోవర్ చేసే స్థాయికి ఎదిగానంటే అందుకు మీరు అందించిన సహకారమే కారణం" అని చంద్రకాంత్ సాగర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమల స్థాపనకు, ముఖ్యంగా దివ్యాంగ పారిశ్రామికవేత్తలకు అందిన తోడ్పాటు వల్లే ప్రణవ్ ఎంటర్‌ప్రైజెస్ నేడు విజయవంతంగా నడుస్తోందని ఆయన వివరించారు.

ఆత్మీయ విందు.. లోగో ఆవిష్కరణ

తెలంగాణ భవన్‌కు విచ్చేసిన చంద్రకాంత్ సాగర్‌ను కేటీఆర్ ఆత్మీయంగా ఆహ్వానించారు. ఆయన యోగక్షేమాలతో పాటు వ్యాపార విస్తరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంద్రకాంత్ సాగర్‌తో కలిసి కేటీఆర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల అభ్యున్నతి కోసం చంద్రకాంత్ సాగర్ స్థాపించిన 'స్వయంకృషి ఫౌండేషన్' లోగోను కేటీఆర్ ఆవిష్కరించి, ఫౌండేషన్ భవిష్యత్తు కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు

సిద్దిపేట అభివృద్ధికి వరాల జల్లు.. రేవంత్ రెడ్డి చారిత్రాత్మక పర్యటన

రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 19న సిద్దిపేట జిల్లాలో చారిత్రాత్మక పర్యటన చేపడుతున్నారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ పర్యటనలో సిద్దిపేట జిల్లా ప్రజలపై ముఖ్యమంత్రి వరాల జల్లు కురిపించనున్నారు. మొత్తం రూ. 5 44.11 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టనుండటంతో జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

పేదల జీవితాల్లో వెలుగులు నింపే 'ఇందిరమ్మ బీమా':

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే గొప్ప సంకల్పంతో రూపొందించిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని ముఖ్యమంత్రి ఈ సభ వేదికగా ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు రూ. 5 లక్షల వరకు జీవిత బీమా రక్షణ లభించనుంది. దీనితో పాటు ఆడబిడ్డలకు 'ఇందిరమ్మ చీరల' పంపిణీ కార్యక్రమాన్ని కూడా సీఎం ప్రారంభించనుండటంతో మహిళా లోకం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతోంది.

విద్య, మౌలిక వసతులకు పెద్దపీట:

భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రెండు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు' ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. మొత్తంగా రూ. 451.13 కోట్లతో నూతన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, రూ. 92.98 కోట్లతో పూర్తయిన వివిధ నిర్మాణాలను ఆయన ప్రారంభించనున్నారు. ఇందులో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, తహసీల్దార్ కార్యాలయ భవనాలు, విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలు ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలనే సీఎం రేవంత్ రెడ్డి దార్శనికతకు ఈ పర్యటన అద్దం పడుతోంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి పాలనా దక్షతపై మేధావులు, ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

వర్షాలు లేక ఎండిపోతున్న పత్తి పంట.. నష్టపరిహారం అందక ఆదిలాబాద్ రైతుల కన్నీరు

కరవు మండలాలుగా ప్రకటించినా సాయం శూన్యం.. గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు

ఆదిలాబాద్ జిల్లాలో రైతులు తీవ్రమైన పత్తి నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఆదిలాబాద్‌ను కరవు జిల్లాగా ప్రకటించినా, ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వట్లేదని రైతులు వాపోతున్నారు. ఎల్‌నినో అన్ని రంగాల్లో కంటే వ్యవసాయ రంగాన్ని అతలాకుతలం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రైతులంతా తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. అత్యధిక వర్షపాతంతో 'తెలంగాణ చిరపుంజి'గా ప్రసిద్ధి పొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఈ ఏడాది ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంది. తీవ్ర వర్షాభావంతో నష్టాల ఊబిలో కూరుకుపోయింది. కలిసిరాని కాలంతో కర్షకులు కష్టాలపాలయ్యారు.

తలకిందులైన పంట సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పత్తి పంట సాగుకు ప్రసిద్ధి పొందింది. ఈ ఏడాది 10.60 లక్షల ఎకరాల్లో పత్తి సాగైతే, సగటున ఎకరాకు ఎనిమిది క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. కానీ సకాలంలో వర్షాలు కురవక పంట సాగంతా తలకిందులైంది. జిల్లాలో సగటున 1100 మిల్లీమీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా, ఈ ఏడాది 35 శాతం లోటు నమోదైంది. ఫలితంగా ఎకరాకు నాలుగైదు క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందా? రాదా? అనేది సందిగ్ధంగా మారింది. ఎటు చూసినా కాత, పూతలేక, ఎండిపోతున్న పంటతో పొలాలు కరవుకు సజీవ సాక్ష్యంగా కనిపిస్తున్నాయి.

40 వేల ఎకరాల్లో పంట నష్టం

కిందటేడాది ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో కురిసిన భారీ వర్షాలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 40 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. బాధిత రైతులకు ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటామని ప్రకటించిన ప్రభుత్వ హామీ ఇప్పటికీ నెరవేరలేదు. తాజాగా ఈ ఏడాది వర్షాభావం కారణంగా ఉమ్మడి జిల్లాలోని 73 మండలాలకు గాను 45 మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించింది. కానీ ఇప్పటివరకు పరిహారం ప్రకటించకపోవడం రైతులను గందరగోళానికి గురిచేస్తోంది. ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది కానీ.. ఆదుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. నేను ఎకరానికి రూ. 40 వేలు ఖర్చు చేశాను. మొత్తం మూడున్నర ఎకరాలు వేశాను. దానికి దిగుబడి ఆరు క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. దానిని అమ్మాలా? వద్దా? అని ఆలోచిస్తున్నాను. మొత్తం నష్టపోయాను. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకుంటున్నాను. ప్రభుత్వం కరవు మండలాలుగా ప్రకటించింది. కానీ మాకు ఎలాంటి నష్టపరిహారం అందలేదు. రానురాను వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. ప్రతి మండలంలో కరవు ఏర్పడింది. చాలా ఘోరమైన పరిస్థితి ఉంది. అధికారులు దయచేసి రైతులను పట్టించుకోండి. ఆదిలాబాద్ జిల్లా పరిధిలోనే 26 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఎల్‌నినో కారణంగా ఆదిలాబాద్ జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం లేదు" – బాధిత రైతులు

సరైన గిట్టుబాటు ధర లేక..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వ్యాపారుల సిండికేట్ వ్యవహారం పత్తి రైతుల పాలిట శాపంగా మారుతోంది. ప్రభుత్వరంగ సంస్థ సీసీఐ వాణిజ్య కొనుగోళ్లకు ముందుకు రావడం లేదు. ఫలితంగా దిగుబడి లేక విలవిల్లాడుతున్న రైతులు, గిట్టుబాటు ధర కూడా లభించక మరింత నష్టపోవాల్సి వస్తోంది. ఈ కష్టాల నుంచి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వ సహాయం కోసం అర్థించాల్సి వస్తోంది.

ఓటర్లకు శుభవార్త ఓటు నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో బంపర్ అవకాశం

డిసెంబర్ 22 వరకు (SIR) గడువు పొడిగింపు..

ముసాయిదాలో పేరు లేని వారికి కీలక సూచన

హైదరాబాద్: రాష్ట్రంలోని అర్హులైన ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి శుభవార్త అందించింది. ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును డిసెంబర్ 22 వరకు పొడిగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే పలుమార్లు పొడిగించిన ఈ గడువును, ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశంతో మరోసారి పెంచినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.

ముఖ్య తేదీలు ఉ పొడిగింపు వివరాలు:

ఆగస్టు 17న ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేనివారు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు ఈసీ మరో అవకాశం కల్పించింది.

–ముసాయిదా జాబితా నుంచి ఓటు తొలగించబడిన వారికి ఈ నెల 30 వరకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, డిసెంబర్ 10 నాటికి వాటిని పరిష్కరించనున్నారు.

–ఆగస్టు 17 నుంచి కొనసాగుతున్న నోటీసుల ప్రక్రియ గడువును డిసెంబర్ 15 వరకు పొడిగించారు.

–మొత్తంగా నోటీసులు, అభ్యంతరాల స్వీకరణ, కొత్త దరఖాస్తుల పరిష్కారానికి డిసెంబర్ 22 వరకు తుది గడువుగా నిర్ణయించారు.

–తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఢిల్లీ, నాగాలాండ్, హర్యానా, జార్ఖండ్ రాష్ట్రాల్లోనూ ఎస్ఐఆర్ గడువును ఈసీ పొడిగించింది.

70 లక్షల ఓట్ల తొలగింపు.. 2.70 కోట్లతో జాబితా:

మరోవైపు రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే దాదాపు కొలిక్కి వచ్చింది. ఈ సవరణ ప్రక్రియలో సుమారు 70 లక్షల అనర్హుల ఓట్లు తగ్గి, దాదాపు 2.70 కోట్ల ఓట్లతో జాబితా సిద్ధమైంది. తొలగించిన ఓట్లలో ఎక్కువగా రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన వారే ఉన్నారని అధికారులు స్పష్టం చేశారు.

సీఈవో కీలక సూచన:

గతంలో ఎన్యుమరేషన్ ఫారం సమర్పించలేకపోయిన అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఈవో సుదర్శన్ రెడ్డి కోరారు. తుది జాబితా ప్రకటించిన తర్వాత కూడా ఏ కారణం చేతనైనా అర్హుల పేరు లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంటుందని సీఈవో కార్యాలయం భరోసా ఇచ్చింది. సందేహాలు, సహాయం కోసం స్థానిక బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)ని గానీ, 1950 టోల్‌ఫ్రీ నంబర్‌ను గానీ సంప్రదించాలని అధికారులు సూచించారు.

ఎమ్మెల్సీ సమరానికి సై.. 3.పార్టీల వ్యూహప్రతివ్యూహాలు గెలుపే లక్ష్యంగా రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ..!

రాష్ట్రంలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ హోరాహోరీగా వ్యూహాలు రచిస్తున్నాయి. ఓటరు నమోదు ప్రక్రియ ముగియడం, ముసాయిదా జాబితాల విడుదల సమీపిస్తుండటంతో మూడు పార్టీలు క్షేత్రస్థాయిలో కసరత్తును ముమ్మరం చేశాయి.

అధికార కాంగ్రెస్ పక్కా ప్రణాళిక:

అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో ముందంజలో నిలిచేందుకు వ్యూహాలు అమలు చేస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిరుద్యోగులు మరియు ఉద్యోగులకు చేస్తున్న మేలును పట్టభద్రులకు వివరించాలని మంత్రులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. దీనితో పాటు వామపక్షాలు, మిత్రపక్షాల మద్దతు కూడగట్టే దిశగానూ కాంగ్రెస్ నాయకత్వం ప్రయత్నాలు సాగిస్తోంది.

పట్టు నిలుపుకునేందుకు బీఆర్ఎస్ కసరత్తు:

గత ఎన్నికల్లో సాధించిన ఫలితాలను పునరావృతం చేయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పట్టుదలతో ఉంది. ప్రభుత్వ వైఫల్యాలు, ఉద్యోగ నోటిఫికేషన్లు, పట్టభద్రుల సమస్యలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని ప్రజల్లోకి వెళ్లేందుకు గులాబీ దళం సిద్ధమవుతోంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దింపేందుకు అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

సత్తా చాటేందుకు బీజేపీ దూకుడు:

రాష్ట్రంలో తమ బలాన్ని మరింత పెంచుకునేందుకు బీజేపీ సైతం ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మేధావులు, విద్యావంతులు, యువత ఓట్లను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తి చేసి, క్షేత్రస్థాయిలో ఓటర్లను నేరుగా కలుసుకునేలా కమల దళం వ్యూహరచన చేస్తోంది. మూడు ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరంగా మారాయి..

సొరంగం పనులను ఆపేయాలని కేంద్రానికి చెప్పినం మంత్రి ఉత్తమ్.

రాష్ట్రంలోని సాగు, తాగునీటి ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అక్రమ సొరంగం పనులను వెంటనే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరినట్లు ఆయన తెలిపారు.రాష్ట్రానికి సంబంధించిన సాగు, తాగునీటి ప్రాజెక్టులు మరియు సొరంగం పనుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను మంత్రి ఈ సందర్భంగా వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న పనులపై రాష్ట్రం తరఫున తన అభ్యంతరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని, పనులను పూర్తిగా ఆపేయాలని స్పష్టంగా చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని స్థాయిలలోనూ గట్టిగా ప్రయత్నాలు కొనసాగిస్తుందని మంత్రి స్పష్టం చేశారు..

రూ.30 లక్షలతో మొదలై 13 లక్షలకు డీల్.. చివరికి రూ.2 లక్షల లంచంతో ఏసీబీకి దొరికిపోయాడు

ఖమ్మం అధికార పదవిని అడ్డుపెట్టుకుని అక్రమ సంపాదనకు తెరలేపిన ఓ సర్పంచ్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు చిక్కాడు. మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం మోదుగడ్డ తండా సర్పంచ్ ధారావత్ వీరు, ఖమ్మంలోని ఫిర్యాదుదారుడి కార్యాలయంలో రూ.2 లక్షల లంచం తీసుకుంటుండగా వరంగల్ ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

అసలేం జరిగిందంటే?

ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. శారదా స్టోన్స్, ప్రీమియర్ గ్రానైట్స్, రాసి గ్రానైట్స్ సంస్థలు నిర్వహిస్తున్న క్వారీ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారికంగా సహకరించేందుకు సర్పంచ్ వీరు భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేశాడు. తొలుత రూ.30 లక్షలు ఇవ్వాలని పట్టుబట్టగా, చర్చల అనంతరం రూ.13 లక్షలకు బేరం కుదుర్చుకున్నాడు.

తొలి విడత తీసుకుంటూ దొరికిపోయాడు..

ఒప్పందం ప్రకారం మొదటి విడతగా రూ.2 లక్షలు తీసుకునేందుకు సర్పంచ్ ఖమ్మంలోని బాధితుడి కార్యాలయానికి వచ్చాడు. అప్పటికే పక్కా ప్రణాళికతో మాటువేసిన వరంగల్ ఏసీబీ బృందం దాడి చేసి, నగదుతో సహా అతడిని అదుపులోకి తీసుకుంది. లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న అధికారులు, సర్పంచ్‌పై కేసు నమోదు చేశారు. నిందితుడిని వరంగల్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. ఏసీబీ సూచన: ప్రభుత్వ ఉద్యోగులు లేదా ప్రజాప్రతినిధులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే భయపడకుండా 1064 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారింది

-దళారుల దోపిడీపై ఎమ్మెల్యే మౌనం ఎందుకు
-ప్రభుత్వం పై నమ్మకం లేకే రైతులు ప్రైవేట్ కు ధాన్యం అమ్మేసుకుంటున్నారు
-గత యాసంగి బోనస్ జాడలేదు
-ప్రైవేట్ మిల్లర్లకు సన్న ధాన్యం అమ్మేస్తున్న రైతన్నలు
-70% సన్నధాన్యం ప్రైవేటుకు అమ్మారంటే ఎమ్మెల్యేకు సిగ్గుపడాలి
-సాగుకు నీళ్లు ఇవ్వరు, కరెంట్ ఇవ్వరు మీరు గెలిచింది ఇందుకేనా
-కేసులు రైతుల మీద కాదు.. మీ మీదే పెట్టాలి?
-విజయ రమణారావు పై మండిపడ్డ బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చుడే తప్ప అమలు చేసేదేమీ లేదని ఆరుగాలం శ్రమించి అష్టకష్టాలు పడి పంటలు పండిస్తే రైతులకు సాగునీరు,కరెంటు, సన్నధాన్యానికి బోనస్ చెల్లించనందుకు ప్రభుత్వం మీద పెద్దపల్లి ఎమ్మెల్యే మీదనే కేసులు పెట్టాలని బిజెపి నేత గొట్టిముక్కల సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి లోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ విప్ విజయ రమణారావు, మంత్రి శ్రీధర్ బాబు పై అయన మండిపడ్డారు. పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా రైతులు 70% సన్నధాన్యాన్ని మిల్లర్లకు దళారులకు అమ్మేసుకున్నారంటే ప్రభుత్వానికి సిగ్గుండాలని అన్నారు. ప్రభుత్వ మీద నమ్మకం లేకపోవడం వల్లే రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మేసుకున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని గొప్పలు చెప్పిందని, ఇప్పుడు ఆ హామీ కూడా మరిచిపోయిందని సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాలో 200 రైస్ మిల్లులు ఉంటే ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు కేవలం 10 నుంచి 15 వరకు మాత్రమే అలాట్మెంట్ చేశారంటే జిల్లా మంత్రి,ఎమ్మెల్యేలు ఎంత నిద్రపోతున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ధాన్యం కొనుగోలు నిత్యం ఉండేదే కదా.. కనీసం ఒక సమీక్ష కూడా నిర్వహించలేరా అంటూ ఆయన ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపడం లేదని, రైస్ మిల్లులను కేటాయించడం లేదని, అడ్డగోలుగా సంచికి రెండు మూడు కిలోల దోపిడీ చేస్తున్నారని సురేష్ రెడ్డి మండిపడ్డారు. 300 కు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని భావిస్తే అందులో కేవలం 12 చోట్ల మాత్రమే కొనుగోలు ప్రారంభమవుతాయా అంటూ ఆయన అన్నారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు రైతుల ఓట్లతోనే గెలిచారు కదా అంటూ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మద్దతు ధరతో పాటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న బోనస్ను కూడా సకాలంలో ఎందుకు చెల్లించటం లేదని ఎమ్మెల్యే విజయరమణా రావును ప్రశ్నించారు. బోనస్ ను ఎందుకు పెండింగ్లో పెడుతున్నారని అన్నారు. వచ్చే వేసవి కాలానికి సాగునీరు ఇవ్వలేమని, కరెంటు ఇవ్వలేమని ఇప్పటికే చేతులెత్తేసారని, కనీసం ఈ పంట నైనా రైతులకు లాభం వచ్చేలా కొనుగోలు చేయాలని కోరారు. రైతుల బాగోగులు చూడాలని విజ్ఞప్తి చేశారు. మొన్నటి వరకు సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 3500 పైగా చెల్లించటానికి దళారులు, వ్యాపారులు ముందుకు వచ్చారని, తీరా కోతలు పెద్ద సంఖ్యలో పూర్తయ్యాక క్వింటాలు సన్నధాన్యాన్ని 2600కే పరిమితం చేస్తున్నారని రైతులను నిండా ముంచటమే ప్రభుత్వ లక్ష్యమా అంటూ ఆయన ప్రశ్నించారు. రైతులు దళారులకు 70% ధాన్యాన్ని అమ్ముకునారంటే ప్రభుత్వానికి కొనసాగే హక్కు కూడా లేదని అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం అమ్మితే డబ్బులు వస్తాయో రావో అన్న అనుమానంతోనే 100 రూపాయలు తక్కువైనా దళారులకే రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమణారావు దళారులకు మిల్లర్లకు వత్తాసు పలకకుండా మౌనం వీడి రైతుల పక్షాన నిలబడాలని కోరారు. ఈ.కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, కొల్లూరి సంతోష్ కుమార్, రెండ్ల వేణు,బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో పట్ల అప్రమత్తంగా ఉండాలి

-రైతులకు అవగాహన కల్పించిన అధికారులు



ఇల్లంతకుంట నవంబర్ 18 తెలంగాణ పత్రిక

ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బుధవారం వల్లంపట్ల రైతు వేదికలు ఏర్పాటు చేసిన గ్రామ సభలో రైతులకు ఎల్ నినో ప్రభావంపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా అధికారులుమాట్లాడుతూవర్షాలు తక్కువగా కురిసే పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని, వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. బోర్లు, బావుల్లో నీటి మట్టం పెంచేందుకు ఇంకుడు గుంతలు తవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాచకట్ల సురేష్, మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ, వ్యవసాయ అధికారి ప్రవీణ్. విద్యుత్, ఇరిగేషన్, , మిషన్ భగీరథ శాఖల అధికారులు, సర్పంచ్, ఉప సర్పంచ్, రైతులు పాల్గొన్నారు,

లబ్ధిదారులకు నూతన పెన్షన్ల పత్రాలు అందజేసిన సర్పంచ్ ఎదుల శేఖర్



సారంగాపూర్ నవంబరు 18 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామంలోని గ్రామ సర్పంచ్ ఎదుల శేఖర్ ఆధ్వర్యంలో నూతనంగా మంజూరు అయిన పెన్షన్లను లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసు నరేష్ కార్యదర్శి శారద వార్డు సభ్యులు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చలో సిద్దిపేట సభను విజయవంతం చేయాలి

-చలో సిద్దిపేట పోస్టర్ విడుదల
-దేశంలోనే తొలిసారిగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

కామారెడ్డి, నవంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఈ నెల 19వ తేదీన సిద్దిపేటలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి కామారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సభకు కామారెడ్డి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. నియోజకవర్గం నుంచి బయలుదేరే వాహనాల వివరాలు, పార్కింగ్ సౌకర్యాలు, ప్రజల తరలింపు తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. దేశంలోనే తొలిసారిగా ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడంతో పాటు, సభకు సంబంధించిన ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.



గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్పై అవగాహన సదస్సు



జగిత్యాల, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్లో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం భవిష్యత్తులో ఉన్నత చదువులు కెరీర్ ఎంపికలు తదితర అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం లక్ష్య నిర్దేశం ఉన్నత విద్యలో అవకాశాలు భవిష్యత్తులో మంచి కెరీర్ను ఎంచుకోవడానికి అవసరమైన మార్గదర్శకత్వంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇలాంటి సదస్సులను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కౌన్సిలర్లు జంబర్తి గంగలక్ష్మీ రాజ్ కుమార్ పంబాల సుజాత రేపల్లె హరికృష్ణ వ్యక్తిత్వ వికాస నిపుణులు సంఘనబట్ల దివాకర్ నాయకులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగళం

-పెద్దపల్లి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్
-హత్య కేసులో నిందితులకు అనుకూలంగా
-వ్యవహరించేందుకు రూ.2 లక్షలు డిమాండ్
-బాధితుడి ఫిర్యాదుతో వల పన్ని రెడ్హ్యాండెడ్గా పట్టుకున్న కరీంనగర్ ఏసీబీ అధికారులు

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 18:(తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారుల వలకు బ్లిక్ ప్రాసిక్యూటర్ చిక్కాడు.న్యాయాన్ని రక్షించి పేదలకున్యాయం చేయాల్సిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినీతి సొమ్ముకు ఆశపడ్డాడు. న్యాయదేవతకల్లుగప్పి శిక్ష పడాల్సిన నిందితుల నుంచే లంచం తీసుకున్నాడు. న్యాయస్థానంలో కేసు విచారణను నిందితులకు అనుకూలంగా మారుస్తానని నమ్మబలికాడు. ఈ క్రమంలో భారీ మొత్తంలో లంచం తీసుకుంటున్న ఓ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా చిక్కాడు.న్యాయం చేయాల్సిన బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, నిందితులకే వత్తాసు పలికేందుకు సిద్ధమైన ఓ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినీతి నిరోధక శాఖ వలకు చిక్కారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటుండగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ను కరీంనగర్ ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. రాష్ట్రంలో అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) అధికారులు మరోసారి పంజా విసిరారు

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం

2023లో ధర్మారం మండలం రచ్చపల్లిలో జరిగిన ఓ భూ వివాదం ఘర్షణకు దారితీసి,ఒకరి మృతికి కారణమైంది.ఈ ఘటనపై మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేశారు .ప్రస్తుతం ఈ కేసు కోర్టులో విచారణ దశలో ఉంది.ఈ విచారణలో నిందితులకు అనుకూలంగా వ్యవహరించి, వారికి లబ్ధి చేకూరుస్తానని పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్ బేరం కుదుర్చుకున్నారు. ఇందుకోసం రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది.



పక్క సమాచారం తో మెరుపు దాడి చేసిన ఏసీబీ

లంచం వ్యవహారంపై సమాచారం అందుకున్న కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ మహేందర్రెడ్డి నేతృత్వంలోని బృందం పక్కా ప్రణాళికతో వల పన్నింది.ఒప్పందంలో భాగంగా బుధవారం బాధితుల నుంచి రవీందర్ రూ.1.50 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడి చేసి రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు .నిందితుడి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. న్యాయవ్యవస్థకు సంబంధించిన అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడటం స్థానికంగా చర్చనీయాంశమైంది

విద్యార్థి ఉద్యమాల నుంచి యువజన నేతగా ఎదిగిన చాకలి మహేష్

-రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధిగా చాకలి మహేష్ నియామకం.
-నిరుద్యోగుల పక్షాన పోరాడుతానని స్పష్టీకరణ

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 18 తెలంగాణ పత్రిక.



భారతీయ జనతా యువమోర్చా రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా చాకలి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యార్థి దశ నుంచే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో చురుగ్గా పనిచేస్తూ విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడిన ఆయన సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది చాకలి మహేష్ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలతో ఎదిగారు. 2016లో కళాశాల అధ్యక్షుడిగా ఎన్నికై, అనంతరం శంషాబాద్ కేంద్రంగా విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఏబీవీపీలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తదుపరి శంషాబాద్ (రంగారెడ్డి) జిల్లా కన్వీనర్ గా సమర్థవంతంగా పనిచేశారు. ప్రస్తుతం యువతకు ఆదర్శంగా నిలుస్తూ, నిరుద్యోగుల పక్షాన గళమెత్తేందుకు రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధిగా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా చాకలి మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని యువతకు, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తానని తెలిపారు. నిరుద్యోగులకు తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో ఏర్పాటవుతున్న పరిశ్రమలు, కంపెనీలలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇస్తూ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలు అప్పగించిన బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు , తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

లక్ష్మీదేవిపల్లె లో చేయూత పత్రాలు అందజేసిన సర్పంచ్ మేకల శేఖర్



సారంగాపూర్ నవంబరు 18 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లె గ్రామంలోని గ్రామ సర్పంచ్ మేకల శేఖర్ ఆధ్వర్యంలో నూతనంగా మంజూరు అయిన పెన్షన్లను లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సర్వ శ్రేష్ట ఉప సర్పంచ్ ఉపేందర్ పాక్స్ చైర్మన్ ఏలేటి నరసింహారెడ్డి గడ్డం మహిపాల్ రెడ్డి గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎక్స్‌పోజర్ విజిట్



ధర్మసాగర్ నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):

పి ఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల, ధర్మసాగర్‌కు చెందిన విద్యార్థిని విద్యార్థులకు వృత్తి విద్య (ఐటీ/ఐటీఈఎస్)లో భాగంగా ఎక్స్‌పోజర్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల, క్వాడ్రంట్ టెక్నాలజీస్ సంస్థ, రాంపూర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను సందర్శించారు. కిట్స్ కళాశాలలో ప్రయోగశాలలు, కంప్యూటర్ కేంద్రాలు, ఇంజినీరింగ్ విభాగాలను పరిశీలించి ఉన్నత విద్య, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి అవకాశాల గురించి తెలుసుకున్నారు. క్వాడ్రంట్ టెక్నాలజీస్‌లో సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, డిజిటల్ టెక్నాలజీ, ఐటీ సేవలు, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలపై అవగాహన పొందారు. రాంపూర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పరిశ్రమల పనితీరు, ఉత్పత్తి విధానాలు, నాణ్యత ప్రమాణాలు, కార్మిక భద్రత, పరిశ్రమల నిర్వహణను పరిశీలించారు. ఈ పర్యటన ద్వారా విద్యార్థినులకు ఐటీ, ఇంజినీరింగ్, పారిశ్రామిక రంగాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రత్యక్ష అవగాహన కలిగింది. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా బోధకులు ఎం. శ్రావణి, కె. స్వర్ణలత, ఏ. గణేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోరండ్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

-రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం..!



జగిత్యాల రూరల్,తెలంగాణ పత్రిక, నవంబర్ 18.

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించేందుకు, రైతులకు కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యం కల్పించేందుకు పోరండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం చైర్మన్ దామోదర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని తెలిపారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి గంగారెడ్డి, నీరటి గంగారెడ్డి, ఆధారవేణి రాజన్న, మల్లేశం, గ్రామ సర్పంచ్ నక్క హరీష్, సీనియర్ నాయకులు లక్కడి స్వామి శ్రీరెడ్డి, ఉపసర్పంచ్ ముద్దం మల్లేశం గౌడ్, బాలపెల్లి ఉపసర్పంచ్ గుంటి రవి, చర్లపల్లి ఉపసర్పంచ్ చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు. అలాగే నాయకులు అరె రవి, పొగల్ల మధు రెడ్డి, బాపు రెడ్డి, రంజిత్ రెడ్డి, మల్లారెడ్డి, గూడ లింగారెడ్డి, రాజేందర్ రెడ్డి, కడ మహేష్, కన్నాపూర్ సర్పంచ్ పొట్టవర్తిని సతీష్, బొక్కల గంగారెడ్డి, గొల్లపల్లి రాజాం తదితరులు హాజరయ్యారు. సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి వేణు, మల్లేష్, లక్ష్మణ్, రాజేందర్ రెడ్డితో పాటు పలువురు రైతులు, గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడంతో పోరండ్ల గ్రామంతో పాటు పరిసర ప్రాంత రైతులకు ధాన్యం విక్రయాలు మరింత సులభతరం కానున్నాయి. రైతులకు మద్దతు ధర అందేలా కొనుగోలు కేంద్రం ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పిల్లల పుట్టినరోజులు.. సేవా కార్యక్రమాలతో ఆదర్శం!

-కుమార్తె సహన్వి జన్మదినం సందర్భంగా ఆశ్రమంలో రగ్గులు, భోజనం పంపిణీ

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్, 18 (తెలంగాణ పత్రిక)

పిల్లల పుట్టినరోజులను ఆడంబరాలకు దూరంగా, సేవా కార్యక్రమాలతో జరుపుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు విజయ కుమార స్వామి. తన కుమార్తె తాటి సహన్వి పుట్టినరోజు సందర్భంగా బుధవారం గోదావరిఖని లోని అమ్మ పరివార్ ఆశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆశ్రమంలోని వారికి రగ్గులు పంపిణీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. గత రెండు నెలల క్రితం తన కుమారుడు తాటి సాయి వర్ధన్ పుట్టినరోజు సందర్భంగా ఐదు నిరుపేద కుటుంబాలకు తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న విజయ కుమార స్వామి, ఇటీవల





సామాజిక అంశాలపై రీల్స్ రూపొందిస్తూ యువతలో చైతన్యం కలిగిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా మంచి సందేశాలు అందించడమే కాకుండా, ఆచరణ లోనూ సామాజిక బాధ్యతను చూపుతూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.పిల్లల పుట్టినరోజులను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజంలో మానవత్వం, సహాయం చేసే గుణం పెంపొందించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

కరీంనగర్ ?29న అలుగునూరులో భారీ బహిరంగ సభ పై పెద్దపల్లి బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

ఈ నెల 29 నిర్వహించనున్న కెసిఆర్ దీక్షా దివాస్ బహిరంగ సభ ఏర్పాట్లపై పెద్దపల్లి బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన కరీంనగర్ సమీపంలోని అలుగునూరు ప్రాంతంలో జరగనున్న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు ఈ సభకు వేలాదిగా ప్రజలు, పార్టీ శ్రేణులు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు మూల కారణమైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చారిత్రాత్మక ఆమరణ నిరాహార దీక్ష ఆనాడు ఆయన తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాన్ని ప్రజలకు మరోసారి గుర్తుచేయడానికి ఈ సభను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో"

అనే నినాదంతో ఆనాడు ఆయన తీసుకున్న పటిష్టమైన నిర్ణయం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, ఆ చారిత్రక అంశాన్ని నేటి తరానికి, ప్రజలందరికీ వివరించడమే ఈ సభ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాజీ మంత్రి కొప్పుల





ఈశ్వర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారుఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందని, గతంలో కేసీఆర్ ప్రభుత్వం సజావుగా అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని విమర్శించారు. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు, నిరంతర విద్యుత్ సరఫరా మరియు యూరియా పంపిణీ సరిగ్గా జరగడం లేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఎక్కడైనా అమ్ముకోండి అనే ధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు బోనస్, రైతుబంధు ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేస్తోందని ఆరోపించారు."ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం, మూడు పంటలకు రైతుబంధు ఇస్తాం" అని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించేంతవరకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఖచ్చితమైన ఉద్యమ కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉందని నాయకులు స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనతో ప్రజలు ఆవేదనలో ఉన్నారని, మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు.కావున, 29వ తేదీన అలుగునూరులో జరిగే ఈ బహిరంగ సభను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వేలాదిగా జనసమీకరణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఉప్పు రాజ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

త్వరలో పెద్దపల్లి అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు



-మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రతినిధినవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా బుధవారం 12 13వ వార్డులో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య స్థానిక కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీష్ పాగల శ్రీకాంత్ తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో పట్టణంలోని 36వార్డులో అభివృద్ధి కార్యక్రమలు చేపడుతున్నామని అన్ని వార్డులో సీసీ డ్రైనేజ్ మరియు సీసీ రోడ్లు, అవసరం ఉన్న చోట (యూ జి డి)అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని అన్నారు ఓపెన్ ప్లాట్లో చెట్లు, పిచ్చి మొక్కలు లేకుండా ప్లాట్ యజమానులు తగిన చర్యలు తీసుకోవాలని అలాగే మురికి కాలువలో గాని రోడ్లపైన చెత్త వేయకూడదాని విజిల్ వేసుకుంటూ వచ్చే మా మున్సిపల్ సిబ్బందికి అందచేయాలన్నారు మీఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మా మున్సిపల్ సిబ్బందికి సహకరి





ంచలని అన్నారు వార్డులో ఉన్నటువంటి అభివృద్ధి పనులను కూడా అతి త్వరలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆరెపల్లి సురేందర్,వార్డ్ ఆఫీసర్లు సాగర్, స్వరూప, సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, ఎలక్ట్రిషన్ సత్యం, శ్రీకాంత్, వాటర్ సప్లై లైన్ మెన్లు ప్రశాంత్, ఆనంద్, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ పార్టీలో చేరనున్న హనుమ నాయక్. కెసిఆర్ నాయకత్వంపై విశ్వాసంతో

-తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ను కలసిన హనుమా నాయక్

కల్వకుర్తి సవంబర్ 18 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి నియోజకవర్గం ఈరోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ను గిరిజన సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వి హనుమ నాయక్ కలవడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి పునాది వేసిన ఉద్యమ నాయకుడు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసంతో గిరిజన సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వి హనుమ నాయక్ తన అనుచరులతో మద్దతుదారులతో బి ఆర్ ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకోవడం తో ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ హర్షం వ్యక్తం చేస్తూ శాలువాలతో సన్మానించిశుభాకాంక్షలు తెలిపారు హనుమా నాయక్ తన బృందంతో కలసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని ఉప్పల వెంకటేష్ అన్నారు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



-అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

-నవంబర్ 19 నుంచి పథకం అమలు. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డులో ప్రత్యేక క్యాంపులు

-రేషన్ కార్డు లేని కుటుంబాలకు కూడా పథకంలో నమోదు చేసుకునే అవకాశం

-డేటా అందుబాటులో లేదనే కారణంతో ఏ ఒక్క అర్హుడినీ క్యాంపు నుంచి వెనక్కి పంపించరాదు

-ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపుల నిర్వహణపై ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపుల నిర్వహణ పై ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం (ఐ కె జె బీ పి) ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కుటుంబంలో సంపాదించే సభ్యునికి జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు.నవంబర్ 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న ఈ పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పథకం మార్గదర్శకాలు, అర్హతలు, నమోదు విధానం, అవసరమైన పత్రాలు, క్యాంపుల నిర్వహణపై సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.నవంబర్ 19న పథకం ప్రారంభమైన అనంతరం జిల్లాలోని ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి జనావాసం పరిధిలో క్యాంపు కొనసాగేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి జనావాసానికి క్యాంపు సౌకర్యం అందేలా అవసరమైన సంఖ్యలో బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జనావాసాల వారీగా క్యాంపుల షెడ్యూల్



రూపొందించాలని, క్యాంపుల నిర్వహణ తేదీలు, ప్రదేశాల వివరాలను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. డప్పు చాటింపు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలను క్యాంపులకు వచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు.

క్యాంపుల్లో అవసరమైన సౌకర్యాలు, కౌంటర్లు

ప్రతి క్యాంపులో తప్పనిసరిగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. క్యాంపులకు వచ్చే ప్రజలు వేచి ఉండేందుకు సరిపడా సౌకర్యాలు కల్పించాలని, దరఖాస్తుల స్వీకరణకు ప్రతి క్యాంపులో అవసరమైన మేర కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, ఆధార్ ధ్రువీకరణ, నామినీ వివరాల నమోదు ప్రక్రియలను సులభతరం చేయాలని సూచించారు.వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాలకు చెందిన వారికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక సహాయం అందించాలని తెలిపారు. ప్రతి క్యాంపులో తాగునీరు, కుర్చీలు, విద్యుత్, ఇంటర్నెట్, ప్రింటర్, పవర్ బ్యాకప్ వంటి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.

కంప్యూటర్లు, సాంకేతిక పరికరాల ఏర్పాటు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపుల నిర్వహణకు అవసరమైన కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, ప్రింటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న కంప్యూటర్లు, ఇతర పరికరాలను కూడా క్యాంపుల నిర్వహణకు వినియోగించుకోవాలని తెలిపారు. క్యాంపుల నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, సాంకేతిక పరికరాల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రతి క్యాంపు బృందంలో కంప్యూటర్ ఆపరేటర్, సూపర్‌వైజర్, టెక్నికల్ అసిస్టెంట్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు.ప్రతి రోజు క్యాంపుల్లో నమోదైన దరఖాస్తుల వివరాలను సేకరించి సమీక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజూ సాయంత్రం ఆ రోజు నమోదు చేసిన దరఖాస్తుల వివరాలతో కూడిన నివేదికను తప్పనిసరిగా అందించాలని తెలిపారు.క్యాంపుల వారీగా నమోదైన కుటుంబాలు, స్వీకరించిన దరఖాస్తులు, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సవరణలు అవసరమైన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పథకం అర్హతలు, బీమా వివరాలు

ఈ పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కుటుంబంలోని సంపాదించే సభ్యుని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని, 19-11-1967 నుంచి 18-11-2008 మధ్య జన్మించిన వారు అర్హులని వివరించారు.వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. ఆధార్ కార్డులో కేవలం పుట్టిన సంవత్సరం మాత్రమే నమోదై ఉన్న సందర్భంలో జూలై 1వ తేదీని పుట్టిన తేదీగా పరిగణిస్తారని పేర్కొన్నారు.పథకంలో ఒకసారి నమోదు చేసుకున్న తర్వాత బీమాదారుడు వయోపరిమితిని దాటినా కనీసం ఒక సంవత్సరం పాటు పూర్తి బీమా రక్షణ లభిస్తుందని తెలిపారు. ఇతర జిల్లాలకు



చెందిన ఆహార భద్రత కార్డులు కలిగిన కుటుంబాలు కూడా తమకు సమీపంలోని క్యాంపు కేంద్రంలో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

మీ సేవ ద్వారా నమోదు ప్రక్రియ

ఆహార భద్రత కార్డు (ఎఫ్ ఎస్ సీ) కలిగిన కుటుంబాలకు మీ సేవ ద్వారా రేషన్ కార్డు నంబర్ ఆధారంగా ముందుగా వివరాలు నమోదైన దరఖాస్తు ఫారం అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.దరఖాస్తు ఫారంలో ఉన్న కుటుంబ వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు చేసుకున్న అనంతరం బీమాదారుని ఎంపిక చేసి, నామినీ వివరాలు నమోదు చేసి దరఖాస్తుపై సంతకం చేయాలని సూచించారు.ఆహార భద్రత కార్డు లేని కుటుంబాలు కూడా ఈ పథకంలో కొత్తగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అటువంటి కుటుంబాలు ఖాళీ దరఖాస్తు ఫారం తీసుకుని వివరాలు నింపి, బీమాదారుని ఆధార్ కార్డు ప్రతిని జతచేసి సమర్పించాలని పేర్కొన్నారు.మీ సేవలో 'ఖీూజ లేదు' అనే ఆప్షన్‌ను ఎంపిక చేసి, ఆధార్ ఓటీపీ ద్వారా ధ్రువీకరణ అనంతరం కుటుంబ సభ్యులు, బీమాదారుడు, నామినీ వివరాలు నమోదు చేసి రసీదు పొందవచ్చని వివరించారు.

అవసరమైన పత్రాలు, నామినీ వివరాలు

నమోదు సమయంలో బీమాదారుని ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని తప్పనిసరిగా తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ సభ్యులందరి ఆధార్ నంబర్లు, ఆహార భద్రత కార్డు లేదా రేషన్ కార్డు (ఉంటే), మొబైల్ నంబర్, నామినీకి సంబంధించిన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.బీమాదారుడు నామినీ వివరాలను నమోదు చేసే సమయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకున్న సందర్భంలో ప్రతి నామినీకి కేటాయించే క్లెయిమ్ శాతాల మొత్తం 100 శాతంగా ఉండాలని తెలిపారు.రేషన్ కార్డులో కుటుంబ సభ్యుని పేరు లేని సందర్భంలో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అధికారి ధ్రువీకరణ ఆధారంగా ఆ సభ్యుని వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల్లో డప్పు చాటింపు ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యులసహకారంతో ప్రతి ఇంటికి పథకం వివరాలు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్రికలు, టెలివిజన్, సోషల్ మీడియా, పోస్టర్లు, కరపత్రాలు, ఆడియో, వీడియో సందేశాల ద్వారా పథకం లక్ష్యం, అర్హతలు, నమోదు విధానం, అవసరమైన పత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ముఖ్యంగా డేటా అందుబాటులో లేదనే కారణంతో ఏ ఒక్క అర్హుడినీ క్యాంపు నుంచి వెనక్కి పంపించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆహార భద్రత కార్డు లేని కుటుంబాలకు కూడా కొత్తగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని, ప్రతి దరఖాస్తుదారునికి అవసరమైన సహాయం అందించాలని తెలిపారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి పథకాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డిపిఓ శ్రీ మాల, ఈ.డి.యం. కవిత,ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్ లు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల వ్యాఖ్యలకు నిరసనగా పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆందోళన

-ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి కమాన్ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ప్రతిపక్ష నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి బీజేపీ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూతగడ్డ సంపత్ మాట్లాడుతూ.చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే బీజేపీ నాయకులు ప్రజాస్వామ్య విలువలను మరిచి రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలకు దిగడం సిగ్గుచేటని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ పై బీజేపీ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, నిరుద్యోగ సమస్య, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, సామాన్య ప్రజల ఆర్థిక ఇబ్బందులపై దృష్టి పెట్టకుండా రాజకీయ విమర్శలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతులకు గిట్టుబాటు ధరలు అందించడం, మహిళలకు భద్రత కల్పించడం, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలపై సమాధానం చెప్పకుండా ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి నుంచే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీజేపీ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీ ఏ సీ ఎస్ చైర్మన్ ముత్యాల నరేష్ ముదిరాజ్ కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, పాగాల శ్రీకాంత్,మంథని నర్సింగ్,అమరేష్,దొడ్డుపల్లి జగదీష్,కమల్, గుజ్జుల కుమార్,ఫణీంద్ర పతి,సుభాస్,రాజేందర్,బొడ్డుపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్,పేర్క సంతోష్,సుధాకర్, పార్టీ నాయకులు,క్రాంతి,కొమ్ము శ్రీనివాస్,సురేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు కొలిపాక శ్రవణ్, మసూద్, కళ్యాణ్,గంగుల వెంకటేష్,పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు...

స్మశాన వాటికకు ముదిరాజ్ కులస్తులకు ప్రభుత్వ భూమి కేటాయించాలి

-తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన దుబాస్ రాములు.



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 18.

కోటగిరి గ్రామ ముదిరాజ్ కులస్తులకు స్మశాన వాటిక కొరకు 20 గుంటల ప్రభుత్వ భూమి ఇవ్వాలని బుధవారం పోచారం కాలనీ చెందిన ముదిరాజులు ధర్నా నిర్వహించి, తహసీల్దార్ గంగాధర్ కు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా దుబాస్ రాములు మాట్లాడుతూ...కోటగిరి గ్రామ ముదిరాజుల కొరకు స్మశాన వాటికకు ప్రభుత్వ భూమి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా భౌతిక దేహాన్ని పూడ్చి పెట్టడానికి స్మశాన వాటిక లేకపోవడం విచారకరమైన విషయమని ఆయన తెలిపారు. వెంటనే స్పందించి ప్రభుత్వ భూమి గుర్తించి ముదిరాజులకు ప్రభుత్వ భూమి కేటాయించాలని ఆయన తెలిపారు. సిపిఐ కోటగిరి మండల కార్యదర్శి అంబటి విటల్ గౌడ్ ధర్నాకు సంపూర్ణ మద్దతు తెలిపి ముదిరాజులకు స్మశాన వాటిక కొరకు ప్రభుత్వ భూమి కేటాయించే వరకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కలసి ఐక్యంగా ఉండాలని ఆయన ముదిరాజులకు సూచించారు. ఈ ధర్నా కార్యక్రమంలో నల్ల గంగాధర్, కప్ప గణేష్, పడిగే సాయిబాబా, సంఘని వినోద్, హనుమాన్లు, దుబాస్ సాయిలు, నల్ల సాయిలు, రాజు, సావిత్రి, బాలామణి తదితరులు పాల్గొన్నారు.

శీతాకాలంలో పొగమంచు పట్ల అప్రమత్తంగా ఉండాలి

-వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి
-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 18 నవంబర్

శీతాకాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉదయం, రాత్రి వేళల్లో రహదారులపై పొగమంచు ఏర్పడుతోంది. దీంతో ఎదురుగా, ముందు ప్రయాణిస్తున్న వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉంటూ, తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనదారులందరు క్రింద తేలిపిన సాధారణ సూచనలు పాటించాలన్నారు. ప్రయాణానికి ముందుగానే బయలుదేరాలి, తొందరపాటు ప్రయాణాలు చేయకూడదు.వాహన హెడ్‌లైట్లు, అద్దాలు శుభ్రంగా ఉంచుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలి. పొగమంచు కారణంగా రహదారి కనిపించని పరిస్థితుల్లో సురక్షితమైన ప్రదేశంలో వాహనాన్ని నిలిపి, పరిస్థితులు మెరుగుపడిన తర్వాత ప్రయాణం కొనసాగించాలి. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగిం చకూడదు.శీతాకాలంలో పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రయాణాన్ని సురక్షితంగా కొనసాగించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.

ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ

-చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్



ముధోల్:18నవంబర్(తెలంగాణ పత్రిక)

ముధోల్ నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో ఉన్న పాఠశాలల్లో ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందజేయడం జరుగుతుంది. బుధవారం ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందిస్తూ ఉన్నతమైన లక్ష్యాలను సాధించేందుకు వెన్నుంటానని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అండగా నిలుస్తూ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత పాఠశాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి, మాజీ ఎంపీ పీ సుభాష్ జాదవ్, నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వరి కోతలు పూర్తవుతున్నా.. కొనుగోళ్లు ఎప్పుడు

-కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు లేక రైతుల ఎదురుచూపులు.. ధాన్యం కుప్పల వద్దే అన్నదాతల పడిగాపులు! కొనుగోలు కేంద్రాలకు రిబ్బన్ కట్ చేశారు కాంటలు మరిచారు!



ఓదెల/ నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

ఓదెల:. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రిబ్బన్ కట్ చేశారు కాంటలు మరిచారు! ఓ వైపు వరి కోతలు పూర్తవుతున్నాయి.. మరోవైపు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వరి ధాన్యం కోసి, నూర్పిడి చేసి, తేమ శాతం తగ్గించి ధాన్యాన్ని కుప్పలుగా పోసుకుని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు రోజుల తరబడి ఎదురుచూస్తున్నా ఇప్పటివరకు ఎక్కడా కాంటాలు ప్రారంభం కాకపోవడం పట్ల అన్నదాతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సకాలంలో ప్రారంభం కాకపోవడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ధాన్యం తేమ శాతం తగ్గించి కొనుగోలుకు సిద్ధం చేసినప్పటికీ కాంటాలు వేయకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాలు కురిస్తే తమ ధాన్యం తడిసిపోయి తీవ్రంగా నష్టపోతామని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముదామంటే కాంటాలు లేవు.. ప్రైవేటు వ్యాపారులకు అమ్ముదామంటే పూర్తిగా రేట్ తగ్గించి అడుగుతున్నారని దాంతో దాన్యం ఇచ్చేందుకు ఎవరు ముందుకు రావడం లేదు. దీంతో పండించిన పంటను ఎక్కడ విక్రయించాలో తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారు. పెట్టుబడులు పెట్టి, కష్టపడి పండించిన పంట చేతికి వచ్చినా అమ్ముకునే పరిస్థితి లేకపోవడం రైతులకు శాపంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఓదెల మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కాంటాలు ప్రారంభించి, రైతుల నుంచి ధాన్యం కొనుగోళు వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. రైతులను రోజుల తరబడి నిరీక్షణలో ఉంచకుండా ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని అన్నదాతలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

దివ్యాంగులకు రగ్గులు. (చెద్దర్లు). పంపిణీ చేసిన సామాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ సార్ దంపతులు







పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో ఉన్న దివ్యాంగులకు సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ సార్ దంపతులు 15 మంది దివ్యాంగులైన చిన్నారులకు చలికాలం చలి నుండి తట్టుకునే విధంగా ఉండటం కోసం రగ్గులు..(చెద్దర్లు).పంపిణి చేశారు నిన్న యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ఇచ్చిన పిలుపుమేరకు సుల్తానాబాద్ పట్టణంలో చాలామంది రోడ్డు పక్కన ఈ దివ్యాంగుల సెంటర్లో ఉన్నవారికి చలితో బాగా ఇబ్బంది పడతారని కాబట్టి ఎవరైనా పెద్ద మనసు చేసుకొని వీరికి ఈ తల్లి నుండి కాపాడే విధంగా చెద్దర్లు అందించాలని కోరడం జరిగినది దానికి అనుగుణంగా సుల్తానాబాద్ పట్నానికి చెందిన అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ సార్ దంపతులు ముందుకు వచ్చి పెద్ద మనసు తోటి సెంటర్లో ఉన్న 15 మంది దివ్యాంగులకు చెద్దర్లు పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని మేము చెదర్లు పంచుతూ ఉంటే వాళ్ల ముఖంలో చిరునవ్వు చూశామని ఆ నవ్వు మాకు చాలని వాళ్లు అన్నారు ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ సభ్యులు దేశెట్టి రమేష్.. ఏబీఎన్ కనకయ్య సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు..

ముఖ్యమంత్రితో పాటే అన్ని జిల్లాల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించాలి



-నవంబర్ 19న సాయంత్రం సిద్దిపేట నుంచి పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
-అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవాలు నిర్వహించాలి
-రెండు వారాల పాటు గ్రామాలు, వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తులు సేకరించాలి
-ప్రతి కుటుంబం నుంచి బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలతో దరఖాస్తులు సేకరించాలి
-సోషల్ మీడియాతో పాటు అన్ని ప్రచార మాధ్యమాల ద్వారా పథకంపై విస్తృత అవగాహన కల్పించాలి
-సీఎస్ సంజయ్ జాజు

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించే సమయంలోనే అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఒకేసారి ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, దరఖాస్తుల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 19న సాయంత్రం సిద్దిపేట జిల్లా నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించే సమయంలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డుల్లో కూడా పథకాన్ని ఒకేసారి ప్రారంభించాలని స్పష్టం చేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.

రెండు వారాల పాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించనున్న నేపథ్యంలో ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు సేకరించాలని సీఎస్ సూచించారు. రాబోయే రెండు వారాల పాటు గ్రామాల వారీగా, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తుల సేకరణ చేపట్టాలని ఆదేశించారు.ప్రతి కుటుంబానికి సంబంధించిన దరఖాస్తు ఫారాన్ని సేకరించాలని, అందులో బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలు తదితర అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా నమోదు చేయించాలని తెలిపారు. దరఖాస్తుల సేకరణ సమయంలో బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు అందేలా గ్రామ, వార్డు స్థాయిలో అధికారులు



ప్రత్యేక దృష్టి సారించాలని, దరఖాస్తుల సేకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అర్హులైన ఏ కుటుంబం కూడా ఈ పథకం ప్రయోజనాలకు దూరం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పథకంపై విస్తృత ప్రచారం కల్పించాలి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఉద్దేశం, ప్రయోజనాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సీఎస్ సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాలు, ప్రజా సమావేశాల ద్వారా పథకం వివరాలను ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనాల గురించి తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, సోషల్ మీడియా ద్వారా కూడా పథకం సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల స్థాయిలో నిర్వహించే ప్రత్యేక శిబిరాల వివరాలను ముందుగానే ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి ప్రారంభోత్సవ కార్యక్రమాలు, ప్రత్యేక శిబిరాల నిర్వహణ, దరఖాస్తుల సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి నరేందర్, డి.పి.ఓ. శ్రీ మాల,ఈడీఎం కవిత, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని పలు వివాహాల వేడుకలో పాల్గొన్న పద్మా దేవేందర్‌రెడ్డి



-నూతన వధూవరులకు ఆశీస్సులు.. నాయకులతో కలిసి హాజరు..

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 19 నవంబర్

హవేళిఘనపూర్ మండల కేంద్రానికి చెందిన మ్యాకల. బాలరాజు కుమారుడు నాగరాజు వివాహం లావణ్య (జ్ఞానేశ్వరి)తో బుధవారం మెదక్ మండలం మక్తభూపతిపూర్‌లోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో జరిగింది.ఈ వివాహ వేడుకకు తెలంగాణ మాజీ ఉపసభాపతి యం. పద్మా దేవేందర్‌రెడ్డి మండల నాయకులతో కలిసి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరము శంకరంపేట్(ఆర్) మండలం సంగాయిపల్లి మాజీ సర్పంచ్ తోట రమేష్ ప్రథమ పుత్రిక తోట. శిల్ప వివాహ వేడుకకు మాజీ డిప్యూటీ



స్పీకర్ యం. పద్మా దేవేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, మల్లుపల్లి సర్పంచ్ ఇమ్మడి నరేష్, శంకరంపేట ఉపసర్పంచ్ ఏమ భానుప్రసాద్, మాజీ సర్పంచులు పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, బండేల ప్రభాకర్, మంచాల లక్ష్మణ్, సుధాకర్ నాయక్, దయానంద్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్, మండల నాయకులు బాగారెడ్డి, ఏమా చంద్రం, భీమరి యాదగిరి, సిద్దగౌడ్, పోతరాజు రాజు,బైండ్ల రాజ్ కుమార్, సంతోష్, దశరథం, మల్లేశం సురేష్, యాదగిరి, మోతీరామ్, సత్తయ్య హవేళిఘనపూర్ సర్పంచ్ మ్యాకల సాయిలు,మెదక్, హవేళిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎం. అంజగౌడ్, సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టయ్య,మాజీ సర్పంచ్ చెవిటి అశోక్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎంబీపూర్. మహేష్,నాయకులు పోచందర్, సిద్ధిరాములు, లక్ష్మీనారాయణ, రవీందర్, రాజు, నర్సింలు, ఆంజనేయులు, డి. రాజు, యం. శ్రీను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడొద్దు!
-డ్రగ్స్‌కు బానిసైతే ఉజ్వల భవిష్యత్తు అంధకారమే..
-సైబర్ నేరాల పట్ల ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలి
-విద్యార్థులకు న్యాయ అవగాహన కల్పించిన న్యాయవాదులు ఎ. రాజేశ్, ఎం. రమేశ్

సంగుసూరు, నవంబరు 18(తెలంగాణ పత్రిక):





విద్యార్థి దశ ఎంతో విలువైనది. ఈ దశలో అలవర్చుకునే మంచి నడవడిక, క్రమశిక్షణ, ఆలోచనా విధానమే భవిష్యత్తు జీవితానికి పునాది అవుతాయని న్యాయ వాదులు ఎ.రాజేశ్, ఎం. రమేశ్ పేర్కొన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని చెప్పారు. ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సరదాగా ప్రారంభమయ్యే మత్తు పదార్థాల వినియోగం క్రమంగా వ్యసనంగా మారుతుందన్నారు. ఈ వ్యసనం ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం, వ్యక్తిగత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, సిద్ధిపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. సుదర్శన్ ఆదేశాల మేరకు బుధవారం నంగునూరు మండలం మగ్ధుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు జీడిపల్లి సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల రహిత భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా చేపట్టిన 'మాదకద్రవ్యాలపై అవగాహన, ఆరోగ్యకరమైన జీవన మార్గదర్శనం' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, బాలల హక్కులు, చట్టపరమైన బాధ్యతలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఎ. రాజేశ్, ఎం. రమేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో అమలులో ఉన్న చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాలల హక్కులను పరిరక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలలపై జరిగే అన్యాయాలు, వేధింపులు, దోపిడీ, వివక్ష వంటి ఘటనలను చూసి మౌనంగా ఉండకూడదని సూచించారు. తమకు లేదా తోటి విద్యార్థులకు ఏదైనా సమస్య ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.

మత్తు పదార్థాలు.. జీవితాన్ని నాశనం చేసే మహమ్మారి

గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. చెడు స్నేహాలు, తప్పుడు అలవాట్లు, ఇతరుల ఒత్తిడికి లోనై మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కావద్దని హితవు పలికారు. ఒకసారి వ్యసనానికి బానిసయితే దాని నుంచి బయటపడటం ఎంతో కష్టమవుతుందని తెలిపారు. శారీరక ఆరోగ్యం దెబ్బ తింటుందన్నారు. మానసిక స్థితి పాడవుతుందని చెప్పారు. ఆర్థిక పరిస్థితి, కుటుంబ సంబంధాలు దెబ్బ తింటాయని వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం, వాటి విక్రయం, నిల్వ, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలు కూడా తీవ్రమైన చట్టపరమైన పరిణామాలకు దారి తీస్తాయని స్పష్టం చేశారు. తెలియకుండానే ఇతరుల ప్రలోభాలకు గురై ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో భాగస్వాములు కావద్దని హెచ్చరించారు. ఎవరైనా మత్తు పదార్థాలను విక్రయించేందుకు లేదా సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటువంటి విషయాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే రక్షణ

ప్రస్తుత సాంకేతిక యుగంలో అంతర్జాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులు ప్రత్యేక అప్రమత్తత కలిగి ఉండాలని న్యాయవాదులు సూచించారు. సామాజిక మాధ్యమాలు, అంతర్జాల ఆటలు, ఆన్‌లైన్ సందేశాలు, వివిధ రకాల అనువర్తనాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అపరిచిత వ్యక్తులు పంపే సందేశాలు, అనుమానాస్పద అనుసంధానాలను తెరవ కూడదని తెలిపారు. ఉచిత బహుమతులు, ఉద్యోగ అవకాశాలు, ఇతర ఆకర్షణీయమైన ప్రకటనల పేరుతో వచ్చే మోసాలకు గురి కావద్దని వివరించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు సమాచారం, రహస్య సంకేతాలు, ఒకసారి వినియోగించే ధ్రువీకరణ సంఖ్యలను (ఓటీపీ) ఎవరికీ తెలియజేయకూడదన్నారు. వ్యక్తిగత చిత్రాలు, ఫోన్ నంబర్లు, కుటుంబ వివరాలను సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారంగా పంచుకో వద్దని సూచించారు. ఇతరుల పేరుతో నకిలీ ఖాతాలు సృష్టించడం, అసభ్యకర సందేశాలు పంపడం, తప్పుడు ప్రచారాలు చేయడం, ఆన్‌లైన్‌లో వేధింపులకు పాల్పడడం వంటి చర్యలు చట్టరీత్యా నేరాలని వివరించారు.

హక్కులపై అవగాహన.. బాధ్యతలపై స్పృహ అవసరం

విద్యార్థులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు సమాజం పట్ల తమ బాధ్యతలను కూడా గుర్తించాలని న్యాయవాదులు పేర్కొన్నారు. చట్టం అందరికీ సమానమని చెప్పారు. తెలియక చేసిన తప్పు కూడా కొన్ని సందర్భాల్లో చట్టపరమైన ఇబ్బందులకు దారితీయవచ్చని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ నైతిక విలువలు, క్రమశిక్షణ, మానవతా దృక్పథంతో జీవించాలని సూచించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. లక్ష్యాల సాధనకు కృషి చేయాలని చెప్పారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుతో పాటు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. చెడు అలవాట్లకు, దుర్వ్యసనాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఆరోగ్యకరమైన యువత దేశానికి బలమైన పునాది

మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. ఆరోగ్యకరమైన యువత దేశానికి బలమైన పునాది అని చెప్పారు. చట్టాలపై అవగాహన కలిగిన విద్యార్థులే తమ హక్కులను కాపాడుకోగలరని తెలిపారు. బాధ్యతాయుతంగా వ్యవహరించిన విద్యార్థులు సమాజంలో మార్పునకు మార్గదర్శకులుగా నిలవగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మగ్ధుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు జీడిపల్లి సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు దుద్దెడ పరశురాములు, ఆదిరాల సాయినాథ శర్మ, ముస్మీరు రాజయ్య, అనరాజు స్వప్న, న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ స్థాన సిబ్బంది ఆకుల శ్రీనివాస్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల హక్కుల సాధనకు చలో మేడారం పాదయాత్ర

-రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి



ఆత్మకూర్, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వారి హక్కుల సాధన కోసం మేడారంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఆధ్వర్యంలో చలో మేడారం పాదయాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ అధ్యక్షతన మేడారంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సమావేశానికి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పొడిశెట్టి గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, జిల్లా కార్యదర్శి దామెర కుమార్, మండల అధ్యక్షులు ఎండీ బాబుమియా, మండల ప్రధాన కార్యదర్శి దొంకదువ్వ రాజయ్య, వనం దేవరాజు, జిల్లా యూత్ కార్యదర్శి వంగేటి ప్రభాకర్, రాయరాకుల రవి, జల్లెల్ల రాజు, తాటిపర్తి రంగారావు, పసుల లక్ష్మీనారాయణ, వీరన్న, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సై కుమారస్వామికి సన్మానం



ఆత్మకూరు, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కుమారస్వామిని ఉద్యమకారుల ఫోరం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణగిరి లో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ పాల్గొన్న కడియం శ్రీహరి

నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి పనులపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మల్లపజల రామకృష్ణ శర్మ మాట్లాడుతూ పురాణాల ప్రకారం మహిషాసురుడి ఆగడాలను అరికట్టేందుకు దేవతల శక్తులన్నీ ఏకమై దుర్గాదేవి అవతరించి మహిషాసురుడిని సంహరించి లోకాలకు శాంతిని ప్రసాదించిందని, ఆ ఆదిపరాశక్తినే వివిధ ప్రాంతాల్లో పెద్దమ్మతల్లి,పేరుతో భక్తులు కొలుస్తారని వివరించారు.గ్రామ సర్పంచ్ పుట్ట రేణుక మాట్లాడుతూ.. 2010లో పెద్దమ్మతల్లి ప్రతిష్ఠాపన జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు నాలుగోసారి బోనాల పండుగ నిర్వహిస్తున్నామని, ముదిరాజ్ సంఘం కులదైవమైన పెద్దమ్మతల్లి బోనాలను వైభవంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొనడం సంతోషకరమని, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, సాయంత్రం బోనాల ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎల్లా గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పెసరు రమేష్, పెద్ద పెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు, ఉప సర్పంచ్ వల్లపు రెడ్డి సంధ్య, రాజిమ్మ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కేశిరెడ్డి రంజిత్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, మధ్య శాఖ గ్రామ శాఖ అధ్యక్షుడు భాష బోయిన రాజయ్య, ఆలయ చైర్మన్ మడికంటి సాయి బాలు, వైస్ చైర్మన్ రాజ్ కుమార్, కార్యదర్శి దాసరి ప్రకాష్, డైరెక్టర్లు గొట్టె ముక్కుల శంకర్, మాచర్ల రాజు, గొడుగు లింగయ్య, కుందేలు సమ్మయ్య, గొడుగు కొమురయ్య, ఆదర్శ ముదిరాజ్ వివా అసోసియేషన్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు పుట్ట కుమార్, గొట్టె ముక్కుల రవి, మేడబోయిన సమ్మయ్య, గొట్టె ముక్కుల కనుకయ్య, మండల రవి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి నియోజకవర్గానికి మరొక రూ. 13.20 కోట్లు మంజూరు

-అభివృద్ధితో పరుగులు పెడుతున్న పెద్దపల్లి.
-ఓదెల, పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో నూతన బిటి రోడ్లకు నిధులు మంజూరు..

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)





Name of the work	Length in KMs	Cost (Rs. in lakhs)
Widening and strengthening of BT Road from Namsanipalli R&B Road to Lambadi Thanda	3.50	630.00
Widening and strengthening of BT Road from Peddapalli to Gopalpalli Via Dharmaram R&B Road	1.60	200.00
Providing BT Road from Srirampur to Chinnarathpalli Via Damannakunta	3.60	490.00

పెద్దపల్లి నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ (ట్రైబల్ వెల్ఫేర్) ద్వారా రూ. 13.20 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.ఓదెల మండలం నాంసానిపల్లి రహదారి నుండి లంబాడితండా వరకు మొత్తం 3.50 కిలోమీటర్ల మేరకు రూ. 6.30 కోట్లతో నూతన బిటి రోడ్డు మంజూరు కావడం జరిగిందని దానితో పాటు పెద్దపల్లి నుండి గోపయ్యపల్లి వరకు ధర్మారం రహదారి మీదుగా మొత్తం 1.60 కిలోమీటర్ల మేరకు రూ. 2.00 కోట్లు మరియు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం నుండి చిన్నరాతుపల్లి వరకు దమ్మన్నకుంట మీదుగా మొత్తం 3.60 కిలోమీటర్ల మేరకు రూ. 4.90 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ప్రభుత్వ విప్ విజయరమణ రావు ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గానికి జి. వో ఆర్.టి నంబర్ 155 ద్వారా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మూడు నూతన బిటి రోడ్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ హామీల అమలులో తీవ్ర వైఫల్యం

-ప్రజల ఆశలను నమ్మించి అధికారంలోకి వచ్చి వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం
-ఆరు హామీలకు నేటికీ చట్టబద్ధత లేదు.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
-బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్

తెలంగాణ పత్రిక -- దమ్మపేట, నవంబర్ 17

ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలు, ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచిన వాగ్దానాలు నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని ఆయన ఆరోపించారు.వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలకు దిక్కేది? 2023 నవంబర్ 17న 'అభయహస్తం' పేరుతో ఆరు హామీలు, 420 వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికను విడుదల చేసిందని రమేష్ గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చిందన్నారు. ఆరు హామీలకు తొలి మంత్రివర్గ సమావేశంలోనే చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ ఆ హామీ నెరవేరలేదని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సైతం పలుమార్లు తెలంగాణకు వచ్చి హామీల అమలుపై భరోసా ఇచ్చారని, ప్రస్తుతం వారి మాటలకు కూడా విలువ లేకుండా పోయిందని అన్నారు.

అన్ని వర్గాలకు హామీలిచ్చి.. అమలులో మాత్రం నిర్లక్ష్యం

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి సాయం, కౌలు రైతులకు ఆర్థిక భరోసా, మహిళలకు నెలవారీ ఆర్థిక సాయం, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు, యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా భరోసా కార్డులు అంటూ అన్ని వర్గాల ప్రజలను ఆకర్షించేలా కాంగ్రెస్ హామీలు గుప్పించిందన్నారు. రైతులు, మహిళలు, యువత, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీల కోసం ప్రత్యేక ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరించిందని ఆరోపించారు.



ఒక్కో హామీకి ఒక్కో మెలిక.. ప్రజలకు మిగిలింది నిరీక్షణే

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఒక్కో పథకానికి కొత్త నిబంధనలు, ఆర్థిక పరిమితులు, విడతల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని దొడ్డా రమేష్ మండిపడ్డారు. ప్రజల ఆశలను పెట్టుబడిగా చేసుకొని అధికారాన్ని దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఎదురుచూపులే మిగిలాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ చిత్తశుద్ధితో అమలు చేయాలని, ఆరు హామీలకు చట్టబద్ధత కల్పించి ప్రతి వర్గానికి న్యాయం చేయాలని దొడ్డా రమేష్ డిమాండ్ చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బాణం

పెన్షన్ల ఉత్తర్వుల పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండల్ జగిత్యాల పట్టణంలోని ఎస్సిఎల్ఆర్ గార్డెన్స్ లో మండలానికి చెందిన 650 మంది లబ్ధిదారులకు అర్బన్ మండలానికి చెందిన 106 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్ల మంజూరు ఉత్తర్వుల పత్రాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఎంపిడిఓ రమాదేవి ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి జగిత్యాల పాక్స్ చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు కల్లెడ పాక్స్ చైర్మన్ జోగినపల్లి సందీప్ రావు చైర్మన్ అబ్బూరి మల్లేశం గౌడ్ సర్పంచులు గంగారెడ్డి కట్ట రాజేందర్ సంగెపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చీపునుంతల గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం



కల్వకుర్తి నవంబర్ 18 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో రేపు ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు మహిళా సంఘాలు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు అందరూ పాల్గొనాలని గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న తెలిపారు.

16 లక్షల రూ "లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ కోలగాని శ్రీనివాస్



కరీంనగర్ జిల్లా నవంబర్ 18 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్లోని 27 వ డివిజన్ శివాజీ నగర్, ఆదర్శనగర్ లో శ్రీ కోలగాని శ్రీనివాస్ పర్యటించి వారు స్థానిక డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల తో కలిసి శివాజీ నగర్లో 10 లక్షల రూపాయలతో ఎస్ డబ్ల్యూ జి డ్రైనేజీ అలాగే ప్యాచ్ వర్క్ మరియు ఆదర్శనగర్ వాటర్ ట్యాంక్ వద్ద 6 లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు ఈరోజు స్థానిక ప్రజల తో కలిసి భూమి పూజ చేశారు నగర మేయర్ మాట్లాడుతూ ఈ పనులను త్వరగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ గ్రాంటు మన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు ఈ ప్రోగ్రాం లో తనతో పాటు కార్పొరేటర్ బొట్ల శ్యామల మరియు శివాజీ నగర్ ఆదర్శ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటిక్యాలలో ఉచిత షుగర్, బీపీ పరీక్షలు

రాయికల్ మండల నవంబర్ 18(తెలంగాణ పత్రిక):



రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఇటిక్యాల గ్రామంలో ఉచిత మధుమేహం, రక్తపోటు (షుగర్, బీపీ) పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరం లో మొత్తం 63 మందికి ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించగా, 8 మందికి వ్యాధి నిర్ధారణ చేసారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, ఆర్ఎంపీ డాక్టర్ లయన్స్ మండలోజి శ్రీను ప్రజలకు ఆరోగ్యంపై పలు సూచనలను ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా షుగర్, బీపీ పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్,సెక్రటరీ కనపర్తి శ్రీనివాస్, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, వీడీసీ అధ్యక్షులు వెల్మల ప్రతాపరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు కొమ్ముల ఆది రెడ్డి, సామర్ల సత్యనారాయణ, సంకోజి అశోక్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం చేయూత పెన్షన్ల మంజూరు

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ చేతుల మీదుగా చేయూత పెన్షన్ల ఉత్తర్వుల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దివ్యాంగులు ఒంటరి మహిళలు గీత కార్మికులు నేత కార్మికులు ఫైలేరియా బాధితులకు చేయూత పెన్షన్లు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే అర్హులైన వారందరికీ చేయూత పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని సొంతింటి కలను సాకారం చేస్తామని అన్నారు. పట్టణంలోని అర్బన్ హౌసింగ్ కాలనీలో డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని ప్రజలు తడి పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని సూచించారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. గుడిసెలు లేని తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఇందిరమ్మ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రకటిస్తారని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి జగిత్యాల పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య కో-ఆప్షన్ సభ్యుడు గట్టు సతీష్ మున్సిపల్ వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా కౌన్సిలర్ వేముల శ్రీనివాస్ కో-ఆప్షన్ సభ్యులు సంబంధిత అధికారులు లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేయూత లబ్ధిదారులకు పింఛన్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



-మారు మూల గ్రామాలకు సంక్షేమ పథకాలు చేరడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు

వెంకటాపురం. (నూగురు). నవంబర్ 18 : తెలంగాణ పత్రిక ::

వాజేడు మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన పింఛన్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 450 మంది లబ్ధిదారులకు పింఛన్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల్లో నివసించే పేద వృద్ధులకు దివ్యాంగులకు ఒంటరి మహిళలకు అండగా నిలుస్తూ అర్హులైన ప్రతి పేదవారికి పింఛన్లు అందించడం అభినందనీయమని అన్నారు. అలాగే అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. పేదల కష్టాలను గుర్తించి వారి అవసరాల అనుకూలంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పిస్తుందని



తెలిపారు. మారుమూల గ్రామాలలో సంక్షేమ పథకాల అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెల్లం వెంకట్రావు తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తూ సంక్షేమ మరి అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి ముందుకు సాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెల్లం. వెంకట్రావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల గౌరవ అధ్యక్షుడిగా నిమ్మల సారయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :

(తెలంగాణ పత్రిక) నవంబర్, 18

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో ముందుండి పోరాడి సబ్బండ వర్గాలను చైతన్యవంతులను చేసి ఉద్యమంలో పాల్గొనేలా చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు. నిమ్మల సారయ్యను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మొగుళ్ళపల్లి మండల గౌరవ అధ్యక్షుడిగా ఆ సంఘం మండల అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి సూచనల మేరకు బుధవారం చిట్యాల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు జన్నే యుగంధర్ అధ్యక్షతన టేకుమట్ల, మొగుళ్ళపల్లి, చిట్యాల మండలాల స్థాయి సదస్సులో రాష్ట్ర నాయకులు మందల రవీందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పున్నం రవి, భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడు పైడిపల్లి రమేష్, జిల్లా నాయకులు కత్తి సంపత్, విద్యార్థి సంఘం నాయకులు గుర్రాల



సుమన్ రెడ్డి లు హాజరై ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులు మాట్లాడుతూ నాడు జరిగిన ఉద్యమంలో ముందుండి పోరాడిన ఉద్యమకారులను గుర్తించి ఇప్పుడు ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే విధంగా అలాగే మనకు రావాల్సిన హక్కుల కోసం ముందుండి పోరాడే న్యాయబద్ధంగా సాధించుకోవడం కోసం ఈ ఉద్యమకారుల పోరం పనిచేస్తుందని అన్నారు. ఈనెల 22న ఉద్యమ స్ఫూర్తితో పోరం ఆధ్వర్యంలో మేడారం సమ్మక్క సారక్క తల్లుల సన్నిధిలో జంపన్న వాగు నుండి గద్దెల వరకు చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయడం కోసం స్వచ్ఛందంగా ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలిరా వాలని



కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నిమ్మల సారయ్య తో పాటు ముఖ్య అతిథులుగా పాల్గొన్న రవీందర్ రెడ్డి, పున్నం రవి, పైడిపల్లి రమేష్, కత్తి సంపత్ లను చిట్యాల మండల ఉద్యమకారుల ఫోరం నాయకులు శాలువాతో సన్మానించి అభినందించారు.

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ నివాస ముట్టడికి కాంగ్రెస్ నాయకుల యత్నం ఇది.. అప్రజాస్వామికం

-కాంగ్రెస్ నాయకుల తీరుపై బీఆర్ఎస్ నాయకుల తీవ్ర ఆగ్రహం

జగిత్యాల, నవంబరు 18 (తెలంగాణ పత్రిక):

మెట్‌పల్లి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తన నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించడం పూర్తిగా అప్రజాస్వామికమని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మెట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంతకాలమైనా రైతులకు సాగునీరు నాణ్యమైన విద్యుత్ అందించడంలో విఫలమైందని ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి చిల్లర రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై దాడులకు దిగడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసుల సూచనలను గౌరవిస్తూ ఎంతో సంయమనంతో క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. కానీ కాంగ్రెస్ నాయకులు అనుచరులను వెంటబెట్టుకుని ఉద్రిక్తతలకు కారణమయ్యారని ఆరోపించారు. నర్సింగరావు ఒకసారి సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. కోరుట్ల పట్టణంలోని చారిత్రాత్మక గడీ బురుజు స్థలాన్ని కబ్జా చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ఎమ్మెల్యే సంజయ్ అడ్డుకుని మున్సిపల్ కమిషనర్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేశారని తెలిపారు. ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం ఎమ్మెల్యే చేస్తున్న పోరాటాన్ని జీర్ణించుకోలేక ఆయనపై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి పెద్ద చెరువు నీటి విడుదలతో మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మెట్‌పల్లి మున్సిపాలిటీకి వచ్చిన రూ.18 కోట్ల నిధుల వినియోగంపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పకుండా ఎదురుదాడికి దిగుతున్నారని విమర్శించారు.



గత 13 ఏళ్లుగా డాక్టర్‌గా ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే సంజయ్ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నారని, ముఖ్యంగా కరోనా కష్టకాలంలో వైద్య సేవలు వ్యాక్సిన్లు వెంటిలేటర్ల అందుబాటుకు కృషి చేసి ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఇటీవల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో భారీ జాబ్ మేళా నిర్వహిస్తే దానిని కూడా కాంగ్రెస్ నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని అన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ వసూళ్లు అధికారుల బదిలీల వ్యవహారాలపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప వ్యక్తిగత దాడులు బెదిరింపులు సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కక్షపూరిత రాజకీయాలు పక్కనపెట్టి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే భయపెట్టాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడుతూనే ఉంటామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాసంగి సాగుకు నీరందించాలి. బీఆర్ఎస్‌లో చేరికలు







-నిజాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయాలి మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నిజాంసాగర్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 18

యాసంగి పంటల సాగు కోసం నిజాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేయాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాసంగి సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు పంటల సాగుకు సిద్ధమవుతున్నారని, వారికి సాగునీటి కొరత లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా 9వ డిస్ట్రిబ్యూటరీ వరకు సాగునీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటి విడుదలలో జాప్యం జరిగితే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి సాగునీటిని విడుదల చేయాలని కోరారు. ఇదే సందర్భంగా మహమ్మద్ నగర్ మండలంలోని దూప్ సింగ్ తండాకు చెందిన 8వ వార్డు సభ్యుడు మెగావత్ నరేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు, నిజాంసాగర్ మండల సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, దూప్ సింగ్ తండా సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నరేష్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు, ప్రస్తుత సర్పంచులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత పరిస్థితులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎల్. రమణ చర్చలు

జగిత్యాల, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జమియత్ ఉలమా జగిత్యాల ప్రతినిధి బృందం ఎమ్మెల్సీ ఎల్. రమణ ను జగిత్యాలలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమణ ప్రతినిధి బృందం పలు ముఖ్యమైన సామాజిక మరియు ప్రజా సమస్యలపై చర్చించారు. పట్టణంలోని ప్రస్తుత పరిస్థితులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అసిఫ్ వసీం మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కీర్తిశేషులు బట్టు సుధాకర్ ప్రథమ సంవత్సరికం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ ఎల్. రమణ హాజరయ్యారు. పట్టణంలోని ఇటీవల ప్రారంభించిన అమ్మ కిచెన్ హోటల్ ను ఎమ్మెల్సీ ఎల్. రమణ సందర్శించిన సందర్భంగా హోటల్ యాజమాన్యం ఎమ్మెల్సీని శాలువతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెట్ట భట్టి నాయకులు పాల్గొన్నారు.





తెల్ల రేషన్ కార్డు ఉంటే చాలు.. కుటుంబ పెద్దను కోల్పోతే రూ.5 లక్షలు

- పేదలకు కొండంత భరోసా ఇచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం..

-పేదవాడి కన్నీరు తుడిచే గొప్ప పథకం.. కాంగ్రెస్ సర్కార్ కు ప్రజల జేజేలు..

-కాంగ్రెస్ జిల్లా నాయకులు మెరుగు సురేష్ గౌడ్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిది :

(తెలంగాణ పత్రిక) నవంబర్, 18

పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.5 లక్షల బీమా పథకం నేడు తెలంగాణలోని ప్రతి పేద కుటుంబానికి కొండంత భరోసాగా మారిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మెరుగు సురేష్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలపై ప్రశంసలు కురిపించారు.

పేదల పాలిట వరం:

ఈ పథకం నిజంగా పేదల పాలిట వరమని, గొప్ప పథకమని ఆయన అన్నారు. ఒక పేద కుటుంబంలో కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబం వీధిన పడే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకుంటుందన్నారు. ఇంతకంటే మానవతా పథకం మరొకటి లేదన్నారు.

లిగతానికి - నేటికి తేడా ఇదే:

గత 10 ఏళ్ల దీ=నా ప్రభుత్వ హయాంలో ఈ బీమా పథకం కేవలం భూమి ఉన్న రైతులకు, భూస్వాములకు మాత్రమే వర్తించేదని, భూమి లేని నిరుపేదలకు, కూలీలకు, రోజు కూలీలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని మెరుగు సురేష్ గౌడ్ విమర్శించారు. పేదలను పట్టించుకున్న నాథుడే లేడన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక పేదలందరికీ మేలు జరిగేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. ఇప్పుడు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని, రేషన్ కార్డు యజమాని దురదృష్టవశాత్తు చనిపోతే ఆ కుటుంబానికి వెంటనే రూ.5 లక్షలు అందుతాయని తెలిపారు.

ప్రజల జేజేలు:

రేషన్ కార్డు ఉంటే చాలు రూ.5 లక్షల భరోసా ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పేదల కష్టాల్లో అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ పథకం పట్ల ప్రజలు ఎంతగానో హర్షం వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి గారికి జేజేలు పలుకుతున్నారని మెరుగు సురేష్ గౌడ్ తెలిపారు.



వ్యవసాయ రంగంలో తెలంగాణకు జాతీయ గుర్తింపు

-కేంద్రం నుంచి రూ.1,087.64 కోట్ల ప్రత్యేక నిధులు.. దేశంలోనే తొలి స్థానంలో తెలంగాణ

-రైతుల సంక్షేమం, వ్యవసాయ సంస్కరణలకు దక్కిన ప్రోత్సాహకం

-రైతుల నమోదు, ఎరువుల పంపిణీలో లక్ష్యాలకు మించి పురోగతి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో సాధించిన ఘనత: మంత్రి తుమ్మల

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 18

హైదరాబాద్, నవంబర్ 18: రాష్ట్ర వ్యవసాయ రంగంలో తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతికి జాతీయ స్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. మూలధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందించే ప్రత్యేక ప్రోత్సాహక నిధుల్లో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి రాష్ట్రానికి మొత్తం రూ.1,087.64 కోట్ల నిధులు మంజూరై, పూర్తిగా విడుదలయ్యాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రభుత్వ సేవలను రైతులకు మరింత చేరువ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు ఈ గుర్తింపు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు.



వ్యవసాయ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి రైతుకు అందించడం వంటి చర్యలు రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చాయని తెలిపారు.

రైతుల నమోదు లక్ష్యాన్ని అధిగమించి రూ.422.64 కోట్లు

2025-26 ఆర్థిక సంవత్సరంలో రైతుల నమోదు కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి మించి రైతులకు గుర్తింపు సంఖ్యలను నమోదు చేయడం ద్వారా తెలంగాణ రూ.422.64 కోట్ల ప్రత్యేక కేంద్ర సహాయాన్ని సాధించింది. ఈ నిధులను కేంద్ర ప్రభుత్వం 2026 ఫిబ్రవరి 26న విడుదల చేసింది. ఎరువుల పంపిణీలో విజయవంతమైన అమలు.. రూ.665 కోట్ల ప్రోత్సాహకం 2026-27 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎరువుల విక్రయాల వ్యవస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల పంపిణీని విజయవంతంగా అమలు చేసినందుకు మరో రూ.665 కోట్ల ప్రోత్సాహక నిధులు మంజూరయ్యాయి. ఈ మొత్తాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆమోదించి మూడు విడతల్లో పూర్తిగా విడుదల చేసింది. మొదటి విడతలో రూ.175 కోట్లు, రెండో విడతలో రూ.165 కోట్లు, మూడో విడతలో రూ.325 కోట్లు రాష్ట్రానికి అందాయి.

అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టి కృషి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో వ్యవసాయ శాఖ చేపట్టిన కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాల సాధనకు కృషి చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి, సంచాలకులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని పేర్కొన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంలోనూ, వ్యవసాయ రంగంలో వినూత్న విధానాలను అమలు చేయడంలోనూ తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం నుంచి లభించిన రూ.1,087.64 కోట్ల ప్రోత్సాహకం రాష్ట్ర వ్యవసాయ రంగ పురోగతికి, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి లభించిన గుర్తింపుగా ఆయన అభివర్ణించారు.

లింగారావుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం

-లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి నవంబర్ 18 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం లింగారావుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో రేపు ఉదయం 10 గంటలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు మహిళా సంఘాలు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

జమేదారుబంజరలో తెలంగాణ రక్షణసేన విస్తృత ప్రచారం

-ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించిన సోడెం వెంకట్

-భూలక్ష్మి పథకంతో పాటు పంచజన్య పథకాల ప్రయోజనాలపై వివరణ



తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్18

దమ్మపేట: అశ్వారావుపేట నియోజకవర్గంలో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోడెం వెంకట్ ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని జమేదారుబంజర గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సోడెం వెంకట్ గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం వంటి కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోలో పొందుపరిచిన భూలక్ష్మి పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే పంచజన్య పథకాల లక్ష్యాలు, వాటి ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేశారు.

ప్రజల సమస్యలే ప్రధాన అజెండా

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వారి అభిప్రాయాలకు అనుగుణంగా మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తున్నట్లు సోడెం వెంకట్ తెలిపారు. ప్రతి కుటుంబానికి పార్టీ మేనిఫెస్టోలోని అంశాలు చేరాలనే లక్ష్యంతో గ్రామాల్లో ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు, అభిప్రాయాలను స్వీకరించి పార్టీ విధానాలను వివరించడమే ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

కోమలంచలో కల్తీకల్లు విక్రయాలపై దాడులు

-ఇద్దరు వ్యక్తులకు పరీక్షల్లో మత్తు పదార్థాలు పాజిటివ్. ముగ్గురిపై కేసులు నమోదు



నిజాంసాగర్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 18

ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం. నిజాంసాగర్ మండలం కోమలంచ గ్రామంలో కల్తీకల్లు విక్రయిస్తున్నారనే సమాచారంతో అధికారులు కల్లు దుకాణాలపై దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన రౌతు అంజాగౌడ్, రౌతు లక్ష్మాగౌడ్‌లకు సంబంధించిన దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కల్లు సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నమూనాలను పరీక్షించగా, మత్తు పదార్థాలకు సంబంధించిన పరీక్షల్లో పాజిటివ్‌గా వచ్చినట్లు ఎస్సై తెలిపారు. కల్లు విక్రయిస్తున్న పద్మశాలి కాశీరాంతో పాటు దుకాణాల యజమానులు రౌతు అంజాగౌడ్, రౌతు లక్ష్మాగౌడ్‌లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ వెల్లడించారు. కల్తీకల్లు విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బలం

GENERAL NEWS

చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ



రాయికల్ మండల నవంబర్ 18(తెలంగాణ పత్రిక):

రాయికల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాయికల్ మండలంలో మొత్తం 593 చేయూత పింఛన్లు మంజూరున్నా

వివరాలు

వితంతు పింఛన్లు: 290
దివ్యాంగుల పింఛన్లు: 106
కల్లుగీత కార్మికుల పింఛన్లు: 120
ఒంటరి మహిళల పింఛన్లు: 77

లబ్దిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ,గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు మరియు పంచాయతి కార్యదర్శి, గ్రామంలోని నాయుకులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని వరి కొనుగోలు కేంద్రం





ముధోల్:18నవంబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించక పోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం మాత్రం ఇంకా ప్రారంభానికి నోచుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యమా ఏర్పాట్లలో జాప్యమో తెలియక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రం అందుబాటులో లేకపోవడంతో ధాన్యాన్ని ఎక్కడ విక్రయించాలో తెలియక రైతులు ధాన్యాలు ఎండబెడుతున్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది.పంట చేతికొచ్చిన సమయంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడం రైతులకు ఇబ్బందులు కలిగిస్తోంది. మరోవైపు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముధోల్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

పోరండ్లలో 25 మందికి చేయూత పింఛన్లు మంజూరు

-అర్హులకు పింఛన్లు అందజేసిన గ్రామ ప్రజాప్రతినిధులు..!



జగిత్యాల రూరల్, తెలంగాణ పత్రిక,నవంబర్ 18:

జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సహకారంతో పోరండ్ల గ్రామంలో 25 మందికి చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. మంజూరైన పింఛన్లను గ్రామ సర్పంచ్ నక్క హరీష్, ఉపసర్పంచ్ మల్లేశం గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ నాగిరెడ్డి గంగారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలోని అర్హులకు పింఛన్లు మంజూరు చేయించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు గ్రామ ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులకు ఆర్థికంగా కొంత ఊరట లభించనుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.25 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు అందడంతో గ్రామంలో ఆనందం వ్యక్తమైంది.

వ్యాసరచన పోటీల్లో వల్మిడి విద్యార్థినికి రెండో స్థానం

-కూటికంటి శ్రీశాంతికి జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్



పాలకుర్తి నవంబర్ 18(తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో వల్మిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కూటికంటి శ్రీశాంతి ద్వితీయ స్థానం సాధించి ప్రతిభ చాటుకుంది. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకుంది.శ్రీశాంతి సాధించిన విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని కృషి, పట్టుదల అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీశాంతి విజయం పాఠశాలకు, వల్మిడి గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు.

టేకుమట్ల బ్యాంకుల్లో మధ్య దళారుల వ్యవస్థను రద్దు చేయాలి

-అధిక వడ్డీలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మధ్య దళారులు..

-సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:

(తెలంగాణ పత్రిక) నవంబర్ 18

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్, కాకతీయ గ్రామీణ బ్యాంకుల్లో దళారుల వ్యవస్థ కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మధ్య దళారుల వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో రైతులకు అందాల్సిన రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవల విషయంలో కొంతమంది మధ్య దళారులు జోక్యం చేసుకుంటూ రైతుల నుంచి అధిక వడ్డీలు, అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికే వ్యవసాయ పెట్టుబడుల కోసం ఆర్థిక ఇబ్బందులు



ఎదుర్కొంటున్న రైతులు, ఇటువంటి మధ్య దళారుల కారణంగా మరింత అప్పుల భారానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బ్యాంకుల ద్వారా నేరుగా సేవలు అందించాల్సిన అధికారులు, మధ్య దళారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. బ్యాంకులకు వచ్చే రైతులను దళారుల వద్దకు పంపకుండా, వారికి అవసరమైన రుణాలు, బ్యాంకింగ్ సేవలను పారదర్శకంగా అందించాలని సూచించారు. మధ్య దళారులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధిక వడ్డీల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించాలని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ బ్యాంక్, కాకతీయ గ్రామీణ బ్యాంకుల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బ్యాంకుల్లో మధ్య దళారుల జోక్యాన్ని పూర్తిగా అరికట్టాలని, రైతులకు నేరుగా బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు.చర్యలు తీసుకోకపోతే రైతుల సమీకరించి బ్యాంకుల ముందు ఆందోళన చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లొ సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు సంగి అంజయ్య సంగీరాజు గుర్రపు శంకర్ పాల్గొన్నారు

ప్రతి కుటుంబానికి జీవిత బీమా,పథకంను నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :

(తెలంగాణ పత్రిక) నవంబర్, 18

ప్రతి కుటుంబానికి జీవిత బీమా పథకం సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని, అదే సమయంలో అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డులలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబం నుంచి బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలతో దరఖాస్తులు సేకరించాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన ఏ ఒక్క కుటుంబం కూడా పథకానికి దూరం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానం, శిబిరాల వివరాలపై మీడియా, మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పథకం అమలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ అందేలా సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. సీఎస్ వీడియో కాన్ఫ5 అనంతరం ఐడీఓసీ నుంచి అదనపు కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పథకం అమలు, ప్రత్యేక నమోదు శిబిరాల ఏర్పాట్లు, లబ్ధిదారుల గుర్తింపు తదితర అంశాలపై



కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి, అర్హులైన కుటుంబాల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన సంపాదన సభ్యుల్లో ఒకరికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీతో పాటు మున్సిపాలిటీల పరిధిలో ప్రత్యేక నమోదు శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో శిబిరాల నిర్వహణ బాధ్యతను పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాలని, ప్రతి ఐదు శిబిరాలకు ఒక పర్యవేక్షణ అధికారిని నియమించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. రేషన్ దుకాణాల పరిధిలోని కుటుంబాల వివరాల ఆధారంగా అర్హులను గుర్తించి, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శిబిరానికి రోజువారీ నమోదు లక్ష్యాలను నిర్దేశించి, పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు సంబంధించి అందుబాటులో ఉన్న వివరాలతో ముందస్తుగా రూపొందించిన దరఖాస్తులను మండల స్థాయిలోనే ముద్రించి గ్రామ పంచాయతీలకు సకాలంలో అందించాలని తెలిపారు. రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాల నుంచి నిర్దేశిత దరఖాస్తుల ద్వారా వివరాలు సేకరించి నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. నమోదు సమయంలో ఆధార్ ఆధారిత ఓటీపీ లేదా బయోమెట్రిక్ ధ్రువీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఆన్‌లైన్ నమోదు పూర్తయిన అనంతరం దరఖాస్తు ప్రింట్‌పై లబ్ధిదారుని సంతకం తీసుకొని భద్రపరచాలని స్పష్టం చేశారు. ఖాళీ దరఖాస్తులపై ఎట్టి పరిస్థితుల్లోనూ సంతకాలు తీసుకోరాదని అధికారులను ఆదేశించారు. బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో నామినీ వివరాలు కీలకమని, వాటి నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావివ్వకూడదని కలెక్టర్ సూచించారు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను నమోదు చేసినప్పుడు వారికి కేటాయించే వాటాల మొత్తం 100 శాతం ఉండేలా చూడాలని, మైనర్లను నామినీలుగా పేర్కొన్న సందర్భాల్లో నిబంధనల ప్రకారం సంరక్షకుల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఒకే కుటుంబానికి వేర్వేరు ప్రాంతాల్లో రెండుసార్లు దరఖాస్తులు నమోదు కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నమోదు శిబిరంలో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, నిరంతర విద్యుత్, ఇంటర్నెట్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. శిబిరాలకు వచ్చే ప్రజలకు తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు కల్పించాలని, వృద్ధులు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పథకం అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, నమోదు విధానంపై గ్రామాలు, వార్డుల పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా నమోదు ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు, ప్రతి అర్హ కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, ఆర్డీఓ హరికృష్ణ, ముఖ్య ప్రణాళిక అధికారి కిష్టయ్య, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. మండల కేంద్రాల నుంచి మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రణాళిక మరియు గణాంక అధికారులు, మండల వ్యవసాయ అధికారులు,విద్యుత్తు శాఖ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ మంత్రి అడ్లూరి కి పాలాభిషేకం

-బుగ్గారంకు సహకార సంఘం మంజూరు పై రైతుల హర్షం

-బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సాగౌడ్



జగిత్యాల, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక): రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్ అన్నారు. బుగ్గారం మండల రైతుల చిరకాల కోరిక నెరవేరిందని బుగ్గారంకు ప్రత్యేక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాక్స్ మంజూరు కావడంతో మండల వ్యాప్తంగా రైతులు కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకు నాయకులు గురువారం బుగ్గారం చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ బుగ్గారం రైతుల చిరకాల కోరిక అయిన సొంత సహకార సంఘం ఏర్పాటు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇన్నాళ్లు ఇతర సంఘాలపై ఆధారపడిన మన రైతులకు ఇక సొంత సంఘం ద్వారా పంట రుణాలు ఎరువులు విత్తనాలు నేరుగా అందుతాయని తెలిపారు. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మండల రైతులు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య శేఖల్ల సర్పంచ్ పర్సా రమేష్ ఉప సర్పంచులు జంగ లావణ్య శ్రీనివాస్ నార్ల బుచ్చయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు కోడిమ్యాల రాజన్న నక్క గంగాధర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా





-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 18 నవంబర్

రాష్ట్రంలోని ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5 లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు, అవసరమైన సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పథకం అమలుకు జిల్లా అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని వివరించారు. పథకం విజయవంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, మండల స్థాయి అధికారులు, వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ఎస్ఓపిపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి అవసరమైన సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని గ్రామాలలో శిబిరాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, గ్రామాలలో ముందుగా నింపిన దరఖాస్తు ఫారాలను శిబిరాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హత కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , ముఖ్య ప్రణాళికా అధికారి సురేష్ , ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్‌లో పి ఎ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధర్మసాగర్, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):

రైతులకు మద్దతుగా ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలీయా ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొంతం కొమురమ్మ, పాలకవర్గ సభ్యులు మేకల సాంబరాజు, మాల్కిరెడ్డి మమత రణధీర్, ముజ్జు, చిలుక ప్రతిభ, జాలిగాపు కళ్యాణి శ్యామ్, బెల్లం ప్రేమ్ యాదవ్, పోలుమారి మౌనిక రణధీర్, పుట్ట లావణ్య ప్రదీప్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంటె సాంబరాజు, ఏసుమాముల డైరెక్టర్ ఎం.డి. సబెరా బేగం, యాసిన్ మియా, పీఏసీఎస్ డైరెక్టర్లు బొడ్డు లెనిన్, జంగా వీరయ్య, కార్యదర్శి పింగిలి రాజిరెడ్డి, పీపీసీ సెంటర్ ఇన్‌చార్జి బొడ్డు ప్రభుదేవ్ వంశీ, కార్యాలయ సిబ్బంది ఆవుల కుమారస్వామి, కలకోటి మురళీకృష్ణ, కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు, రైతులు, హమాలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్న పోలీసులు



-పోలీసులపై వాహన దారుడి దాడి

-కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని హైస్కూల్ సమీపంలో తెల్లవారుజామున ఈసంఘటన చోటుచేసుకుంది గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన హోంగార్డు బి మహిపాల్ (హెచ్ జి -1175) పోలీస్ కానిస్టేబుల్ ఈసీ -458 ఏ రమేష్‌లు పై అధికారుల ఆదేశాల మేరకు బ్లూకోట్ విధుల్లో భాగంగా టిసిజ09 పిసి 2260 నంబరు గల పోలీస్ ద్విచక్ర వాహనంపై పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న యూ 08 ఈకే 4981 నంబరు గల అశోక్ లేలాండ్ పికప్ వాహనం ఎల్లారెడ్డిపేట పోలీసుల ఆపే ప్రయత్నాలను లెక్కచేయకుండా లింగన్నపేట గ్రామం వైపు వస్తున్నట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ నుండి సమాచారం అందడంతో, వారు లింగన్నపేట హైస్కూల్ సమీపంలో వాహనాన్ని అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నారు అదే సమయంలో పికప్ వాహనం అక్కడికి చేరుకోగా, పోలీసు సిబ్బంది వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పికప్ వాహన డ్రైవర్‌ను పోలీసు సిబ్బందిపైకి వాహనాన్ని నడిపించి ఢీకొట్టాలని ప్రేరేపించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పికప్ వాహన డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా వాహనాన్ని వేగంగా పోలీసు సిబ్బందిపైకి నడపగా, హోంగార్డు మహిపాల్ పక్కకు తప్పించుకున్నారు. అయితే ఏ రమేష్‌ను పికప్ వాహనం బలంగా ఢీకొట్టి, అతనిపై నుంచి వెళ్లడంతో కుడి చేయి కుడి కాలికి గాయాలయ్యాయి. వెంటనే గాయపడిన కానిస్టేబుల్‌ను 108 అంబులెన్స్ ద్వారా ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పికప్ వాహన డ్రైవర్ సూర లక్ష్మణ్ (ఎల్లారెడ్డిపేట మండలంలోని కోరుట్లపేట గ్రామం) పికప్ వాహన యజమాని వేముల విజయ్ ఆలకుంట మధు (ఇద్దరూ గొల్లపల్లి గ్రామానికి చెందినవారు)ల ప్రమేయం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది ఈ ఘటనపై గంభీరావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై వాహనంతో దాడి చేయడం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం తీవ్రమైన నేరమని పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారితో పాటు, ఇలాంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ హెచ్చరించారు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా దాతృత్వ హస్తం



-నర్మెట్ట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ

నంగునూరు, నవంబరు 18(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ప్రోత్సాహానికి దాతలు అందించే సహకారం ఎంతో విలువైనదని నర్మెట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ అన్నారు. విద్యార్థులపై మమకారంతో గ్రామానికి చెందిన మోతకాని అశోక్ రూ.5 వేల విలువైన గుర్తింపు కార్డులను విద్యార్థులకు పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్ మాట్లాడుతూ.. మోతకాని అశోక్‌కు ప్రభుత్వ పాఠశాలల విద్యావ్యవస్థపై ఎంతో నమ్మకం ఉందని చెప్పారు. తన ముగ్గురు కుమారులను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారని తెలిపారు. ఇతర తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ, తమ పిల్లలను పాఠశాలలో చేర్పించేలా ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ లింగంపల్లి రజిత కుమార్ పాల్గొని దాత మోతకాని అశోక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సేవాభావంతో ముందుకొచ్చిన దాతలను అభినందిస్తూ, సమాజ అభివృద్ధిలో ఇటువంటి సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, దాతలు తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, బాలరాజు, మల్లేశం, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు తహసిన్ సుల్తానా, హర్షద్, జి. లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు : ఆయుష్ నోడల్ ఆఫీసర్ శేఖర్



కరీంనగర్ జిల్లా నవంబర్ 18 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ పట్టణంలోని కొత్తపల్లి పి హెచ్ సి హాస్పిటల్ సమీపంలో 33 గుంటల స్థలంలో 50 పడకల ఆయుష్ ఆసుపత్రి నిర్మాణం జరగనుంది త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని శేఖర్ తెలిపారు ఇట్టి భవన నిర్మాణానికి 15 కోట్ల రూపాయలు మంజూరు కాగా ఇందులో 7.50 లక్షలు నిధులు విడుదల అయినట్లు ఆయుష్ నోడల్ ఆఫీసర్ శేఖర్ తెలిపారు ఆయుష్ భవన నిర్మాణం చేయుటకు ఇంజనీరింగ్ అధికారులు మరియు ఆయుష్ వైద్యాధికారులు ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ను కలిసి ఆయుష్ భవన నిర్మాణ పనుల పై చర్చించారు

బీసీ సంక్షేమ సంఘం నిర్మాణ బలమే..బీసీల రాజ్యాధికారానికి సోపానం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్, 18

బీసీ సంక్షేమ సంఘం నిర్మాణ బలమే బీసీల రాజ్యాధికారానికి సోపానమని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో బీసీ సంక్షేమ సంఘ నిర్మాణాన్ని రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు బలంగా నిర్మించడం ద్వారానే, అన్ని స్థాయిలలో బీసీల రాజ్యాధికార సాధన సాధ్యమన్నారు. రాజకీయేతర మూలాలు బలంగా లేకపోతే, రాజకీయంగా విజయం సాధించలేమన్నారు. మాన్యశ్రీ కాన్షీరామ్ మెథడాలజీని ఆయన గుర్తుచేశారు. ముందుగా మన సంఘ నిర్మాణాన్ని అన్ని స్థాయిలలో విస్తృత పరుచుకోవాలన్నారు. అందుకు నిరంతరం బీసీ కులాల ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అవసరాలు, ఆకాంక్షల మేరకు సంఘ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలన్నారు. పలు జాతీయ, రాష్ట్రస్థాయి సమస్యలపై, ఉన్నత స్థాయి కమిటీలు ఇచ్చే ఉద్యమ పిలుపులందుకొని తమ ప్రాంత బీసీ సమాజాన్ని చైతన్యపరిచి ఎప్పటికప్పుడు పోరాటాలకు సిద్ధపరచాలన్నారు. మన సంఘ నేతృత్వంలో ఏ స్థాయి ఉద్యమాలు, పోరాటాలనైన విజయవంతం చేయాలంటే, అన్ని స్థాయిలలో సంఘ నిర్మాణం పటిష్టంగా ఉండాలన్నారు. గ్రామ, వార్డు, డివిజన్ స్థాయిలలో వాడవాడలా బీసీ జెండాలు ఎగిరేలా, సంఘం ఏజెండాను ప్రతి బీసీ గుండెకు చేర్చేలా కృషి చేయాలని, ఇప్పటివరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు మన సంఘం పోరాడి సాధించిన విజయాలను బీసీ సమాజానికి చేరవేసి, చైతన్యపరిచి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల సమస్యల పరిష్కారానికై విస్తృత ప్రచారం కల్పిస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా సంస్థలన్నింటికీ ఈ సందర్భంగా వేముల మహేందర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి కానుగుల దశరథం అల్లుడు విష్ణు మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



కల్వకుర్తి నవంబర్ 18 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి కానుగుల దశరథం అల్లుడు విష్ణు మరణించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా మరియు ఆమనగల్ పిఎసిఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి. విష్ణు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కానుగుల దశరథం ని మరియు విష్ణు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్ మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్ చెన్నకేశవులు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ తాలూకా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు జూలపల్లి శ్రీనివాస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐజేయూ కౌన్సిల్‌లో తిరుపతి నాయక్, జాకట రాకేష్‌కు చోటు





మేడ్చల్ తెలంగాణ పత్రిక 18

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ, తెలంగాణ కౌన్సిల్ సభ్యులుగా ఇద్దరు జర్నలిస్టులు ఎంపికయ్యారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా తిరుపతి నాయక్ మాలోత్, తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మేడ్చల్ జిల్లాకు చెందిన జాకట రాకేష్ ఎంపికయ్యారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన గౌరవం కోసం పనిచేస్తున్న ఐజేయూలో వీరికి అవకాశం లభించడంపై జర్నలిస్టు వరాల్లో హర్షం వ్యక్తమైంది. పలువురు జర్నలిస్టు నాయకులు, సహచరులు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్, జాకట రాకేష్ మాట్లాడుతూ తమపై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, యూనియన్ సలహాదారు క్రాంతి కిరణ్‌తో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, సంఘటిత ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు గౌరవించుకోవాలి: లావుడ్యా భాస్కర్



పాలకుర్తి నవంబర్ 18(తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పింఛన్ మంజూరు పత్రాల కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్ వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించిన పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల పేరుతో రాజకీయ స్వార్థం తగదు ఎమ్మెల్యే కి బహిరంగ క్షమాపణచెప్పాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను గౌరవించడం మంచి సంప్రదాయం. అలాంటి గౌరవప్రదమైన కార్యక్రమంలో గుడికుంట తండా సర్పంచ్ బానోత్ మహేందర్ వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించదగినదని పాలకుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్ పేర్కొన్నారు.ఒక గ్రామానికి సర్పంచ్ బానోత్ మహేందర్ వ్యవహరించిన తీరు ప్రజాప్రతినిధుల హుందాతనానికి విరుద్ధంగా ఉందని భాస్కర్ నాయక్ అభిప్రాయపడ్డారు. గిరిజనుల పేరుతో రాజకీయాలు చేయడం కంటే గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయాలని, గిరిజన ప్రజలకు నిజమైన న్యాయం చేయాలంటే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని భాస్కర్ నాయక్ సూచించారు.

పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

-డీటీఎఫ్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి డిమాండ్



ఇల్లంతకుంట, నవంబర్ 18 తెలంగాణ పత్రిక

పీఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని, సీపీఎస్ ను రద్దు చేయాలని డీటీఎఫ్ ఇల్లంతకుంట మండల శాఖ అధ్యక్షుడు తూముకుంట నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో సంఘ బాధ్యులు మాట్లాడుతూ. గత మూడేళ్లుగా పీఆర్సీ పెండింగ్ లో ఉందని, వెంటనే అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు విడతల డీఏలను విడుదల చేయాలని, ఈహెచ్ఎస్ లో లోపాలను సవరించి పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని కోరారు.జీవో నంబర్ 25ను సవరించాలని, ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి పాఠశాలలను బలోపేతం చేయాలని, సీపీఎస్ ను వెంటనే రద్దుచేసి ఓపీఎస్ ను అమలు చేయాలని, 190 జీవోను అమలు చేయాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు టి. నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్, పూర్వ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎ. రాజేశ్వరరావు, డి. శ్రీహరి, ఆర్. రామేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ బాధ్యులు కె. రామకృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడ్డం పెంచుకొని కేటీఆర్ యాత్ర చేస్తే ప్రజలు నమ్మరు

-కేటీఆర్ కు కంచుకోట కాదు మంచుకోట కానుంది

-కే టీ ఆర్ దోపిడీ బండారం బట్టబయలు

-యాత్ర లో దోచుకొని దాచుకున్న సొమ్ము గురించి చెప్పాలి

-సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 18

కేటీఆర్ తను అనుకుంటున్న సిరిసిల్ల కంచుకోట మంచుకోట అయిందని అతను అధికారం లో ఉన్నప్పుడు ప్రజల సొమ్ము దోచుకొని దాచుకున్నారని కాంగ్రేస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి అన్నారు,బుధవారం రోజున గంభీరావు పేట మండలం కొత్తపల్లి, కోళ్లమద్ది, లింగన్నపేట గ్రామాలలో పలు కార్యక్రమాలాల్లో కే కే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు, అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు, మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటే లక్ష్యం గా విద్యార్థులు ఆత్మ త్యాగం చేసుకున్నారని వారి ఆశయాలకు అనుగుణంగా లక్ష ల ఉద్యోగ నియామకాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు, మహిళలకు వడ్డీ లేని పది లక్షల వరకు రుణాలను ఇస్తూ వివిధ వ్యాపారాల లో ప్రాధాన్యత ఇస్తూ కోటి మంది మహిళలను కొటేశ్వరులను చేసే ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు, హాస్టల్ చార్జెస్ పెంచి విద్యార్థులకు నాన్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు, చరిత్ర లో నిలిచి పోయే ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం ఈ ప్రభుత్వం రేపు ప్రకటిస్తున్నదని మహేందర్ రెడ్డి అన్నారు, గత పది సంవత్సరాల అధికారం లో కే టీ ఆర్ సిరిసిల్ల జిల్లాలో తన అనుచరులకు తొమ్మిది వేయిల ఎకరాల ప్రభుత్వ భూమినీ అన్యాక్రాంతం చేసి అప్పచెప్పాడని అంత కంటే ఎక్కువ సిరిసిల్ల కు కే టీ ఆర్ ఒరగబెట్టింది ఏమీ లేదని మహేందర్ రెడ్డి ఆరోపించారు, కే టీ ఆర్ గడ్డం పెంచుకొని ఏ యాత్ర చేసినా ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు, కే టీ ఆర్ గతం లో నేనే మంత్రి, ముఖ్యమంత్రినీ అని చెప్పుకొని ఈ ప్రాంత 9 వ ప్యాకేజి పనులు పండబెట్టి డ్రగ్స్, ఇసుక, బట్టల మాఫియాలను కే టీ ఆర్ ప్రోత్సహించారన్నారు , సిరిసిల్ల బహిరంగ సభలో కే టీ ఆర్ బాగోతాన్ని సీఎం రేవంత్ రెడ్డి బట్ట బయలు చేసాడని అందుకు ఆధారాలుగా ఆ కుటుంబశీ అక్రమంగా సంపాధించిన కు సంబంధించిన జన్వాడా, ఎర్రవెల్లి, రంగనాయక, హిమాయత్ సాగర్, దక్కన్ సరాయు ఫైవ్ స్టార్ హోటల్సే నిదర్శనం అని మహేందర్ రెడ్డి అన్నారు, రేపటి సిద్దిపేట సీఎం రేవంత్ రెడ్డి సభలో హరీష్ రావు బాగోతం బట్ట బయలు అవుతున్నదని ఈ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఇంకా కే టీ ఆర్ మోచేతి నీళ్లకు ఆశపడి ఉంటారా లేదా ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తో కలిసివాస్తారా అని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తేల్చుకోవాలని మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ చైర్మన్ హామీద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు, పాక్స్ చైర్మన్ వెంకటి నాయకులు మేడ భాస్కర్, అజ్మీరా భాస్కర్ నాయక్, గోపాల్ రెడ్డి, గంగి స్వామి, ఎలుక రాజు, శ్రీనివాస్ రెడ్డి, రాయనర్సు, ఒరగంటి నర్సింలు ,నుశ్రత్, రాజారాంరెడ్డి, కిషన్,రాజం, అంజగౌడ్, రవి, రాజు,లక్సమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు,

మునుగోడుకు నిధులు ఆపితే మరో కురుక్షేత్రమే..!

సొంత ప్రభుత్వానికే ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హెచ్చరిక కొడంగల్‌కు ఇచ్చినట్లు మునుగోడుకూ ఇవ్వాలని డిమాండ్..

అభివృద్ధికి నిధులు ఆపితే మరో కురుక్షేత్రం సృష్టిస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నియోజకవర్గంలో బుధవారం జరిగిన పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, నిధుల కేటాయింపులో వివక్ష జరుగుతోందంటూ సొంత పార్టీ ప్రభుత్వంపైనే తీవ్ర విమర్శలు చేశారు.

"నిధులు అడిగితే తప్పేంటి?"

మునుగోడు ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ తాను ఉంటానని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.1,500 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినా నిధులు విడుదల కావడం లేదన్నారు. బిల్లులు రాక రోడ్డు పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయని, కాంట్రాక్టర్లు పనులు మధ్యలోనే వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కోసం ఉప ముఖ్యమంత్రి చుట్టూ తిరిగి అలసిపోయానని చెప్పారు. ఫ్లోరైడ్ బాధిత మునుగోడులో చెరువులు, కుంటల మరమ్మతుకు రూ.500 కోట్లు కూడా కేటాయించకపోవడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. పార్టీ అంతర్గత సమావేశాల్లో ఇచ్చిన వినతిపత్రాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

కొడంగల్‌కు ఇచ్చినట్లే మునుగోడుకూ ఇవ్వాలి

కొడంగల్‌కు రూ.10 వేల కోట్లు, అవసరమైతే రూ.20 వేల కోట్లు తీసుకెళ్లినా తనకు అభ్యంతరం లేదని, కానీ మునుగోడుకు నిధులు అడిగితే ఎందుకు ఆగ్రహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కొన్ని ప్రాంతాలకే నిధులు కుమ్మరించినట్లు, ఇప్పుడు తెలంగాణ అంటే కేవలం కొడంగల్, మధిర మాత్రమే కాదని వ్యాఖ్యానించారు. నిధుల విషయంలో నిలదీస్తే "పండబెట్టి తొక్కుతా" అనేలా మాట్లాడటం ఒక ముఖ్యమంత్రికి తగదని ఆయన హితవు పలికారు.

"పదవులు ముఖ్యం కాదు"

తనకు మంత్రి పదవి ఇవ్వకపోయినా ఇబ్బంది లేదని, నియోజకవర్గానికి అవసరమైన నిధులు మాత్రం విడుదల చేయాలని కోరారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదని, ఎవరి ఇళ్ల చుట్టూ తిరగనని స్పష్టం చేశారు. మునుగోడుకు సాగునీరు తీసుకొచ్చి 3 లక్షల ఎకరాలకు నీరు అందించడమే తన లక్ష్యమని ప్రకటించారు..

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు రంగం సిద్ధం

ఈ నెల 23, 24, 25 తేదీల్లో భేటీ అయ్యే అవకాశం డీలిమిటేషన్ మహిళా రిజర్వేషన్ బిల్లులపై కీలక నిర్ణయం..

రాష్ట్రాల స్థానాలను 50 శాతం పెంచే ఫార్ములా

ప్రతి రాష్ట్రానికి ఉన్న లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచే ఫార్ములాపై ప్రభుత్వం పరిశీలన చేస్తోంది. ఈ విధానంలో రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తి మారదు. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను తగ్గించడమే దీని ముఖ్య ఉద్దేశం. జనాభా పెరుగుదల ఆధారంగా సీట్లు కేటాయిస్తే తమ ప్రాతినిధ్యం తగ్గుతుందని దక్షిణాది రాష్ట్రాలు ఇంతకాలం అభ్యంతరం వ్యక్తం చేస్తూ వచ్చాయి.

లోక్‌సభ బలం 850కి పెంపు

ప్రతిపాదిత రాజ్యాంగ సవరణ ప్రకారం లోక్‌సభ గరిష్ఠ సభ్యుల సంఖ్యను ప్రస్తుత 543 నుంచి 850కి పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనివల్ల చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు మార్గం సుగమం అవుతుందని కేంద్రం చెబుతోంది. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమల్లోకి తేవాలన్నదే లక్ష్యం.

మూడింట రెండొంతుల మెజారిటీ కీలకం

రాజ్యాంగ సవరణ కావడంతో ఈ బిల్లుకు లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. అంటే 361 ఓట్లు రావాలి. తమకు అవసరమైన బలం ఉందని, అవసరానికి మించి 15 నుంచి 18 ఓట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. గత ఏప్రిల్ 17న లోక్‌సభలో జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. అవసరమైన మెజారిటీ దక్కకపోవడంతో అది వీగిపోయింది. ఈసారి మద్దతు కూడగట్టేందుకు కేంద్రం ప్రతిపక్ష పార్టీలతోనూ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

ప్రతిపక్షాల అభ్యంతరాలు

మహిళా రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మహిళా రిజర్వేషన్



అంశాన్ని అడ్డం పెట్టుకుని డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలని కేంద్రం చూస్తోందని వారు ఆరోపిస్తున్నారు. గత ఏప్రిల్‌లో లాగే ఈసారి కూడా ఈ బిల్లులు వీగిపోతాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తేదీలపై అధికారిక ప్రకటన రాలేదు ప్రత్యేక సమావేశాల తేదీలు, వ్యవధిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అధికారిక ప్రకటన చేయలేదు. నిబంధనల ప్రకారం ప్రస్తుత సమావేశాలనే పొడిగించాలంటే కనీసం రెండు రోజుల నోటీసు ఇవ్వాలి. కొత్త సమావేశాలు ఏర్పాటు చేయాలంటే కనీసం 14 రోజుల నోటీసు అవసరం...

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోలీస్, జీహెచ్ఎంసీ అధికారులు

హైదరాబాద్, నవంబర్ 18 (జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక):





జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, నియోజకవర్గ పరిధిలోని పోలీస్ శాఖ అధికారులు, జీహెచ్ ఎంసీ అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అధికారులు ఆకాంక్షించారు. అధికారులు తనపై చూపిన అభిమానానికి, ఆత్మీయంగా అందించిన జన్మదిన శుభాకాంక్షలకు ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

ఓదెల మండల కేంద్రానికి నిత్యం బస్సులు నడపాలి

-రవాణా సౌకర్యం లేక ప్రజల అవస్థలు.. ఉదయం వచ్చిన వారు సాయంత్రం వరకు నిరీక్షణ

ఓదెల/నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

ఓదెల: సముద్రంలో నడిదీవి గడ్డలా ఓదెల మండల కేంద్రం మారిందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి నిత్యం వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం వేళల్లో మండల కేంద్రానికి చేరుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో, కోర్టులో తమ పనులు ముగించుకున్నప్పటికీ తిరిగి వెళ్లేందుకు బస్సులు అందుబాటులో లేకపోవడంతో సాయంత్రం వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వృద్ధులు, మహిళలు, రైతులు, కూలీలు, ఇతర సామాన్య ప్రజలు ప్రయాణ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో కనీసం భోజన వసతులు కూడా సక్రమంగా లేకపోవడంతో బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. కాల్వ శ్రీరాంపూర్, జమ్మికుంట ప్రాంతాలకు వెళ్లే బస్సులను ఓదెల మండల కేంద్రం మీదుగా నడిపిస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని



స్థానికులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల ప్రభుత్వ కార్యాలయాలకు, కోర్టుకు వివిధ పనులపై వచ్చే వారికి రవాణా ఇబ్బందులు తొలగడంతో పాటు సమయం, డబ్బు ఆదా అవుతాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఓదెల మండల కేంద్రానికి నిత్యం బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కాల్వ శ్రీరాంపూర్--సుల్తానాబాద్ వెళ్లే బస్సులు పెగడపల్లి ఓదెల తారకరామ కాలనీ కొలనూరు మీదుగా సుల్తానాబాద్ కు వెళ్లే విధంగా నిత్యం వెళ్లే బస్సులను ఈ రూట్లో నడపాలని అదేవిధంగా జమ్మికుంట నుండి సుల్తానాబాద్ కు వెళ్లే బస్సు సర్వీసులు పోత్కపల్లి .. కొమిర..ఓదెల. మడక మీదుగా నడిపించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపర చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలా నిత్యం బస్సులను ఓదెల మండలానికి వచ్చే విధంగా చేస్తే ప్రయాణ సౌకర్యం కలుగుతుందని

ఆలయానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం

జిల్లాలోనే అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తుల రద్దీ కూడా పెరుగుతదని అంతేకాకుండా ఓదెల రైల్వే స్టేషన్లో వివిధ ఎక్స్ప్రెస్ దిగి సుదూర ప్రాంతాలకు మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు అంతేకాకుండా కాల్వ శ్రీరాంపూర్ సుల్తానాబాద్ జమ్మికుంట వెళ్లే వాళ్లకు సౌకర్యంగా ఉంటదని ప్రజలు పేర్కొంటున్నారు అంతేకాకుండా మండలంలో ఎస్బిఐ బ్యాంకు కోర్టు తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఉండడం తెలిసిందేనని కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు కూడా రవాణా సౌకర్యం కలుగుతుందని అంతేకాకుండా నిత్యం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కలుగుతూ ఉందని దీనిపై ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు దృష్టి పెట్టి ఈ రవాణా సౌకర్యం కల్పించాలని మండలానికి వచ్చే ప్రజలు మరియు మండల ప్రజలు కోరుతున్నారు

చేనేత పింఛన్ల మంజూరులో జగిత్యాల జిల్లాకు అన్యాయం

-2,300 మందికి పైగా దరఖాస్తులు.. కేవలం 100 మందికే పింఛన్లు మంజూరు చేయడంపై పొట్టవత్తిని సతీష్ ఆవేదన.

జగిత్యాల జిల్లా,తెలంగాణ పత్రిక, నవంబర్ 18.

జగిత్యాల జిల్లాలో చేనేత కార్మికుల పింఛన్ల మంజూరు విషయంలో తీవ్ర అసమానతలు చోటుచేసుకుంటున్నాయని పొట్టవత్తిని సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన చేయూత పింఛన్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరాలని ఆయన కోరారు.జిల్లాలో చేనేత కార్మికుల పింఛన్ల కోసం 2,300 మందికి పైగా దరఖాస్తు చేసుకోగా, కేవలం 100 మందికి మాత్రమే పింఛన్లు మంజూరైనట్లు సమాచారం ఉందని తెలిపారు. మిగిలిన దరఖాస్తుదారుల పరిస్థితి ఏమిటి? వారిలో అర్హులైన వారు ఎంతమంది? దరఖాస్తులు ఎందుకు పెండింగ్లో ఉన్నాయి? అనే విషయాలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవితాంతం మగ్గం ముందు కష్టపడి పనిచేస్తూ వస్త్రాలకు గుర్తింపు తీసుకొచ్చిన చేనేత కార్మికులు వృద్ధాప్యంలో కనీస ఆర్థిక భరోసా కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని పేర్కొన్నారు. పింఛన్ అనేది చేనేత కార్మికులకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు ఎంతో కీలకమైన ఆధారమని అన్నారు. జగిత్యాల జిల్లాలో వచ్చిన దరఖాస్తుల పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని, మంజూరైన, తిరస్కరించిన, పెండింగ్లో ఉన్న దరఖాస్తుల వివరాలను వెల్లడించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని, అవసరమైతే అదనపు కోటా, నిధులు కేటాయించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు, జిల్లా కలెక్టర్ తక్షణమే పరిశీలించి అర్హులైన చేనేత కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే చేనేత కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమం చేపడతామని పొట్టవత్తిని సతీష్ హెచ్చరించారు.100 మందికి కాదు,అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలి.ఇదే తమ ప్రధాన డిమాండ్ అని స్పష్టం చేశారు.



ఎగువ మానేరు జలాశయం నుండి నీటి విడుదల చేయాలి



-మండలంలో కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల రైతుల రబీ పంట సాగు కోసం ఎగువ మానేరు జలాశయం నిండుగా ఉన్న చెరువుల నుండి నీటిని విడుదల చేయాలని గంభీరావుపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండల రైతులు ఎగువ మానేరు చెరువులు ప్రస్తుతం ఎగువన కురిసిన వర్షం వల్ల నీటితో నిండి ఉన్నాయి. కావున రబీ పంటకు నీటిని విడుదల చేయాలి. కొన్ని వర్షాభావ పరిస్థితుల వల్ల, చెరువులు, కుంటల్లో ఆశించిన స్థాయిలో నీరు లేకపోవడం వల్ల రైతులు రబీ పంటల సాగుపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతుల కష్టాలను, వ్యవసాయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు కోసం మహా ధర్నా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ క్రింది డిమాండ్లను మీ ద్వారా తెలియజేస్తున్నాము.

కోడి రమేష్ మాట్లాడుతూ మా ప్రధాన డిమాండ్లు:

గంభీరావుపేట మండలంలోని రైతులకు రబీ పంట సాగు కోసం ఎగువ మానేరు జలాశయం మరియు నిండుగా ఉన్న కొన్ని చెరువుల నుండి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలి. రైతులకు రబీ పంటల సాగుకు నీటి కొరత లేకుండా చూడాలి. ఒకవేళ సాగునీటిని విడుదల చేసే పరిస్థితి లేకపోతే గంభీరావుపేట మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి.

రైతులకు కరువు పరిహారం:

పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో ఉన్న రైతులకు పంట నష్టపరిహారం,



ఇన్పుట్ సబ్సిడీ, కరువు సహాయక నిధులు అందించాలి. పంట రుణాలపై వెసులుబాటు: సాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు బ్యాంకు రుణాల చెల్లింపుల విషయంలో తగిన గడువు, అవసరమైన వెసులుబాటు కల్పించాలి. ??ప్రత్యేక అధికారుల బృందంతో క్షేత్రస్థాయి పరిశీలన, మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ పరిస్థితులు, చెరువుల్లో నీటి నిల్వలు, సాగునీటి అవసరాలపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించాలి.

మా విజ్ఞప్తి ఒక్కటే....

వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న గంభీరావుపేట మండల రైతులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదు. రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసే పరిస్థితుల్లో సాగునీరు అందకపోతే వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి ఎగువ మానేరు నుండి మరియు చెరువుల నుండి సాగునీటిని విడుదల చేసే చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో గంభీరావుపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సహాయాన్ని అందించాలి. రైతు కన్నీరు ప్రభుత్వానికి శాపం కాకూడదు. రైతు బతికితేనే రాజ్యం బతుకుతుంది. రైతు సంక్షేమమే దీజీవో లక్ష్యం. ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకొని గంభీరావుపేట మండల రైతులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ తరఫున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ బండ దేవయ్య సర్వోత్తమ్ నర్సింలు గణేష్ రెడ్డి దుర్గేష్ యాదవ్ గంట అశోక్ ఆంజనేయులు దేవేందర్ యాదవ్ తిరుపతి నర్సింలు శ్రీనివాస్ చంద్రం యాదవ్ ప్రభాకర్ సుదర్శన్ వైవీ సంజీవరెడ్డి శ్రీనివాస్ శంకర్ నర్సింలు స్వామి శ్రీనివాస్ నవీన్ దేవేందర్ నర్సింలు మహేష్ శంకర్ శ్రీనివాస్ చంద్రం రైతులు టి మల్లేష్ యాదవ్ దేవయ్య దేవరాజు పాల్గొన్నారు.

చంద్రధన గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం

-గ్రామ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి

కల్వకుర్తి నవంబర్ 18 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం చంద్రదాన గ్రామ పంచాయతీ ఆవరణలో రేపు 10 గంటలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ వార్డు సభ్యులు మాజీ ప్రజాప్ర తినిధులు యువజన నాయకులు మహిళా సంఘాలు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని గ్రామ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి తెలిపారు.

మహేంద్ర పై దాడిని ఖండించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి నవంబర్ 18(తెలంగాణ పత్రిక):



జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం గిరిజన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్పై జరిగిన దాడిని ఖండించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటివని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించేది లేదు ఈ ఘటనపై దర్యాప్తు జరిపి దుండగులను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోతే సామాన్య గిరిజనుల, ప్రజల పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి బాధితుడైన గిరిజన సర్పంచ్కు తక్షణమే న్యాయం చేయాలి. గిరిజన ప్రజాప్రతినిధిపై దాడి ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి న్యాయం చేయాలని.

కమ్మునూర్ లో చేయూత పింఛన్ పత్రాలు అందజేసిన సర్పంచ్ తోట శ్రీనివాస్



బీరుపూర్, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కమ్మునూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ లబ్ధిదారులకు నూతన పెన్షన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా ఎవరికైనా పెన్షన్లు రానివాల్లు ఉంటే వారికి కూడా పెన్షన్లు అందే విధంగా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

జగిత్యాల రైతులు చలి గల్ మార్కెట్ యార్డ్ కు ధాన్యాన్ని తరలించాలి

జగిత్యాల, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పరిసర ప్రాంత పరిధిలోని సమస్త రైతు సోదరులకు తెలియచేయునది ఏమనగా ప్రస్తుత వానాకాలం సీజన్ దాన్యం ఉత్పత్తులు అధికంగా రావడంతో జగిత్యాల మార్కెట్ యార్డు స్థలం చాల తక్కువగా ఉన్నదున దాన్యం ఎగుమతులకు మరియు దిగుమతులకు ప్రస్తుత స్థలం సరిపోకపోవడంతో చెల్ గల్ మార్కెట్ యార్డు 30 ఎకరాలతో విశాలంగా ఉన్నందున రైతులకు వ్యాపారస్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినందున రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని రైతులు తమ యొక్క ఉత్పత్తుల ను అమ్ముకొనుటకు వీలుగా ప్రతి రోజు మార్కెట్ క్రయవిక్రయాలు జరిపించుటకు గాను జగిత్యాల మార్కెట్ యార్డును చెలగల్ మార్కెట్ యర్డునకు తరలించటం జరిగిందని బుధవారం నుండి మార్కెట్ క్రయవిక్రయాలు అన్ని కూడా చలిగల్ మార్కెట్ నందు నిర్వహించబడును. కావున రైతు సోదరులందరూ మీ యొక్క దాన్యం సరుకులను చలిగల్ మార్కెట్ యార్డునకు తీసుకురావాలని రైతులు జగిత్యాల మార్కెట్ కమిటీ వారికి సహకరించగలరని జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి రైతులకు ఒక ప్రకటనలో తెలియజేశారు .

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

GENERAL NEWS

ఇరుముడి అంటే ఏమిటి దాని అంతరార్థము ఏమిటి

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి, నవంబర్ 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇరుముడి అంటే రెండుముడు లనియు, ముడుపులని అర్థం. ఇరుముడిలోని మొదటి భాగ ము లో నేతితో నింపిన కొబ్బరి కాయ, పసుపు, అగరువత్తులు, సాంబ్రాణి, వత్తులు, తమల పాకులు,పోకవక్కలు, నిమ్మపండు, బియ్యం, పెసరపప్పు,అటు కులు, మరమరాలు, పై పెంకు నూరినకొబ్బరికాయలుమూడుపెడతారు.రెండవ భాగము లో ప్రయాణానికి కావలసిన బియ్యం, ఉప్పు, మిరపకాయ లు, పప్పు, నూనె వగైరాలు జాకెట్ ముక్కలు పెడతారు. భక్తి,శ్రద్ధ" అనే రెండు భాగము లు కలిగిన ఇరుముడిలో భక్తి అనే భాగమునందు ముద్ర కొబ్బరికాయ కలిగిన ముద్ర సంచిని ఉంచి, శ్రద్ధ అనే రెం డవ భాగంలో తాత్కాలికంగా ఉప యోగించే ద్రవములను పెడతారు.భక్తి, శ్రద్ధలు ఎక్క డైతే ఉంటాయో అక్కడే ఓం కారం ఉంటుందన్న నిజానికి నిదర్శనంగా ఇరుముడిని ఓం కారమనే త్రాటితో బిగించి కడ తారు.ముద్ర సంచిలోగురుస్వా మి గారు మూడుసార్లు బియ్య ము వేయటంవలన యాత్రా సమ యములో మూడు విధ ములైన విఘ్నములు అనగా, మెరుపులు, వర్షము, వడగం డ్లు వంటివి ఆధిభౌతిక విఘ్ను ము భూకంపములు, అగ్నిప్ర మాదములు, వరదలు వంటి వి ఆధ్యా త్మిక విఘ్నము జడ త్వము, భక్తిశ్రద్ధలు సన్నగి ల్లు ట, కామక్రోధాది అరిషడ్వర్గ ములు చుట్టు ముట్టుటలను అతిక్రమించవచ్చునని భక్తుల నమ్మకము.ఇంటి ముందు కొబ్బరికాయ కొట్టి, ఇరుముడి కట్టించుకు న్న తరువాత మళ్ళీ ఇంటికి వెళ్ళకూడదని అంటా రు. ఎందుకు ?పరదేశ యాత్ర వెళ్తున్న తన ఇంటిని, ఇంటి లోని వారిని సురక్షితముగ తాను తిరిగి వచ్చేంత వరకు కాపాడమని గ్రామ పొలిమేర దేవతకు ప్రార్థించుకునే చర్య యే ఇది.యాత్రకు బయలు దేరేవారు గుమ్మం వద్ద కొబ్బ రికాయ కొట్టి ప్రార్థించుకోగానే తన పరివార గణములో ఒక గణమును మన ఇంటి ముం గిట మనము తిరిగి వచ్చు వర కు కాపలకాయటకుకేటాయించును. మనము శబరియాత్ర నుండి తిరిగి వచ్చినతరువా త గుమ్మముయందు ఉన్నదేవ తకు తిరిగి నమస్క రించి కొబ్బ రికాయ కొట్టి ఇంటి లోపలికి వెళ్ళవ లెను. కొబ్బరికాయలోనే నెయ్యి ఎందుకుపోయాలి? కొబ్బరికాయ పైన ఉండే మూ డు కన్నులు శివుని నేత్రాలుగా, కొబ్బరికాయ చుట్టూ ఉండే నిలువు చారలు విష్ణు నామా లుగా కలిగి ఉండి, శివకేశ వుల అంశతో పుట్టిన అయ్యప్పను కొబ్బరికాయలోని కొబ్బరిగా భావిస్తారు. కొబ్బరికాయలో నెయ్యి పోయడమంటే సాక్షాత్ అయ్యప్పను అభిషేకించటం అని భక్తులు విశ్వసిస్తారు. ఎరుమేలి అనగా అర్థమేమి టి ? ఎరుమేలిలో పేటతు ళ్ళె ఎందు కు ఆడతారు?ఎరుమా అనగా పశువు, కొల్లి అనగా చంపటం. ఎరుమేలి వచ్చిన ప్రతిఅయ్యప్పభక్తుడు తనలోనిపశురూపం లో ఉన్న అజ్ఞానం, అహంకార మును వదిలి పెట్టాలనిఅర్థము మనిషిలోని యవ్వనం, భోగం, భాగ్యం, అందం, ఇవేవి శాశ్వ తం కావని, అయ్యప్ప శరణ మే ముక్తికి మార్గమని, నాకు భవబంధాలు, భోగభాగ్యాల కన్నా నీ నామమే గొప్పదని భగవంతునిలో ఐక్యం కావా లని తనను తాను మరచి పో యి "స్వామి దింతక తోంతోం, అయ్యప్ప దింతక తోంతోం" అంటూ భక్తితో పరవశిం చిపో యి చేసే నృత్యమే ఈ పేటతు ళ్ళి.అభిషేకం చేసిన తరువాత నేతికొబ్బరికాయ నుహోమగుం డంలో ఎందుకు వేస్తారు?శరీర మనే కొబ్బరికాయలో తన ప్రా ణాన్ని నెయ్యిగా పోసి స్వామి వారికి అర్పణ చేయడమే అభి షేకం యొక్క అంతరార్థం. అభి షే కించిన తరువాత శరీ రాన్ని అగ్నికి ఆహుతిచేయడం అన్న మాట.భగవద నుగ్రహం కలిగించేమూడునియమములు ఏ మిటి ?



ఆహార నియ మము, దీక్ష సమయంలో తిన వలసి న, తినకూడని ఆహార ములగూర్చితెలుపును.ఆచార ని యమము,దీక్ష సమయం లోచేయవలసిన, చేయకూడని పనులగూరిచితెలుపును. విహారనియమముదీక్షసమయంలో చేసేనదీస్నా నములు, దేవాలయ ముల సందర్శన, సత్పురు షులబోధనలను వినడం,సజ్జ న సాంగత్యం మొదలగు వా టినిగూరిచితెలుపును. ఈమూ డునియమము లను పాటించి నవారికి దైవాను గ్రహం కలుగు ననిభక్తులనమ్మకం.దీక్షలో ఓక్కో సంవత్సరమునస్వాము లనుఒక్కోపేరుతోపి లుస్తారు,అవిఏమిటిశరంకన్నెస్వామి,కత్తిస్వామి,గంట స్వామి,గదస్వామి, పెరుస్వామి జ్యోతి స్వామి రవిస్వామి,చంద్రస్వామి,వేలాయుధంస్వామి,విష్ణుస్వా మి,శంఖస్వామి,నాగస్వామి,మురళిస్వామిపద్మస్వామి,త్రి శూలం స్వామి,కొండస్వామి, ఓంస్వా మి,గురుస్వామి-శబరిమల ధ్వజస్తంభము యొక్కవిశిష్టతఏమిటిఆధ్వజస్తంభముపై గుర్రపు బొమ్మ యుండు టకు కారణమేమిటి ? శబరిమ ల ధ్వజస్తంభముపై గుర్రపు బొ మ్మ కు ఒక పరమార్థ తత్వ ము గలదు. స్వామివారు తు రగ వాహన ప్రియుడు. దీనిని వాజి వా హనము అని కూడ అంటా రు. శ్రీ అయ్యప్పస్వామి వారు రా త్రి పూటల ఈ హయ ము నెక్కి పరిసర ప్రాంతమం తయుతిరిగిదుష్టగ్రహములుఆయాగ్రామ మునందు ప్రవేశించ కుండాకాపలాకాస్తారట. ఆయ్యప్ప స్వామి వారు తెల్లని అశ్వమెక్కి వనప్రాంత మం తా తిరుగు తూ నడిచి వచ్చే తన భక్తులకువన్యమృగ ములచే, దుష్ట గ్రహములచే ఎట్టి ఆపదలు కలగనీయక అదృశ్యరూపుడై వారిని శబ రిగిరి చేరుస్తారట. దీనిని హరి వరాసనం పాటలో తురగ వాసనం స్వామి సుంద రాసనం అని వర్ణించారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఐదో రోజు అంతర్‌గృహ క్విజ్ పోటీలు



నిజాంసాగర్ నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజు బుధవారం కార్యక్రమంలో అంతర్‌గృహ క్విజ్ పోటీలు నిర్వహించారు. జేఎన్‌వీ లోని ఎంపీ హాల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో అరవళి, నీలగిరి, ఉదయగిరి, శివాలిక్ అనే నాలుగు హౌస్‌ల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జనరల్ స్టడీస్‌కు సంబంధించిన వివిధ అంశాలపై మొత్తం 35 ప్రశ్నలతో పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు తమ విజ్ఞానం, ఆత్మవిశ్వాసం, సమయస్ఫూర్తి, సమిష్టి కృషిని ప్రదర్శించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని, సాధారణ జ్ఞానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఎస్. రాంబాబు, లైబ్రేరియన్ ఆకుల సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక వృద్ధుడి ఆత్మహత్య

పెద్దవంగర, నవంబర్ 18: తెలంగాణ పత్రిక



దీర్ఘకాలంగా వేధిస్తున్న కడుపునొప్పి భరించలేక ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన పెద్దవంగర మండలంలో చోటుచేసు కుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పిచ్చి భోజ్య తండా (పడమటి తండా) గ్రామానికి చెందిన భూక్యా బాలు (75) గత ఐదేళ్లుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. పలుమార్లు ఆస్పత్రుల్లో చికిత్స పొందినప్పటికీ నొప్పి తగ్గకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో కడుపునొప్పితో బాధపడు తున్న తండ్రికి కుమారుడు భూక్యా రవి మందులు ఇచ్చి, భార్య రంగమ్మతో కలిసి పొలం పనులకు వెళ్లాడు. సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చేసరికి బాలు కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఇంటి పరిసరాల్లో వెతకగా.. ఇంటి వెనుక ఉన్న పెద్ద తంగేడు చెట్టుకు రుమాలుతో ఉరివేసుకుని మృతిచెందిన స్థితిలో కనిపించాడు. తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది తన తండ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుమారుడు రవి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన తండ్రి మృతిపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దవంగర ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు.

అభివృద్ధి ఊసు లేదు.. బిల్లుల మాట తప్ప

-పట్టణంలో చెత్త, డ్రైనేజీ సమస్య తీర్చలేని కౌన్సిల్

-10 నెలలుగా విన్నవించినా సమస్య జటిలం తప్ప పరిష్కారం లేదు



కామారెడ్డి ,నవంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణ సర్వసభ్య సమావేశం సందర్భంగా నేడు పట్టణంలో నెలకొన్న శానిటైజేషన్ సమస్య పరిష్కారం కోసం బీజేపీ కౌన్సిలర్ లు పట్టుబట్టడం జరిగింది. పూర్తి స్థాయి సానిటరీ ఇన్స్పెక్టర్ ను నియమించాలని పట్టుబట్టడం జరిగింది. విషయాన్ని దాటవేసి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి బిల్లులకు ఆమోదం తెలిపేందుకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బి.ఆర్.ఎస్పార్టీ నాయకులు పట్టుబట్టడంతో బీజేపీ సభ్యులు వాకౌట్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ నేటి మున్సిపల్ ఎజెండా లో అభివృద్ధి ఊసు లేదనీ కేవలం బిల్లుల మాట మాత్రమే ఉందని, పట్టణంలో చెత్త, డ్రైనేజీ సమస్య తీర్చడంలో కౌన్సిల్ విఫలం అయ్యిందని అన్నారు. గత 10 నెలలుగా విన్నవించినా చెత్త సమస్య జటిలం తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం కాకుండా బిల్లులు లేపడానికి మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు ఉందని అన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతి పక్ష టిఆర్ఎస్ ములాఖాత్ చేసుకొని బిల్లులు ఆమోదం చేసుకుంటున్నాయని అన్నారు.

గజసింగవరం లో నూతన ప్రాథమిక వ్యవసాయ శాఖ సహకార సంఘం ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం

-హర్షం వ్యక్తం చేసిన మాజీ సింగల్ విండో డైరెక్టర్ మల్యాల రాజు వీర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 18



రాష్ట్రంలో 240 కొత్త ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి రాష్ట్రంలో సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది దీనిలో భాగంగా గంభీరావుపేట మండలంలో గతంలో గంభీరావుపేట మరియు కొత్తపల్లిలో రెండు చోట్ల సహకార సంఘాలు ఉండేవి ఇంకో ఫ్యాక్స్ కేంద్రం ఏర్పాటు కోసం అనేక సార్లు ప్రభుత్వానికి విన్నవించుకోవడం ద్వారా ప్రభుత్వం రైతుల సౌలభ్య ం కొరకై గజ సింగవరం గ్రామంలో నూతన ప్రాథమి క వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఏర్పాటు చేయడంపై గంభీరావుపేట మాజీ సింగిల్ విండో డైరెక్టర్ వర్షం వ్యక్తం చేశారు. దీంతో గంభీరావుపేట మండల కేంద్రంలో మూడు ఫ్యాక్స్ కేంద్రాలు ఏర్పాటు కావడంవల్ల రైతులకు సేవలందించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు రాష్ట్రవ్యా ప్తంగా 240 కొత్త ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పాక్స్) ఏర్పాటు, ఇప్పటికే ఉన్న సంఘాల



పునర్వ్యవస్థీకరణకు తదుపరి చర్యలు చేపట్టేందుకు వ్యవసాయ, సహకార శాఖ అనుమతి మంజూరు చేసింది ఈ మేరకు 11 నవంబర్ 2026న ప్రభుత్వ మెమో జారీ అయింది. నిబంధనల ప్రకారం అవసరమైన ప్రక్రియలను పూర్తి చేసి తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

అర్హులైన వారికి చేయూత పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 18 తెలంగాణ పత్రిక.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో అర్హులైన వారికి చేయూత పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామానికి చెందిన అర్హులకు ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్ పత్రాలను గ్రామ సర్పంచి మల్చలం లక్ష్మీ లింగం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌదరిగుడా డిప్యూటీ సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ వార్డు సభ్యులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

12 నెలల వేతనాల వెతలు.. సీఎం గారూ ఆదుకోండి!

-నేడు సిద్ధిపేటకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించేనా?

సంగుసూరు, నవంబరు 18(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య బాధ్యతలు నిర్వహిస్తున్న స్వచ్ఛ కార్మికుల వేతనాలు అంతక ఇబ్బందులు పడుతున్నారు. ఏకంగా 12 నెలల వేతనాలు అందక పోవడంతో సుమారు 1,100 మంది కార్మికుల కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గత విద్యాసంవత్సరంలో నాలుగు నెలలు, అంతకు ముందు విద్యా సంవత్సరం మూడు నెలలు వేతనాలు బకాయి పడ్డాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఐదు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఒక్క నెల వేతనాలకే రూ.51.81 లక్షలు అవసరం అవుతుండగా, నెలల తరబడి బకాయిలు పేరుకుపోతున్నా పరిష్కారం కనిపించడం లేదు. ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్దిపేట పర్యటనకు రానున్న నేపథ్యంలోనైనా తమ గోడు ఆలకించి న్యాయం చేయాలని కార్మికులు వేడుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికులకు వేతనాల చెల్లింపులో ఏటా జాప్యం జరుగుతోంది. గత విద్యా సంవత్సరంలో నాలుగు నెలలు, అంతకు ముందు విద్యా సంవత్సరంలో మూడు నెలల వేతనాలు చెల్లించలేదు. ఇలా గత రెండు విద్యాసంవత్సరాలకు సంబంధించి మొత్తం ఏడు నెలల వేతనాలు బకాయి పడ్డాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలోనూ పరిస్థితి మారలేదు. ఈ ఏడాది ఇప్పటికే ఐదు నెలలుగా వేతనాలు అందలేదు. దీంతో గత విద్యాసంవత్సరాల ఏడు నెలలు, ప్రస్తుత విద్యాసంవత్సరంలోని ఐదు నెలలు కలిపి మొత్తం 12 నెలల వేతనాల కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారు. ఏడాదిలో నాలుగు నెలల వేతనాలు అందకపోవడం కాదు.. ఏకంగా ఏడాది పాటు శ్రమించినా ఆ శ్రమకు రావాల్సిన ప్రతిఫలం అందని దుస్థితి నెలకొంది. సిద్ధిపేట జిల్లాలోని సుమారు 1,100 మంది కార్మికులకు నెలకు రూ.51.81 లక్షల వేతనాలు చెల్లించాల్సి ఉంది. ఈ విద్యాసంవత్సరంలోనే ఐదు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. గత విద్యాసంవత్సరాల బకాయిలు కూడా కలిపితే కార్మికులకు చెల్లించాల్సిన మొత్తం మరింత భారీగా ఉంటుంది. నెలవారీ వేతనాలు సకాలంలో అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. అప్పులు చేసి జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంతటి తీవ్రమైన సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 974 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 1,100 మంది కార్మికులు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధుల్లో





ఉంటున్నారు. మరుగుదొడ్ల శుభ్రత, తరగతి గదుల పరిశుభ్రత, కార్యాలయాల నిర్వహణ, పాఠశాల ఆవరణ శుభ్రపరచడం, ఆటస్థలాల పరిశుభ్రత, మొక్కలకు నీళ్లు పట్టడం వంటి పనులన్నీ చేస్తున్నారు. ఎక్కువ పాఠశాలల్లో ఇద్దరు కార్మికులు పనిచేస్తుండటంతో ఒక్కొక్కరికి నెలకు రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు మాత్రమే అందుతున్నట్లు తెలుస్తోంది. పది గంటల పాటు కష్టపడినా కుటుంబ అవసరాలు తీర్చుకోలేని దుస్థితి నెలకొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్కావెంజర్లుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించారని బాధితులు ఆరోపిస్తున్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను కానసాగిస్తోంది. అయితే పేర్లు మారినా కార్మికుల కష్టాలు మాత్రం తీరడం లేదనే విమర్శలు ఉన్నాయి. గతంలో తక్కువ వేతనాలతో శ్రమను వినియోగించుకున్నారని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనూ అదే పరిస్థితి కొనసాగుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం 2024 జూలై 30న జారీ చేసిన జీవో నంబరు 21 ప్రకారం ప్రభుత్వ, స్థానిక సంస్థల, ఆదర్శ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా పది నెలల పాఠశాల సౌకర్యాల నిర్వహణ నిధులు కేటాయించారు. ఈ నిధులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఖాతాల్లో జమ చేసే విధానం అమలులో ఉంది. ప్రస్తుతం మూడు నెలలకు సంబంధించిన నిధులు విడుదలయ్యాయి. మరుగుదొడ్ల శుభ్రత, మొక్కల సంరక్షణ, పాఠశాల పరిసరాల పరిశుభ్రత వంటి పనులకు ఈ నిధులను వినియోగించాలి. చీపుర్లు, శుభ్రత ద్రావణాలు, సబ్బులు, నీటి పైపులు వంటి అవసరమైన వస్తువులను కూడా పాఠశాల నిర్వహణ నిధుల నుంచి కొనుగోలు చేయాలి. ఉత్తర్వుల్లో స్కావెంజర్ల నియామకం, వారి సంఖ్య, గౌరవ వేతనం వంటి అంశాలను ప్రత్యేకంగా నిర్దేశించలేదు. నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించారు. నిర్వహణ ఖర్చులకు సంబంధించిన రసీదుల ఆధారంగా నిబంధనల ప్రకారం నిధులను వినియోగించాల్సి ఉంటుంది. అయితే ఈ విధానంలో పనిచేస్తున్న కార్మికులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉంది. ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్దిపేట పర్యటనకు వస్తున్న నేపథ్యంలో స్వచ్ఛ కార్మికులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాలని ఆశిస్తున్నారు. గత రెండు విద్యాసంవత్సరాల బకాయిలతో పాటు ప్రస్తుత విద్యాసంవత్సరంలోని ఐదు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు. ఏటా వేతనాల కోసం నెలల తరబడి ఎదురుచూసే పరిస్థితికి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గత రెండు విద్యాసంవత్సరాలకు సంబంధించిన ఏడు నెలల బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలి. ప్రస్తుత విద్యాసంవత్సరంలోని ఐదు నెలల వేతనాలను తక్షణమే చెల్లించాలి. ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం అందుతున్న స్వల్ప మొత్తాలను పెంచి కనీస వేతనాలు అమలు చేయాలి. కార్మికులకు గుర్తింపు కార్డులు, యూనిఫాంలు అందించాలి. ఉద్యోగ భద్రత కల్పించి, పారిశుద్ధ్య నిర్వహణకు స్పష్టమైన విధివిధానాలు రూపొందించాలి. వేతనాల చెల్లింపులో జాప్యానికి కారణాలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించే కార్మికుల కుటుంబాలు మాత్రం ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నాయి. పాఠశాలల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చే ప్రభుత్వం, ఆ బాధ్యతలు నిర్వహించే కార్మికుల సంక్షేమాన్ని విస్మరించడం ఎంతవరకు సమంజసం? 12 నెలల వేతనాలు అందకపోయినా విధులకు హాజరవుతూ తమ బాధ్యతలు నిర్వర్తిస్తున్న కార్మికుల కష్టాలు పాలకులకు కనిపించడం లేదా? ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచే చేతులకు కనీస ఆర్థిక భరోసా కల్పించలేరా? ఈ నెల 19న సిద్దిపేటకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 1,100 మంది స్వచ్ఛ కార్మికుల దీనస్థితిపై స్పందించి, పెండింగ్ వేతనాల విడుదలకు తక్షణ ఆదేశాలు జారీ చేస్తారా? కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతపై స్పష్టమైన హామీ ఇస్తారా? ప్రభుత్వాల మార్పుతో తమ బతుకులు కూడా మారతాయని ఆశిస్తున్న కార్మికులకు ఈ పర్యటన ఉపశమనం కలిగిస్తుందా? అన్నది ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

జగిత్యాల మున్సిపల్ దుకాణ సముదాయాల బహిరంగ వేలం వాయిదా

జగిత్యాల, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక): జగిత్యాల

పాత బస్టాండ్ వద్ద 26 దుకాణాలు మరియు అంగడి బజార్ వద్ద 02 దుకాణాలు కలసి మొత్తం 28 దుకాణ సముదాయాలకు సంబంధించి తేదీ 18-11-2026 నాడు బహిరంగ వేలం నిర్వహించుటకు తేదీ 13-11-2026 నాడు పలు దినపత్రికలలో ప్రకటన జారీ చేయడమైనది.? కావున సదరు వేలంలో పాల్గొనుటకు కేవలం ముగ్గురు మాత్రమే దరఖాస్తులు సమర్పించారని బహిరంగ వేలంలో పాల్గొనే పోటీదారుల సంఖ్య తక్కువగా ఉన్నందున 18-11-2026 జరగవలసిన బహిరంగ వేలాన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి వేలం నిర్వహించే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

పింఛన్ల మంజూరు పత్రాలు అందజేసిన

-అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



(తెలంగాణ పత్రిక)18/11/26జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు అలంపూర్ ఎమ్మెల్యే శ్రీ విజయుడు స్వయంగా పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే విజయుడు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



కామారెడ్డి, నవంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గంలోని పాల్వంచ బిబిపేట దోమకొండ మండ ల కేంద్రాలలో బుధవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కొత్తగా మంజూరైన పెన్షన్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు దోమకొండ మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 278 మంది లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా మండలాల మండల కాంగ్రెస్ నాయకులు సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు తోపాటు దోమకొండ సర్పంచ్ నర్సయ్య, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అనంతరెడ్డి, సర్పంచులు కవిత, నరేష్, సిద్దారములు, నర్సయ్య, సంజీవ్, లక్ష్మి, అక్షర, శ్రీనివాస్ రావు, భానుశ్రీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-చౌదర్ గూడా గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం.

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 18 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం చౌదర్ గూడా గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల పత్రాలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో చౌదరి గుడ గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మల్చలం లక్ష్మీ లింగం తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని అన్నారు. ఈ పథకాలన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చౌదరిగుడ గ్రామ డిప్యూటీ సర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్ గ్రామ వార్డు సభ్యులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

-విద్యార్థుల్లో పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ క్విజ్ పోటీల ప్రధాన లక్ష్యం

-కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 19 నవంబర్

మెదక్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీసి, వారిలో విజ్ఞానం, తార్కిక ఆలోచనా సామర్థ్యం మరియు పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో వివిధ పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధమయ్యేలా చేయాలనే ఉద్దేశంతో "మెదక్ జిల్లా క్విజ్ పోటీలు -- 2026" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, మెదక్ తెలిపారు. ఈ క్విజ్ పోటీలలో 8వ, 9వ మరియు 10వ తరగతుల విద్యార్థులు పాల్గొంటారు. ప్రతి పాఠశాలలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి మండల స్థాయి పోటీలకు పంపించడం జరిగింది.

లిమండల స్థాయి పోటీలులి

మండల స్థాయి క్విజ్ పోటీలు 20 నవంబర్ 2026న మెదక్ జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించబడతాయి. ప్రతి మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 8వ, 9వ మరియు 10వ తరగతులకు చెందిన ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు.

లిజిల్లా స్థాయి సెమీఫైనల్‌లి

జిల్లాలోని 21 మండలాల నుండి ఎంపికైన మొత్తం 63 మంది విద్యార్థులకు 26 నవంబర్ 2026న జిల్లా స్థాయి సెమీఫైనల్ క్విజ్ పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 6 టీమ్‌లను ఫైనల్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుంది.

ఫైనల్ పోటీలులి

జిల్లా స్థాయి ఫైనల్ క్విజ్ పోటీలు 02 డిసెంబర్ 2026న



ఐ డి ఓ సి మీటింగ్ హాల్ మెదక్లో నిర్వహించబడతాయి.ఈ కార్యక్రమాన్ని బి వి ఆర్ ఐ టి నర్సాపూర్ వారి ఆర్థిక సహకారంతో నిర్వహించడం జరుగుతుంది. ఫైనల్ పోటీలలో విజేతలకు నగదు బహుమతులు అందజేయబడతాయి.

- ప్రథమ బహుమతి: ?90,000/- (తొంభై వేల రూపాయలు)
- ద్వితీయ బహుమతి: ?60,000/- (అరవై వేల రూపాయలు)
- తృతీయ బహుమతి: ?30,000/- (ముప్పై వేల రూపాయలు)

విద్యార్థుల్లో పోటీ పరీక్షల పట్ల ఆసక్తిని పెంపొందించడం, వారి సాధారణ విజ్ఞానాన్ని విస్తరించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంచడం మరియు భవిష్యత్తులో ఉన్నత విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ క్విజ్ పోటీల ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఓదెల మల్లన్న ఆలయంలో నిలువు దోపిడీ!

-రూ.200 పట్నం టికెట్ తీసుకున్నా.. ఒగ్గు పూజారులకు అదనంగా

-రూ.500 నుంచి రూ.700 చెల్లించాల్సిందేనా?

-డబ్బులు ఇవ్వకపోతే పట్నం వేయరా? అధికారుల పర్యవేక్షణ ఏదీ?

ఓదెల/ నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)



ఓదెల: భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పట్నం సేవల పేరుతో భక్తుల నుంచి అదనపు వసూళు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్వామివారిని దర్శించు కుని మొక్కులు చెల్లించుకో వడానికి వచ్చే భక్తులకు అదనపు ఆర్థిక భారం తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఆలయంలో పట్నం వేయించుకోవడానికి రూ.200 టికెట్ తీసుకున్న ప్పటికీ, ఒగ్గు పూజారులకు అదనంగా రూ.500 నుంచి రూ.700 వరకు చెల్లించాల్సి వస్తోందని భక్తులు ఆరోపిస్తున్నారు. అదనపు డబ్బులు చెల్లించకపోతే పట్నం వేయడానికి ముందుకు రావడం లేదని వాపోతు న్నారు. దీంతో టికెట్ తీసుకున్నా సేవలు పొందేందుకు మళ్లీ అదనంగా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని భక్తులు అంటున్నారు.

టికెట్ ఒక ధర.. పూజారులకు మరో ధర!

ప్రభుత్వం లేదా ఆలయ యంత్రాంగం నిర్ణయించిన రుసుము ప్రకారం టికెట్ తీసుకున్న భక్తుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. భక్తులు స్వచ్ఛందంగా ఇచ్చే కానుకలు వేరు.. సేవలు నిర్వహించాలంటే తప్పనిసరిగా అదనపు డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడం వేరని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

అధికారులకు కనిపించడం లేదా?

ఆలయంలో ఈ తరహా వసూళ్ల ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు పారదర్శకమైన సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై లేదా? పట్నం సేవలకు సంబంధించిన రుసుములను స్పష్టంగా ప్రకటించి, అదనపు వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని కోరుతు న్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. భక్తి పేరుతో భక్తుల జేబులకు చిల్లులు పడకుండా ఆలయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణకు ముందుకు వచ్చిన కామారెడ్డి జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ సేవలు అభినందనీయం

-జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. వెంకటి



కామారెడ్డి ,నవంబర్ 18 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని పాఠశాల విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణకు ఉచిత దంత వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ మరియు అవసరమైన చికిత్స అందించేందుకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ , కామారెడ్డి శాఖ స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. వెంకటి పేర్కొన్నారు. ఈ మేరకు ఈరోజు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో కామారెడ్డి జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ ప్రతినిధులతో డాక్టర్ జె. వెంకటి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే విద్యార్థులకు నోటి పరిశుభ్రత, దంత ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. దంత సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్.బి.ఎస్.కె. వైద్య బృందాలతో సమన్వయం చేసుకుంటూ దంత వైద్యుల అసోసియేషన్ సభ్యులు సేవలు అందించడం ద్వారా జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైతం నాణ్యమైన ఉచిత దంత వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక బాధ్యతగా పేద, నిరుపేద మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత దంత వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కామారెడ్డి శాఖ ప్రతినిధులకు, సభ్యులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున డాక్టర్ జె. వెంకటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకం క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలి

-ప్రజలకు అవగాహన కల్పించాలి

-ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు

-అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కవరేజీ

-18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి మాత్రమే బీమా వర్తింపు

-ప్రత్యేక కౌంటర్లు, హెల్ప్‌డెస్క్‌ల ద్వారా పక్కాగా దరఖాస్తుల నమోదు

-కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 19 నవంబర్

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా ప్రయోజనం అందేలా అధికారులు సమన్వ యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో సంబం ధిత జిల్లా అధికారులతో పాటు మండలాల తహసీ ల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహి ంచిన కలెక్టర్.. పథకం అమలు, దరఖాస్తుల స్వీక రణ, నమోదు ప్రక్రియ, ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కవరేజీ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపా రు. కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన సభ్యుల్లో ఒకరికి మాత్రమే బీమా వర్తిస్తుందని స్పష్టం చేశారు.

కుటుంబ వివరాల నమోదు పక్కాగా ఉండాలి

రేషన్ కార్డులు కలిగిన కుటుంబాల వివరాలు ఇప్పటికే అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా ప్రీ-ఫిల్డ్ ఫారమ్‌ల రూపంలో ఉంటాయని, వాటిని క్షుణ్ణం గా పరిశీలించి అవసరమైన వివరాలను పూర్తిచేయా లని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు అనంతరం ప్రింట్ అవుట్ తీసుకొని లబ్ధిదారుల సంతకాలు సేకరించి హార్డ్ కాపీలను భద్రపరచాలని ఆదేశిం



చారు. రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను ప్రత్యేక ఫారమ్‌ల ద్వారా సేకరించి, అర్హతలను పరిశీ లించిన అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

ఆధార్ ధ్రువీకరణలో అప్రమత్తంగా ఉండాలి

దరఖాస్తుల నమోదుకు ఆధార్ ఆధారిత ఓటీపీతో పాటు బయోమెట్రిక్ ధ్రువీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి క్యాంపులో బయోమెట్రిక్ పరికరాలు, కంప్యూటర్లు, ప్రింటర్లు అందుబాటులో ఉంచడంతో పాటు ముందుగానే వా టి పనితీరును పరిశీలించాలని ఆదేశించారు. ఆధార్ కార్డు ప్రతిపై సంబంధిత లబ్ధిదారుడి సంతకం తీసుకోవాలని స్పష్టం చేశారు.

నామినీ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి

జీవిత బీమా పథకంలో నామినీ వివరాలు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్ధిదారులు ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొన్నప్పుడు వారికి కేటాయిం చే వాటాల మొత్తం 100 శాతం ఉండేలా చూడా లని సూచించారు. మైనర్లను నామినీలుగా పేర్కొన్న సందర్భంలో నిబంధనల ప్రకారం గార్డియన్ వివరాల ను కూడా నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రత్యేక క్యాంపులలో కౌంటర్ల ద్వారా దరఖాస్తుల స్వీకరణ

ప్రజలు తమ నివాస ప్రాంతానికి కేటాయించిన ప్రత్యేక కౌంటర్లలోనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒకే కుటుంబం నుంచి వేర్వేరు ప్రాంతాల్లో దరఖాస్తులు నమోదుకాకు ండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధిక జనాభా ఉన్న గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావ ద్దని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుం బ జీవిత బీమా పథకం ప్రయోజనం అందేలా చర్య లు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ప్రత్యేక కౌంటర్లకు వచ్చే ప్రజలకు తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశిం చారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించి, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నమోదు చేసేందుకు ప్రత్యేక రిజిస్టర్లు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ, మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా స్థాయిల్లో హెల్ప్‌డ స్క్‌లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, వివిధ మండ లాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన లబ్ధిదారులందరికీ పథకం ప్రయోజనం అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో పాటిస్తూ, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా దరఖాస్తుల నమో దు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ముఖ్య ప్రణాళి క అధికారి సురేష్, ఈడియం సందీప్ డిపిఓ యాదయ్య, ,,మున్సిపల్ కమిషనర్స్ వివిధ మండలా ల తహసీల్దార్లు, ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు .

ప్రజా పాలన ప్రభుత్వంలో - ప్రతి ఇంటికి సంక్షేమ పథకం

(తెలంగాణ పత్రిక)18/11/26జోగుళాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి

పేద ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేపటి నుంచి ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని చేయూత పింఛన్లు పంపిణీ ప్రజా పాలన ప్రభుత్వం లో భాగంలో ధరూర్ మండలం 720 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లు అర్హులైన లబ్ధిదారులకు పత్రాలను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులు 720 మందికి ఒంట రి మహిళ, వితంతువులు, వికలాంగులు నూతన పింఛన్లు ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలం గాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అదే విధంగా ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలలో ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ, సన్నాలకు బోనస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్,



ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన పురస్కరిం చుకొని ఇందిరమ్మ బీమా ప్రతి ఇంటికి ధీమా అనే సంక్షేమ పథకం 5 లక్షల రూపాయలను రేపటి నుంచి ఈ సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టడం జరుగుతుంది నామినీకి ఒకరు ఇద్దరు కూడా పెట్టుకోవడానికి అవకాశం కల్పించడం జరుగుతు ందని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సవాళ్లతో కూడుకున్నప్పటికీ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. నెలనెలా కొంత ఆర్థిక సాయం అందితే ఆత్మగౌరవంతో జీవించవచ్చని ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వృద్ధులు, మహిళలు, ఇతర అర్హులైన పేదలకు ప్రభు త్వం ఆసరాగా నిలిచేందుకు సీఎం గారి నేతృత్వ ంలోని ప్రభుత్వం కొత్తగా చేయూత పింఛన్లు మంజూ



రు చేసిందన్నారు. గద్వాల నియోజకవర్గంలో 5 వేలు పైగా నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు సీఎం, మంత్రులు సహాయ సహకారాలతో భవిష్యత్తులో గద్వాల్ నియోజకవర్గం ఇన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ గ్రంథాల య చైర్మన్ జంబురామన్ గౌడ, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ధరూర్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, వివిధ గ్రామాల సర్పం చులు, మాజీ సర్పంచులు, నాయకులు రఘు వర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, శ్రీరాములు, డివై రామన్న, కృష్ణయ్య సార్, భీమ్ రెడ్డి, రంగస్వామి విజయభాస్కర్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సారంపల్లి ఎంపీపీఎస్ లో ఘనంగా.. స్వయం పరిపాలన దినోత్సవం

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 18:



జిల్లాలో తంగళ్ళపల్లి మండలం సారంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఒక రోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా బాధ్యతలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు . ఈ సందర్భంగా విద్యార్థి గుగ్గిళ్ల శ్రీఖర్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) గా, నల్లోండ చరణ్ ప్రధానోపాధ్యాయుడు (హెచ్.ఎం) గా, తోకల అఖిల్ శ్రియాన్ష్ పీఈటీగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎంఈవో వ్యవహరించిన గుగ్గిళ్ల శ్రీఖర్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పని తీరు పై ఆరా తీసారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. పాఠశాలలో కొద్దిసేపు తన గొంతుతో పాటల పాడి విద్యార్థుల్లో, పాఠశాల ఉపాధ్యాయులలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులందరూ పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంఘం రాజేష్ మాట్లాడుతూ, ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల నిర్వహణ, తరగతుల బోధన, హాజరు నమోదు, క్రీడా కార్యక్రమాలు తదితర బాధ్యతలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారని పాఠశాలను ఎలా నడపాలి, బాధ్యత అంటే ఏమిటో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని, విద్యార్థులు అద్భుతంగా బాధ్యతలు నిర్వహించారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుడం ప్రశాంతి, వీ వీ గుగ్గిళ్ల భవాని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

-ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

-ఆదివాసి సంఘాల ఐక్య కార్య చరణ కమిటీ

వెంకటాపురం. (నూగురు) నవంబర్ 18 : తెలంగాణ పత్రిక

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాత్రాపురం రైతు వేదిక ప్రాంగణంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కు పలు సమస్యలతో కూడిన మెమొరాడం జేఏసీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. భారత రాజ్యాంగం ఆదివాసులకు ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 భూ బదలాయింపు నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఈ సందర్భంగా గొండ్వాన సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్, ఆదివాసి నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ మాట్లాడుతూ! 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70 నిబంధనల ఉద్దేశం ఆదివాసీల భూములు చట్టవిరుద్ధంగా గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడటమే అయితే అనేక ప్రాంతాల్లో భూముల బదలాయింపులు, ఆక్రమణలు, వివాదాలు కొనసాగుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ చేపట్టి, చట్టవిరుద్ధమైన భూ బదలాయింపులు ఉన్నట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనీ కోరారు.

మా ప్రధాన డిమాండ్లు

1. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 నిబంధనలను కఠినంగా అమలు చేయాలి.
2. ఆదివాసీల భూములపై వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేకంగా విచారించాలి.
3. చట్టవిరుద్ధమైన భూ బదలాయింపులు ఉన్నట్లు నిర్ధారణ అయితే, చట్టప్రకారం భూములను తిరిగి హక్కుదారులకు అందించే చర్యలు చేపట్టాలి.
4. పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలి.
5. భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, పారదర్శకంగా నిర్వహించాలి.



6. ఆదివాసీల భూములపై ఆక్రమణలు జరుగుతున్నాయనే ఫిర్యాదులపై రెవెన్యూ, ఐటీడీ ఏ.అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలి.
7. 1/70 నిబంధనల అమలులో నిర్లక్ష్యం లేదా అవకతవకలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
8. ఆదివాసీలకు వారి భూములపై హక్కులు, అందుబాటులో ఉన్న చట్టపరమైన పరిష్కారాలపై అవగాహన కల్పించాలి.

ప్రభుత్వం ఇకనైనా స్పందించి 1/70 చట్టపరమైన రక్షణలను సమర్థవంతంగా అమలు చేయాలి. ఆదివాసీల భూముల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పారదర్శకమైన చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనేం ప్రతాప్, ఆదివాసి నవనిర్మాణ సేన వెంకటాపురం మండల అధ్యక్షుడు వాసం నారాయణ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ఆధ్యక్షుడు తుర్సం కృష్ణ బాబు, కుర్సాం విజయ్, కొప్పుల ఆది, మదనయ్య,లక్ష్మి,నాగరాజు, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మక ఐ ఎస్ బి లో అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసిన సిరిసిల్ల వైద్యుడు డాక్టర్ సాయికుమార్



- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ప్రధానం

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 18:

సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు, నియోనాటాలజిస్ట్, సరయు హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ తడుక సాయికుమార్ ప్రతిష్ఠాత్మక ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐ ఎస్ బి) నిర్వహించిన అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ఇన్ హెల్త్‌కేర్ (ఎఎంపిహెచ్) విజయవంతంగా పూర్తి చేశారు. భారతదేశంలో అగ్రగామి బిజినెస్ స్కూల్‌గా, అంతర్జాతీయ స్థాయిలో విశేష గుర్తింపు పొందిన ఐ ఎస్ బి, ఫైనాన్షియల్ టైమ్స్ గ్లోబల్ ఎంబీఏ ర్యాంకింగ్స్ 2026లో ప్రపంచవ్యాప్తంగా 12వ



స్థానం, భారతదేశంలో మొదటి స్థానం, ఆసియాలో రెండో స్థానం సాధించడం విశేషం. ఆరోగ్య రంగంలో నాయకత్వ లక్షణాలు, ఆసుపత్రుల నిర్వహణ, ఆర్థిక ప్రణాళిక, వ్యూహాత్మక నిర్ణయాలు, వైద్య సేవల నాణ్యత, ఆధునిక హెల్త్‌కేర్ విధానాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ ఆసుపత్రులకు చెందిన వైద్యులు, హెల్త్‌కేర్ రంగ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2026 నవంబర్ 14న మొహాలీలోని ఎస్ఐబి క్యాంపస్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ వేడుకలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్



ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయికుమార్‌కు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. వైద్య వృత్తిలో నిరంతర అభ్యాసంతో పాటు ఆధునిక హాస్పిటల్ మేనేజ్‌మెంట్, సాంకేతిక పరిజ్ఞానం, నూతన నిర్వహణ పద్ధతులను అనుసంధానం చేసి సిరిసిల్ల ప్రాంత ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కోర్సును పూర్తి చేసినట్లు డాక్టర్ సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, కుటుంబ సభ్యులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.

తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

కామారెడ్డి ,నవంబర్ 18 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలో బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలిపిన శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ ఆస్పత్రి కార్మికులు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు పి. బాలరాజ్. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు , ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని పని భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం పగడ్బందీగా అమలు చేయాలని అదేవిధంగా కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి 1000 పడకలు కేటాయించాలని కలిసవేతనాలు లేక పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని వారన్నారు కామారెడ్డి జిల్లా ఆస్పత్రి కి నలుమూలల నుండి పేద మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం రావడం జరుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము వెంటనే జిల్లా ఆసుపత్రికి వేయి పడగల ఆసుపత్రిగా కేటాయించాలని ప్రతీ కార్మికునికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అదేవిధంగా ఆస్పత్రిలో సంఖ్యను పెంచాలని కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఈరోజు ఆసుపత్రి సిబ్బంది బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ. జిల్లా గౌరవ అధ్యక్షులు బాల్ రాజు ఏ



ఐ టి యు సి కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి.ఎల్. దశరథ్ జిల్లా నాయకులు ఎం ప్రవీణ్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ ఎం డి రఫీక్. సునీత రజిత పద్మ ఎం లక్ష్మి సావిత్రి లావణ్య భాగ్యలక్ష్మి పద్మ వాసవి. అనిత పూజ సుగుణ శ్యామల పాజియా దశరథ్ గంగాధర్ వీరేందర్ స్రవంతి రాజేశ్వర్ అజయ్ కార్మికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి అండగా ప్రజా ప్రభుత్వం

-డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

కామారెడ్డి, నవంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లానిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సంక్షేమ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ గారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పట్లోళ్ల జనార్దన్ రెడ్డి, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జన సురక్ష బీమా పథకాలపై అవగాహన



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 18:

సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డులో బుధవారం బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జన సురక్ష బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాల ద్వారా తక్కువ ప్రీమియంతో ప్రమాద, జీవిత బీమా సౌకర్యాలు పొందవచ్చని వివరించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎం ఎస్బి వై) ద్వారా 18 నుంచి 70 ఏళ్ల వయస్సు గల వారికి ఏడాదికి కేవలం రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎం జె జె బి వై) ద్వారా 18 నుంచి 50 ఏళ్ల వయస్సు గల వారికి ఏడాదికి రూ.436 ప్రీమియంతో రూ.2 లక్షల జీవిత బీమా అందిస్తున్నట్లు వివరించారు. నిబంధనల ప్రకారం 50 ఏళ్ల వరకు బీమా కొనసాగించుకునే అవకాశం ఉందన్నారు.ప్రజలు ఈ పథకాలపై అవగాహన పెంచుకొని, అర్హులైన ప్రతి ఒక్కరూ బీమా పథకాల్లో చేరి తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, బ్యాంకు సిబ్బంది, వైస్ చైర్మన్ దార్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్లలో అనర్హుల వివరాలు వెల్లడించాలి

- 608 మంది దరఖాస్తులపై స్పష్టత ఇవ్వాలి.. పెన్షన్లు పెంచాలి:
- మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 18:

సిరిసిల్లలోని సినారె కళామందిరంలో బుధవారం మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి పాల్గొన్నారు. సిరిసిల్లలో 2,276 మంది దరఖాస్తు చేసుకోగా, 1,668 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించారని, మిగిలిన 608 మందిని అనర్హులుగా ప్రకటించడానికి గల కారణాలను అధికారులు వెల్లడించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చూడాలని, అనర్హుల జాబితాపై పూర్తిస్థాయి వివరాలు పాలకవర్గ సభ్యులకు అందించాలని సూచించారు. వృద్ధాప్య పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన వృద్ధులకు కూడా వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.2,016, దివ్యాంగుల పెన్షన్ రూ.4,016 నుంచి ఎన్నికల హామీ మేరకు రూ.4,000, రూ.6,000కు పెంచాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, డీఆర్డీఏ జిల్లా అధికారి, మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి సమావేశానికి తరలివెళ్లిన ఓదెల మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



ఓదెల/నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లిలో నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ఓదెల మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాటం తదితర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఓదెల మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి మాజీ సర్పంచ్‌లు పోతుగంటి రాజు నాయకులు, శ్రీమంతుల సదానందం బోయ సదానందం సూత్రాల శ్రావణ్ కుమార్ పోలోజు రమేష్ నల్లగోని వీరయ్య ఉప్పల శ్రీనివాస్ వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక

ఎట్ల ఎర్రవెల్లిలో విషాదం.. ఉరికి బలైన 20 ఏళ్ల యువకుడు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)



చిన్న వయసులోనే యువకుడు మృత్యువాత పడటంతో ఎట్ల ఎర్రవెల్లి గ్రామంలో విషాదం నెలకొంది. రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండల పరిధిలోని ఎట్ల ఎర్రవెల్లి గ్రామానికి చెందిన పుంటికూర ఉదయ్ తేజ (20) మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఉదయ్ తేజ తండ్రి స్వర్గీయ సత్తయ్య. వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో తన వ్యవసాయ పొలానికి వెళ్లిన యువకుడు చింత చెట్టుకు డ్రిప్ వైర్‌తో ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడి సోదరుడు అరుణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 20 ఏళ్ల వయసులోనే యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

-నూతన పెన్షన్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

-లబ్ధిదారుల్లో హర్షం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 18.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు మంజూరైన నూతన ఆసరా పెన్షన్లకు సంబంధించి లబ్ధిదారులకు పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అర్హులకు పెన్షన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని ముద్దాపురం గ్రామంలో నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అదేవిధంగా మొగిలిపాక గ్రామంలో నూతన పెన్షన్ లబ్ధిదారులకు గ్రామ అభివృద్ధి ప్రదాత, పులిపలుపుల రాములు గౌడ్, జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి, గ్రామ కార్యదర్శి చేతుల మీదుగా పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ ఇందిరమ్మ జీవిత బీమా భరోసా

-అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-తహసీల్దార్ బలభద్ర వినోద్ కుమార్

పెద్దవంగర, నవంబర్ 18: తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దవంగర మండల తహసీల్దార్ బలభద్ర వినోద్ కుమార్ కోరారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెడుతోందని తెలిపారు.ఈ పథకాన్ని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నవంబర్ 20 నుంచి డిసెంబర్ 19 వరకు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో అర్హుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ పథకానికి అర్హులని, రేషన్ కార్డు ఉన్నవారితోపాటు రేషన్ కార్డు లేని వారు కూడా ప్రభుత్వం నిర్దేశించిన అర్హత నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్దేశించిన గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ బలభద్ర వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

న్యాయస్థానంలో అవినీతి బేరం ఏసీబీ వలలో పబ్లిక్ ప్రాసిక్యూటర్

-హత్య కేసులో నిందితులను గట్టెక్కించేందుకు రూ.2 లక్షలకు డీల్

-రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రవీందర్

-కరీంనగర్ ఏసీబీ అధికారుల పక్కా ఆపరేషన్

తెలంగాణ ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 18:



బాధితులకు న్యాయం చేకూర్చాల్సిన బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న ఓ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాసులకు కక్కుర్తి పడి నిందితులకే అండగా నిలిచేందుకు సిద్ధమయ్యారు. హత్య కేసు విచారణలో నిందితులకు అనుకూలంగా వ్యవహరించేందుకు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ఘటన న్యాయవర్గాల్లో కలకలం రేపింది.వివరాలు ఇలా ఉన్నాయి ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామంలో 2023వ సంవత్సరంలో తలెత్తిన ఓ భూవివాదం తీవ్ర ఘర్షణకు దారితీసి, ఒకరి ప్రాణాలను బలిగొంది. ఈ ఘటనపై మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నలుగురు నిందితులపై హత్య కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో విచారణ దశలో ఉంది. అయితే, ఈ కేసులో నిందితులకు శిక్ష పడకుండా చూసి, వారికి అనుకూలంగా వాదనలు వినిపించేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ రూ.2 లక్షలు లంచం డిమాండ్ చేశారు.

వ్యూహాత్మకంగా వల పన్ని..

లంచం డిమాండ్‌పై సమాచారం అందుకున్న కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి నేతృత్వంలోని బృందం పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగింది. ముందస్తు ఒప్పందం ప్రకారం బుధవారం రూ. 1. 50 లక్షల నగదును రవీందర్ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దిగజార్చేలా ఓ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లంచం తీసుకుంటూ పట్టుబడటం జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

జాతీయ యువజన క్రీడల లోగో, మస్కట్ గోడ పత్రికల ఆవిష్కరణ

-ఖేలో ఇండియా నేషనల్ యూత్ గేమ్స్

- 2026 లోగో, మస్కట్ గోడ పత్రికల ఆవిష్కరణ

-జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్,

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 19 నవంబర్



రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరుగనున్న 8వ ఎడిషన్ ఖేలో ఇండియా నేషనల్ యూత్ గేమ్స్ – 2026 లోగో, మస్కట్ గోడ పత్రికలను అడిషనల్ కలెక్టర్ నగేష్ తో కలిసి బుధవారం రోజున కలెక్టర్ ప్రతిమాసింగ్ కలెక్టరేట్ వీడియో సమావేశ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 11 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ తో పాటు వరంగల్, నిజామాబాదు, ఖమ్మం, మహబూబ్నగర్, కరీంనగర్ పట్టణాలలో జాతీయ యువజన క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మన రాష్ట్రం లో నిర్వహిస్తున్న జాతీయ క్రీడలకు జిల్లాలోని యువత, క్రీడాకారులకు అవగాహన కల్పించడానికి, విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడలకు సంబందించిన లోగో మరియు మస్కట్ లను జిల్లాలోని క్రీడా ప్రాంగణాలు, బస్సు స్టాండ్స్ వద్ద, రైల్వే స్టేషన్ తో పాటు ప్రధాన కూడళ్ళలో కటౌట్లు, బ్యానర్లు, పోస్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రమేష్ గంగాల, ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని నీలిమ, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్రరాజు, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రంగాచారి , ఈడియం సందీప్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూంపల్లి- లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలి



-కామారెడ్డి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి కి భూంపల్లి గ్రామస్తులు వినతి

కామారెడ్డి ,నవంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశినగరం మండలంలింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సు ఆపే విధంగా చొరవ చూపుతానని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి హామీ ఇచ్చారు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి– లింగంపల్లి స్టేజి వద్ద ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపాలని కోరుతూ భూంపల్లి గ్రామ పాలకవర్గం. గ్రామ ప్రజలు ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తికి వినతిపత్రం అందజేశారు. లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపకపోవడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ముఖ్యంగా ఉన్న భూంపల్లి లింగంపల్లి జనగాం కరట్లపల్లి తిమ్మజివాడి తుక్కుజివాడి గ్రామాల ప్రజలు రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారని భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి ను కోరారు పల్లె వెలుగు బస్సులు కూడా కామారెడ్డి నుండి బాన్సువాడకు – బాన్సువాడ నుండి కామారెడ్డి కి వెళ్లే ఆర్టీసీ బస్సులు కూడా స్టేజీల వద్ద ఆపడం లేదని గత రెండు వారాలుగా కామారెడ్డి ఆర్టీసీ డిఎం దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా పల్లె వెలుగు బస్సులు మరియు ఎక్స్ ప్రెస్ బస్సులను లింగంపల్లి స్టేజి వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు కోరారు కామారెడ్డి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి సానుకూలంగా స్పందించి పల్లె వెలుగు బస్సు ఎక్స్ ప్రెస్ బస్సు లింగంపల్లి స్టేజి వద్ద ఆపే విధంగా చొరవ చూపుతానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి పకడ్బందీ ఏర్పాట్లు



-18 నుంచి 59 ఏళ్ల వారు అర్హులు

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అధికారులు, సిబ్బందికి ఐడీఓసీలో శిక్షణ

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 18:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ అధికారులు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు ఇతర అధికారులకు సిబ్బందికి జిల్లా సమీకృత కార్యాలయం ఆడిటోరియంలో బుధవారం ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు.



జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 18 నుంచి 59 ఏళ్ల వయసున్న వారికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నదని వెల్లడించారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో విడతల వారీగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అర్హీదారుల నుంచి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వివరాలు తీసుకుంటారని స్పష్టం చేశారు. బీమా చేయించేవారు నామిని వారి వివరాలు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకరు లేదా అంతకంటే ఎక్కువ నామినీలు కూడా ఉండవచ్చని వెల్లడించారు. దరఖాస్తు ఫారంలో సంతకం చేయాలని సూచించారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో అధికారులు, సిబ్బంది ప్రత్యేక శిబిరాల వద్ద టెంట్లు, కుర్చీలు, బీమా వివరాల ప్లెక్సీలు, తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వివరాల నమోదు కోసం కంప్యూటర్లు, ఇతర యంత్రాలు, సిబ్బంది హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మొత్తం ప్రక్రియలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.శిబిరాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీర భద్రయ్య, జిల్లా ప్రణాళిక అధికారి సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చేయూత మరియు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

-భద్రాచలం శాసనసభ్యులు తెల్లం.వెంకట్రావు
చేతుల మీదుగా సంక్షేమ పథకాల అందజేత

వెంకటాపురం. (నూగురు) నవంబర్ 18 :: తెలంగాణ పత్రిక

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని పాత్ర పురం గ్రామపంచాయతీ రైతు వేదికలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినటువంటి పెన్షన్ మరియు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు వెంకటాపురం మండలంలోని 501 మంది లబ్ధిదారులకు పెన్షన్లు మరియు స్మార్ట్ రేషన్ కార్డులను స్వయంగా ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ



సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మం డల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు యూత్ నాయకులు స్థానిక నాయకులు పెన్షన్ మరియు స్మార్ట్ రేషన్ కార్డులను అందుకోవడానికి తరలివచ్చిన లబ్ధిదారులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పథకాల అమలు



-ఈ నెల 19వ తేదీ నుంచి చేయూత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో నేరుగా డబ్బులు జమ
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
-బోయినపల్లి మండలంలోని 567మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు
-పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 18: జిల్లాలో బోయినపల్లి మండలం

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.ముందుగా జయ జయహే తెలంగాణ గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ పథకాలు, చేయూత పెన్షన్ మంజూరుపై పాటల ద్వారా వివరించారు.బోయినపల్లి మండలంలోని 567మంది లబ్ధిదారులకు బోయినపల్లి మండలం కొత్తపేట గ్రామంలో పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.చేయూత పెన్షన్ కోసం ఇప్పటికే దరఖాస్తుదారులు స్వీకరించామని తెలిపారు. అర్హుల ఎంపిక కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులతో విచారణ చేయించామని పేర్కొన్నారు. 19వ తేదీన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో నేరుగా డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. జిల్లా మొత్తం 8,209, బోయినపల్లి మండలంలో 567 నూతన పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో బోయినపల్లి మండలంలో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని





తెలిపారు. త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.ఐదు లక్షల విలువైన బీమా వర్తిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో నెల రోజుల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. రేషన్ కార్డు ఉన్నవారు లేనివారు సైతం అర్హులని స్పష్టం చేశారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు కూడా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..

ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక పథకాలు అభివృద్ధి అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా దాదాపు ఐదు లక్షల చేయూత పెన్షన్లు సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేశారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ. ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నామని, రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే నూతన రేషన్ కార్డులు అందిస్తున్నామని, కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయిస్తున్నామని వివరించారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని వెల్లడించారు. మండలంలో ఇందిరమ్మ ఇల్లు శరవేగంగా పూర్తవుతున్నాయని పేర్కొన్నారు. మండలంలో రోడ్లు, మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తున్నామని వెల్లడించారు.12 కోట్లతో స్టేడియం నిర్మాణ పనులు చేపట్టనున్నామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రకటించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శరత్ బాబు, తహసీల్దార్ షరీఫోద్దీన్, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షా దివాస్‌ను విజయవంతం చేయండి.. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్





-మండలం నుండి ప్రజలు భారీగా తరలిరావాలి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 18

దీక్షా దివాస్ ను నవంబరు 29 న విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు. జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య పిలుపునిచ్చారు అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 29న కరీంనగర్ లో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమానికి మండలం నుండి భారీ సంఖ్యలో తెలంగాణ వాదులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ సెస్ డైరెక్టర్ నారాయణరావు మండల ప్రధాన కార్యదర్శి గంద్యాడపు రాజు పట్టణ అధ్యక్షులు వెంకట యాదవ్ తో పాటు వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అశ్వారావుపేట నుంచి సత్తుపల్లికి అక్రమంగా కలప తరలింపు

-ఐదు టన్నుల అటవీ కలప స్వాధీనం.. రూ.24,375 విలువ



తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 18

దమ్మపేట: అటవీ సంపద అక్రమ రవాణాపై అటవీ శాఖ అధికారులు చేపట్టిన తనిఖీల్లో ఐదు టన్నుల కలప పట్టుబడింది. అశ్వారావుపేట నుంచి సత్తుపల్లి వైపు ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తున్న సుమారు ఐదు టన్నుల వివిధ రకాల కట్టెలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 17వ తేదీ రాత్రి 7.30 గంటల సమయంలో అటవీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన కలప విలువ సుమారు రూ.24,375 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. కలప తరలింపునకు ఉపయోగించిన ట్రాక్టర్‌ను సైతం స్వాధీనం చేసుకుని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు. తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.అటవీ సంపద అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. అటవీ సంపద పరిరక్షణలో భాగంగా అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అటవీ శాఖ, దమ్మపేట పరిధి, పాల్వంచ విభాగం.

మొగిలిపాక బాధిత కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచిన పులిపలుపుల రాములు గౌడ్

-రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత
-అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు పరామర్శ

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు 18.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన జడిగే సత్తమ్మ అకాల మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రో ఫౌండేషన్ అధినేత పులిపలుపుల రాములు గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణవార్త తెలుసుకున్న వెంటనే హైదరాబాద్ నుంచి గ్రామానికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా స్వయంగా అంతిమయాత్రలో పాల్గొని కుటుంబానికి అండగా నిలిచారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండటమే నిజమైన ప్రజాసేవ అని తన సేవా గుణంతో చాటుకున్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలిచిన రాములు గౌడ్ మానవతా దృక్పథాన్ని గ్రామస్తులు, స్థానిక పెద్దలు అభినందించారు. మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి వేడుకలకు కాంగ్రెస్ శ్రేణులకు ఆహ్వానం

-తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి నవంబర్ 18 తెలంగాణ పత్రిక



రేపు ఉదయం 11 గంటలకు తలకొండపల్లి బస్టాండ్ వద్ద జయంతి వేడుకలు

భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిలి సందర్భంగా రేపు ఉదయం 11 గంటలకు తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జయంతి వేడుకలు నిర్వహించనున్నాము. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అధ్యక్షులు సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మీడియా మిత్రులు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరుతున్నాము. కావున ప్రతి ఒక్కరూ సమయానికి హాజరై లిఇందిరా గాంధీ కిఘున నివాళులర్పించి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

విద్యార్థులో ఓటర్ నమోదు పై అవగాహన కలిగి ఉండాలి

-అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 19నవంబర్



తెలంగాణ ఎన్నికల కమిషన్ మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లాస్థాయి కాంపిటీషన్స్, స్వచ్ఛమైన ఓటర్ జాబితా ప్రాముఖ్యత వ్యాసరచన పోటీ, నబఅఓ పోటీలు, ఓటర్ల జాబితా తయారీ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ ప్రక్రియ మొదలగు వాటిపై పిల్లలు అవగాహన కల్పించుటకు పోటీలు జిల్లా స్థాయిలో ఆడిటోరియంలో ఈరోజు 18/11/2026 రోజున నిర్వహించడం జరిగింది. రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సంపాదించుటకు ఈరోజు వ్యాచరచన రాయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులో ఓటర్ నమోదు పై అవగాహన మరియు ఓటు యొక్క ప్రాముఖ్యత ఎలక్ట్రిక్ వోటింగ్ ప్రక్రియపై అవగాతన కలిగి ఉండాలన్నారు వ్యాచారచనలో ప్రతిభ ఘనపరిచిన వారికి ప్రశంసా పత్రాలతో సన్మానించారుఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఎన్నికల సుప్రెండెంట్ స్రుటవతీ ణ్ రాజేశ్వరి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బూటకపు హామీలపై భగ్గుమన్న బీఆర్ఎస్

-కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రతులను చింపి నిరసన!



కామారెడ్డి, నవంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు బూటకమని ఆరోపిస్తూ కామారెడ్డిబీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రతులను చింపివేసి బుట్టలో పడేసి నిరసన వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని కౌన్సిలర్లు ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ కాసర్ల గోదావరి, కౌన్సిలర్లు హఫీజ్, లోలపు శ్రీనివాస్, అర్కల ప్రభాకర్, గెరిగంటి లక్ష్మీనారాయణ, స్వప్న, గోపు బాలమణి, మామిండ్ల లక్ష్మణ్, ఏజాజ్ హుస్సేన్, పిట్ల వేణు, ఫరీన్ ఖాతున్, కో-ఆప్షన్ సభ్యుడు కుంబాల రవియాదవ్, నాయకులు కాసర్ల స్వామి, నర్సింలు, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

గత పదేళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ముగింపు...నేడు ప్రజా పాలనలో పెన్షన్ల పండుగ

(తెలంగాణ పత్రిక)18/11/26 జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు,చేయూత పెన్షన్ల పథకంలో భాగంగా నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఐజా పట్టణంలో పాత బస్టాండ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రివర్యులు సీతక్క గారికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ గారికి పాలాభిషేకం చేయడం జరిగింది ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం అర్హులైన పేదలకు కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తోంది.ఈ నేపథ్యంలో అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ గారి సూచన మేరకు అయిజ పట్టణంలో అలంపూర్: అయిజ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా పెన్షన్లు మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క, అలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత పదేళ్ల పాలనలో కొత్తగా పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో అనేకమంది పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా పెన్షన్లు మంజూరు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సింగల్ విండో చైర్మన్,డైరెక్టర్లు, వార్డ్ ఇంచార్జీలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయం

-పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా,కేశంపేట మండల కేంద్రంలోని నూర్ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అండగా నిలవడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి రాజకీయ వివక్ష లేకుండా అర్హులకు న్యాయం చేస్తున్నామని



తెలిపారు. గత పాలకుల హయాంలో పేదల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని విమర్శించిన ఆయన, రాష్ట్రాన్ని సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని ఆరోపించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు సైతం బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వివరించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఎక్లాస్ ఖాన్‌పేట్‌లో 30 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. కేశంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సొంత గ్రామంలో కూడా గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కొరత ఉన్న విషయాన్ని ప్రస్తావించారు. గత పాలనకు, ప్రస్తుత ప్రజా పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే కోరారు. గతంలో ప్రజలకు సంక్షేమ పథకాల గురించి చెప్పుకోలేని పరిస్థితి ఉండేదని, నేడు అమలు చేస్తున్న పథకాలతో ప్రజల ముందుకు ధైర్యంగా వస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో సంక్షేమాన్ని చూపిస్తోందని, పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, మాజీ మండల అధ్యక్షుడు వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీష్ అప్ప, సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి, రఘు నాయక్, పలువురు గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ

కామారెడ్డి ,నవంబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రపంచ యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ అవగాహన వారోత్సవాలు సందర్భంగా కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నేడు ఆసుపత్రి ఆవరణలో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అనే నినాదంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్యానికి సవాలుగా మారుతోందని, యాంటీబయాటిక్స్‌తో పాటు యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ మందులను కూడా వైద్యుల సూచన మేరకే వినియోగించాలని ప్రజలకు సూచించారు. మందులను వైద్యుల సలహా లేకుండా తీసుకోవడం, అవసరం లేకుండా యాంటీబయాటిక్స్ వినియోగించడం, వైద్యులు సూచించిన చికిత్సను సొంత నిర్ణయంతో మార్చుకోవడం వల్ల మందులపై సూక్ష్మజీవుల్లో నిరోధకత పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే వైద్యులు సూచించిన మందులను వారి ఆదేశాల ప్రకారం మాత్రమే వినియోగించాలని, ఇతరులకు సూచించిన మందులను తీసుకోకూడదని, అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలని సూచించారు. యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ అనేది కేవలం మానవ ఆరోగ్యానికే పరిమితం కాకుండా జంతువులు, వ్యవసాయం, పర్యావరణంపై కూడా ప్రభావం చూపుతుందని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఏఎంఆర్నివారణ అనేది ఒక్క వైద్య రంగం బాధ్యత మాత్రమే కాదు. మానవులు, జంతువులు, పర్యావరణ



ఆరోగ్యాన్ని సమన్వయంతో కాపాడుకోవడం ద్వారా మాత్రమే ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోగలం. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, మందులను బాధ్యతాయుతంగా వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు" అని సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు "ఏఎంఆర్‌ను అరికడదాం ప్రాణాలను కాపాడుదాం "వన్ హెల్త్ -- వన్ యాక్షన్" అంటూ నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ, హెచ్ఓడీ డాక్టర్ భవాని, ఇన్ఫెక్షన్ కంట్రోల్ సిబ్బంది, వైద్యులు, తదితరుల కామారెడ్డి. ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా

-ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ఏ షాబాద్‌లో అధికారులకు శిక్షణ

- నవంబర్ 20 నుంచి గ్రామాల్లో తొలి విడత కార్యక్రమాలు.. జిల్లా కలెక్టర్ ఆదేశాలు.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు సన్నాహాలు ముమ్మరమయ్యాయి. అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే ఈ పథకాన్ని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న ప్రారంభించనున్న నేపథ్యంలో షాబాద్ మండలంలో అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. బుధవారం ఉదయం 11:30 గంటలకు షాబాద్ ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌ఛార్జ్‌లు, క్యాంప్ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు. గ్రామీణ



ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శిబిరాల నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ, కుటుంబ పోషకులుగా ఉన్న 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల సభ్యుల ఆధార్, రేషన్ కార్డుల ద్వారా వయస్సు నిర్ధారణ, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు వంటి కీలక అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. మండల ప్రత్యేక అధికారి, రంగారెడ్డి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఏ. రాజు ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించగా, మండల స్థాయి అధికారులు, గ్రామాల గౌరవ సర్పంచులు హాజరయ్యారు. మరోవైపు, జిల్లా కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పథకం అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20వ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాన్ని



ప్రారంభించి, అనంతరం మండలంలోని గ్రామ పంచాయతీల్లో రెండు విడతలుగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. తొలివిడతలో భాగంగా నవంబర్ 20న ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అయితే, ఇప్పటివరకు మొదటి, రెండో విడతలకు సంబంధించిన గ్రామ పంచాయతీల ఎంపిక పూర్తికాలేదని, ఎంపిక ప్రక్రియ ముగిసిన వెంటనే సంబంధిత వివరాలను తెలియజేస్తామని అధికారులు వెల్లడించారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు అందనున్న రూ.5 లక్షల జీవిత బీమా భరోసాపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పత్రికలు, టీవీ ఛానళ్ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులు కోరారు.

జీవో 157 జారీపై టిపిజాక్ హర్షం!

-పాలిటెక్నిక్ లను ఉన్నత విద్యాశాఖ పరిధిలోనే కొనసాగిస్తూ ఉత్తర్వులు..

-ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

నంగునూరు, నవంబరు 18(తెలంగాణ పత్రిక):

పాలిటెక్నిక్ ఉద్యోగులు, విద్యార్థుల 35 రోజులుగా చేసిన ఆందోళనలకు ఫలితం దక్కింది.. పాలిటెక్నిక్ కళాశాలల భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.157 సాంకేతిక విద్యారంగంలో హర్షాతిరేకాలు నింపింది. పాలిటెక్నిక్ కళాశాలలను కార్మిక శాఖ పరిధిలోకి తీసుకువెళ్తూ గతంలో జారీ చేసిన జీవో నం.97ను రద్దు చేయాలన్న డిమాండ్‌కు సానుకూల స్పందన లభించడంతో సిద్దిపేట టిపిజాక్ నాయకులు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా బుధవా రం టిపిజాక్ రాష్ట్ర సహాధ్యక్షుడు, రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు బూరం అభినవ్ మాట్లాడుతూ..

సాంకేతిక విద్యాశాఖ ఉద్యో గులు, పాలిటెక్నిక్ విద్యార్థులు ఐక్యంగా 35 రోజుల పాటు వివిధ రూపాల్లో నిరసనలు, ధర్నాలు చేపట్టడం వల్లే ప్రభుత్వం స్పందించి జీవో నం.157ను విడుదల చేసిందని తెలిపారు. ఉద్యోగులు, విద్యార్థుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు అధ్యక్షతన ఉన్న తస్థాయి కమిటీని ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ కమిటీ సభ్యులు విద్యార్థులు, ఉద్యోగులు, విద్యా ర్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకొని సమగ్ర నివే దికను ప్రభుత్వానికి సమర్పించారని పేర్కొన్నారు. ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. జీవో నం.157 ప్రకారం పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నత విద్యాశాఖ పరిధిలోనే కొనసాగుతాయని స్పష్టత వచ్చిందని తెలిపారు. అయి తే రాష్ట్ర సాంకేతిక విద్యామండలి, సాంకేతిక విద్యా శాఖ కొనసాగింపు విషయంలో ప్రభుత్వం మరింత స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. ఉద్యోగులు, విద్యార్థుల న్యాయమైన డిమాం డ్లను పరిగణనలోకి తీసుకొని సానుకూల నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి, ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఉన్నతస్థాయి కమిటీ సభ్యులకు టిపిజాక్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిజాక్ రాష్ట్ర నాయకులు బూరం అభినవ్, పాతూరి శ్రీనివాసరెడ్డి, వై. రాజు, స్థానిక కళాశాల టిపిజాక్ నాయకులు రామకృష్ణ, కవిత, కమాల్ అహ్మద్, మధుబాబు, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.